RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 154, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 14 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-

## నష్టాలు వస్తున్నాయి..
## మెట్రో రైలు నడపలేం: ఎల్ అండ్ టీ లేఖ




భారీ నష్టాల వల్ల హైదరాబాద్ మెట్రో నిర్వహణ కష్టమన్న ఎల్ అండ్ టీ

తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నిర్మాణ సంస్థ

నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే యోచన

కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శికి లేఖ రాసిన అధికారులు

### బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చింది నిజం కాదా?
## పాక్‌ను సూటిగా ప్రశ్నించిన ఇజ్రాయెల్




ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్‌పై ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విమర్శలు

ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చారన్న వాస్తవాన్ని గుర్తు చేసిన ఇజ్రాయెల్

బిన్ లాడెన్‌లాగే హమాస్‌కూ ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టీకరణ

## నేపాల్ తొలి మహిళా సీజే నుంచి..
## తొలి మహిళా ప్రధాని దాకా.. సుశీల కర్కీ ప్రస్థానం




అవినీతిని అస్సలు సహించని వ్యక్తిగా ప్రజల్లో సుశీలకు గుర్తింపు

దేశం అల్లకల్లోలంగా మారిన వేళ ఉద్యమకారులకు తొలుత గుర్తొచ్చిన పేరు సుశీల

వారణాసిలోని బెనారస్ హిందూ వర్సిటీలో పొలిటికల్ సైన్స్ పూర్తిచేసిన నేత

## వదిలిపెట్టం.. సాధించి తీరుతాం
### : మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన



: కృష్ణా జలాల విషయం లో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన నీటివాట లో ఒక్క చుక్క నీరు కుడా వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. సెప్టెంబర్ 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు దేశరాజధాని ఢిల్లీలో జరగనున్న కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తాను స్వయంగా పాల్గొనబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో 23 నుండి 25 వరకు జరగనున్న కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్-2 విచారణలో తెలంగాణ ప్రభుత్వం అనుసరించాల్సిన అంశంపై శనివారం ఆయన కార్యాలయంలో న్యాయనిపుణులు, నీటిపారుదల రంగ నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇదే అంశంపై ఒత్తిడి తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని మిగతా.. 2లో

## మణిపుర్ పేరులోనే మణి ఉంది..
# నేను మీతో ఉన్నా: మోడీ

### మణిపుర్ ప్రజలకు నేనున్నా- శాంతితో అభివృద్ధి సాధ్యం: ప్రధాని మోదీ

- పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.
- మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు.
- మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ భారీగా పెంచుతున్నామని మోడ
- త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుం
- శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడి



మణిపుర్: భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు.మణిపుర్‌లో ప్రధాని మోదీ పర్యటన- రూ.7 వేల కోట్ల మిగతా.. 2లో

## 'ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది'.. మంత్రి సీతక్క



: హైదరాబాద్‌లోని హోటల్ పార్క్ ప్రాంగణంలో సీఐఐ, యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాసూమ్ సమ్మిట్ 10వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారుల భద్రత , మహిళల రక్షణ, పోషకాహారం, మహిళా సాధికారత వంటి కీలక అంశాలపై ప్రసంగించారు. చిన్నారుల రక్షణను తమ ప్రజా ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తోందని స్పష్టం చేశారు. "పిల్లలు అంటే మన భవిష్యత్తు. వారి రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ. పసి హృదయాల్లో నాటుకుపోయే భావనలే వారి జీవితాన్ని నిర్దేశిస్తాయి. చిన్నారి గాయపడితే ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది. అందుకే పిల్లలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ధైర్యంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం సమాజం మొత్తం బాధ్యత" అని ఆమె అన్నారు. మహిళా భద్రతపై మాట్లాడుతూ, ఈ నెల 22న మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ఉన్నతాధికారులు పాల్గొనే మహిళా సదస్సు నిర్వహిస్తున్నామని, వారి అభిప్రాయాల ఆధారంగా కొత్త మహిళా భద్రతా పాలసీ తీసుకురాబోతున్నామని ప్రకటించారు. చిన్నారుల పోషకాహారంపై దృష్టి సారిస్తూ, మిగతా.. 2లో

## రాజధాని అంశంపై సజ్జల వ్యాఖ్యలు...
## అధికారం కోసం జగన్ యూటర్న్ తీసుకున్నారన్న మంత్రి నారాయణ

వైసీపీ నేత సజ్జల వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి నారాయణ

అధికారం కోసమే రాజధానిపై జగన్ మళ్లీ మాట మారుస్తున్నారని విమర్శలు

అసెంబ్లీలో అమరావతికి ఓటేసి, తర్వాత మూడు రాజధానులన్నారని ఆగ్రహం

ఇలాగే చేస్తే వైసీపీకి భవిష్యత్తులో 11 సీట్లు కూడా కష్టమేనని హెచ్చరిక



ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం మరోసారి రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. కేవలం అధికారాన్ని తిరిగి దక్కించుకోవడం కోసమే వైసీపీ అధినేత జగన్ రాజధానిపై తన వైఖరిని మార్చుకుంటున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ మిగతా.. 2లో

## ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం

### కేసుల సంఖ్య క్రమంగా పెరుగు తుండటంతో ఆసుపత్రులు, క్లినిక్‌లు రోగులతో నిండిపోతున్నాయి

- దేశ రాజధాని ఢిల్లీలో H3N2 వైరస్ కేసులు
- పెరుగుతున్న కేసులతో ఆసుపత్రులకు పెరుగుతున్న రోగుల తాకిడి
- ఇది ఇన్ ఫ్లుయెంజా-ఏ రకానికి చెందిన వైరస్
- జ్వరం, దగ్గు, గొంతు నొప్పి ప్రధాన లక్షణాలు
- మాస్కులు, చేతుల శుభ్రతే నివారణ మార్గాలని నిపుణుల సూచన
- వృద్ధులు, చిన్నారులు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక



దేశ రాజధాని ఢిల్లీలో H3N2 ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం సృష్టిస్తోంది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగు తుండటంతో ఆసుపత్రులు, క్లినిక్‌లు రోగులతో నిండిపోతున్నాయి. ముఖ్యంగా శీతాకాలం కావడంతో ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో మిగతా.. 2లో

## భోగాపురం ఎయిర్ పోర్టుపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



- వేగంగా సాగుతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం
- ఇప్పటికే 86 శాతం పనులు పూర్తి
- 2026 జూన్‌లో విమాన సర్వీసులు ప్రారంభం
- శనివారం ప్రాజెక్టు పనులను పరిశీలించిన : కేంద్ర మంత్రి రామ్మోహన్
- విశాఖ-భోగాపురం మధ్య కనెక్టివిటీకి ప్రత్యేక ప్రణాళికలు
- ఎలివేటెడ్, బీచ్ కారిడార్ల ఏర్పాటుకు సన్నాహాలు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటివరకు 86 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని, 2026 జూన్ నాటికి విమాన సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి మిగతా.. 2లో

## ముఖ్యమంత్రి చంద్రబాబు
# ఐపీఎస్ అధికారుల బదిలీల పైన నిర్ణయం

### భారీగా జిల్లా ఎస్పీల బదిలీ - తిరుపతికి సుబ్బరాయుడు, ఎవరెక్కడ..!!

7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులకు అవకాశం

మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేసారు

ఐజీ నుంచి పై స్థాయి అధికారుల బదిలీలు ఉంటాయని ప్రచారం

12 జిల్లాల ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించిన ప్రభుత్వం




ఏపీ ప్రభుత్వం ఐపీఎస్ అధికారుల బదిలీ పై కసరత్తు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఐపీఎస్ అధికారుల బదిలీల పైన నిర్ణయం తీసుకున్నారు. కసరత్తు తరువాత 14 మంది అధికారులను బదిలీ చేస్తూ నిర్ణయించారు. 14 జిల్లాల ఎస్పీలను మార్పు చేసారు. ఎస్పీల పనితీరు, శాంతిభద్రతల కోణంలో మార్పులు జరిగాయి. కాగా, 12 జిల్లాల్లో మాత్రం ప్రస్తుతం ఉన్న వారినే కొనసాగించారు. ఈ నెల 14,15 తేదీల్లో కలెక్టర్ల సదస్సు వేళ బదిలీల పైన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రభుత్వం పాలనా పరమైన ప్రక్షాళన ప్రారంభించింది. ఇప్పటికే ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం.. మిగతా.. 2లో

## పదేళ్లుగా చూస్తున్నాం... అలాంటి వారి ఉచ్చులో పడవద్దు: పవన్ కల్యాణ్



- ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే కుట్రలకు పాల్పడుతున్నారన్న పవన్ కల్యాణ్
- సోషల్ మీడియా, యూట్యూబ్ చానెళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన
- రెచ్చగొట్టే వారిపై చట్టపరంగానే చర్యలు తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపు
- మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణకు జనసేనాని ఆదేశం

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముం దుకు సాగుతున్న తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి అశాంతిని కలిగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు, మిగతా.. 2లో

# నష్టాలు వస్తున్నాయి..

## మెట్రో రైలు నడపలేం: ఎల్ అండ్ టీ లేఖ

భాగ్యనగరానికి మణిహారంగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణపై ఎల్ అండ్ టీ సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. వరుస నష్టాల కారణంగా మెట్రోను ఇకపై నడపడం తమ వల్ల కాదని, నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తమ ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి జైదీప్‌కు ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులు లేఖ రాశారు.గత కొంతకాలంగా మెట్రో రైలుకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి తోడు పేరుకుపోయిన బకాయిలతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని లేఖలో పేర్కొన్నారు. టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ పరిస్థితుల్లో మెట్రోను నడపడం తమకు భారంగా మారిందని ఎల్ అండ్ టీ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే, మెట్రో నిర్వహణను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు వారు తెలిపారు. ఒకవేళ మెట్రో నిర్వహణ కోసం స్పెషల్ పర్పస్ వెహికిల్‌ను ఏర్పాటు చేసి అప్పగించాలని సూచించినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఆర్థికంగా భారంగా పరిణమించిన మెట్రో రైలు నిర్వహణ తమ వల్ల కాదంటూ చేతులెత్తేసింది.

# బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చింది నిజం కాదా?

## పాక్‌ను సూటిగా ప్రశ్నించిన ఇజ్రాయెల్

అల్-ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్‌కు వారి దేశంలోనే ఆశ్రయం కల్పించి, అతడు అక్కడే హతమైన వాస్తవాన్ని పాకిస్థాన్ ఎప్పటికీ మార్చలేదని ఇజ్రాయెల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా దుయ్యబట్టింది. దోహాలో హమాస్ నాయకులపై ఇజ్రాయెల్ జరిపిన దాడిని చర్చించేందుకు గురువారం భద్రతా మండలి ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సమావేశంలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ ప్రతినిధుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఐరాసలో ఇజ్రాయెల్ శాశ్వత ప్రతినిధి డాని డనోన్ మాట్లాడుతూ, పాకిస్థాన్ రాయబారి అసిమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ వైపు చూస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్‌లో బిన్ లాడెన్‌ను మట్టుబెట్టినప్పుడు, 'విదేశీ గడ్డపై ఉగ్రవాదిని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు?' అని ఎవరూ అడగలేదు. అసలు 'ఒక ఉగ్రవాదికి ఎందుకు ఆశ్రయం ఇచ్చారు?' అనే ప్రశ్న మాత్రమే తలెత్తింది. ఈ రోజు కూడా అదే ప్రశ్న అడగాలి. బిన్ లాడెన్‌కు ఎలాంటి మినహాయింపు లభించలేదు, హమాస్‌కు కూడా లభించదు" అని ఆయన స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ప్రతినిధి వ్యాఖ్యలపై పాకిస్థాన్ రాయబారి అసిమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ తీవ్రంగా స్పందించారు. ఖతార్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడిని చట్టవిరుద్ధమైన, రెచ్చగొట్టే చర్యగా ఆయన అభివర్ణించారు. ఇది ప్రాంతీయ శాంతిని దెబ్బతీసే విస్తృత దురాక్రమణలో భాగమని ఆరోపించారు. గాజాలో క్రూరమైన సైనిక చర్యలతో పాటు సిరియా, లెబనాన్, ఇరాన్, యెమెన్‌లలో సరిహద్దులు దాటి దాడులు చేస్తూ ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను పదేపదే ఉల్లంఘిస్తోందని ఆయన విమర్శించారు. కాగా, 9/11 దాడుల తర్వాత ఉగ్రవాదులకు ఏ దేశం ఆశ్రయం ఇవ్వకూడదని, నిధులు సమకూర్చకూడదని భద్రతా మండలి తీర్మానం చేసిందని డాని డనోన్ గుర్తుచేశారు. ఆనాటి దాడులు అమెరికాకు ఎలాంటివో, అక్టోబర్ 7 దాడులు ఇజ్రాయెల్‌కు అలాంటివేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# నేపాల్ తొలి మహిళా సీజే నుంచి..

## తొలి మహిళా ప్రధాని దాకా.. సుశీల కర్కీ ప్రస్థానం

నేపాల్ తాత్కాలిక ప్రధానిగా ఆ దేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. బాధ్యతలు చేపట్టిన వెంటనే దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ ఏర్పాటుకు కేబినెట్ తో కలిసి ఆమె తొలి అడుగు వేశారు. 2026 మార్చి 4న పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నేపాల్ కు తొలి మహిళా ప్రధానిగా ప్రస్తుతం సుశీల చరిత్ర సృష్టించారు. గతంలో ఆమె నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డులకెక్కారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా, అవినీతిని ఏమాత్రం సహించని వ్యక్తిగా సుశీలకు ప్రజల్లో గుర్తింపు ఉంది. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించిన జెన్ జెడ్ యువత ఆమెను తమ ప్రతినిధిగా, దేశ ప్రధానిగా ప్రతిపాదించింది. సుశీల తొలుత పొలిటికల్ సైన్స్ లో పట్టా పుచ్చుకున్నారు. ఉత్తరప్రదేశ్ లోని బెనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి 1975లో ఆమె ఈ పట్టా అందుకున్నారు. అనంతరం స్వదేశానికి వెళ్లిపోయిన సుశీల.. అక్కడ న్యాయ శాస్త్రంలో ఉన్నత చదువులు పూర్తిచేసి న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. అంచెలంచెలుగా ఎదిగి దేశ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2017లో సీజే సుశీల కర్కీ.. పోలీస్ నియామకాల్లో రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా తీర్పు వెలువరించారు. దీనిపై ఆగ్రహించిన అప్పటి ప్రభుత్వం ఆమెపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టింది. అయితే, సుప్రీంకోర్టు స్టే విధించడంతో ప్రభుత్వం ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకుంది. దీంతో సుశీల సీజేగా 2022లో పదవీ విరమణ చేశారు. తాజాగా ఆమె దేశ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

# రాజధాని అంశంపై సజ్జల వ్యాఖ్యలు...

## అధికారం కోసం జగన్ యూటర్న్ తీసుకున్నారన్న మంత్రి నారాయణ

మొదటి పేజి తరువాయి

తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధాని అంశం సాధ్యం కాదని... విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని కట్టాలలని వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొనడం తెలిసిందే. ఈసారి జగన్ అధికారంలోకి వస్తే విశాఖ నుంచి కాకుండా తాడేపల్లి నుంచే పాలన సాగిస్తారని కూడా సజ్జల వ్యాఖ్యానించారు. రాజధానిపై సజ్జల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో, శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ స్పందించారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు తెలిపిన జగన్, ఆ తర్వాత పూర్తిగా మాట మార్చారని నారాయణ గుర్తుచేశారు. "రాజధాని నిర్మాణానికి 30 వేల ఎకరాలు అవసరమని అసెంబ్లీలో స్వయంగా చెప్పిన వ్యక్తి జగన్. అప్పుడు చేతులెత్తి మద్దతు తెలిపి, అధికారం చేపట్టాక మూడు రాజధానుల పేరుతో ఒక పొలిటికల్ గేమ్ మొదలుపెట్టారు. ఇప్పుడు మళ్లీ అధికారం కోసం అమరావతి రాగం అందుకోవడం ప్రజలను మోసం చేయడమే అవుతుంది. ఇలాంటి రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదు" అని ఆయన హితవు పలికారు. అమరావతి భౌగోళికంగా రాష్ట్రానికి అత్యంత అనుకూలమైన ప్రాంతమని మంత్రి నారాయణ వివరించారు. "విశాఖపట్నం, అనంతపురం, శ్రీకాకుళం వంటి సుదూర ప్రాంతాలకు కూడా అమరావతి రాష్ట్రానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడికి రైల్వే, పోర్టులు, విమానాశ్రయాలు వంటి అన్ని రకాల రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ఏ పార్టీ అయినా నిర్ణయాలు తీసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలపై నారాయణ మాట్లాడుతూ, "సజ్జల పార్టీలో సీనియర్ నేత కాబట్టి ఆయన మాటలను పార్టీ అధికారిక అభిప్రాయంగానే పరిగణించాలి. నేను మంత్రిగా మాట్లాడితే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్టే భావిస్తారు. అదేవిధంగా, సజ్జల వ్యాఖ్యలు కూడా వైసీపీ అంతర్గత ఆలోచనలకు ప్రతిబింబం" అని అన్నారు. గదిలో నలుగురైదుగురు వ్యక్తులు ఇచ్చే సలహాలు పాటిస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేయడం సరికాదని సూచించారు. "ఇలాంటి వైఖరితో ముందుకెళితే భవిష్యత్తులో వైసీపీకి ఇప్పుడున్న 11 సీట్లు కూడా దక్కడం కష్టమవుతుంది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు" అని నారాయణ హెచ్చరించారు.

# ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం

మొదటి పేజి తరువాయి



ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కీలక హెచ్చరికలు జారీ చేశారు.

ఏమిటీ H3N2 వైరస్?

H3N2 అనేది ఇన్ ఫ్లుయెంజా-ఏ వైరస్‌కు చెందిన ఒక ఉపరకం. ఇది సాధారణంగా సీజనల్ ఫ్లూ, జలుబుకు కారణమవుతుంది. ఇది మన శ్వాసకోశ వ్యవస్థపై దాడి చేస్తుంది. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి చాలా వేగంగా వ్యాపిస్తుంది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో దీని వ్యాప్తి మరింత ఎక్కువగా ఉంటుంది.

లక్షణాలు ఎలా ఉంటాయి?

ఈ వైరస్ సోకినవారిలో కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన జ్వరం, పొడి దగ్గు లేదా కఫంతో కూడిన దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం లేదా దిబ్బడ వంటివి ప్రధానంగా ఉంటాయి. వీటితో పాటు తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, నీరసం, అలసట వంటివి కూడా బాధిస్తాయి. కొందరిలో, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల్లో వాంతులు, విరేచనాలు కూడా కనిపించవచ్చు.

నివారణ, చికిత్స

ఈ ఫ్లూ బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం, తరచూ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. ఫ్లూ లక్షణాలు ఉన్నవారికి దూరంగా ఉండాలి. సీజనల్ ఇన్ ఫ్లుయెంజా టీకా తీసుకోవడం వల్ల వైరస్ తీవ్రతను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ వైరస్ సోకితే, వైద్యుల సలహాతో పారాసెటమాల్ వంటి మందులు వాడాలి. పుష్కలంగా విశ్రాంతి తీసుకోవడం, నీరు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తాగడం వల్ల త్వరగా కోలుకోవచ్చు. సాధారణంగా 5 నుంచి 7 రోజుల్లో లక్షణాలు తగ్గుముఖం పడతాయి.

వీరికి ప్రమాదం ఎక్కువ

అయితే, కొందరి విషయంలో ఈ వైరస్ ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, ఐదేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఏవైనా లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

# మణిపూర్ పేరులోనే మణి ఉంది.. నేను మీతో ఉన్నా: మోడీ



ప్రాజెక్టులను ప్రారంభం- దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటన మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలున్నాయని, ప్రస్తుతం ఇక్కడ శాంతి నెలకొంటోందని చెప్పారు. శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మణిపూర్ ప్రజలకు తాను ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ మేరకు మణిపూర్‌లోని జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు."మణిపూర్ ప్రజలారా మీ వెంట నేనున్నా. మీ వెంట భారత ప్రభుత్వం ఉంది. ఈ రాష్ట్రంలో 7 వేల కొత్త ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇక్కడి ప్రజల మేలు కోసం కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోంది"

- ప్రధాని మోదీ

రాష్ట్రంలో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులను పెంచిందని ప్రధాని మోదీ తెలిపారు. 2014 నుంచి మణిపూర్‌లో కనెక్టివిటీని మెరుగుపరచడంపై తాను ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి మూలకు చేరేలా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మణిపూర్ ధైర్యం, శౌర్యానికి నిలయంగా ఉందని ప్రశంసించిన ప్రధానమంత్రి, ఇంఫాల్ నుంచి రోడ్డు మార్గంలో చురాచంద్‌పూర్‌కు వెళ్లేటప్పుడు తనకు లభించిన ప్రేమను ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. తాను నిర్వాసితులతో మాట్లాడానని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ పరంగా ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు. కొద్దిసేపటి క్రితం ఈ వేదికపై రూ. 7,300 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని మోదీ వెల్లడించారు. అవి మణిపూర్ ప్రజల జీవితాలను, గిరిజన వర్గాల జీవితాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. అయితే రూ.7,300 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. సమ్మిళిత, స్థిరమైన వృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి సారించడంలో భాగంగా, రూ. 3,600 కోట్లకు పైగా విలువైన మణిపూర్ అర్బన్ రోడ్లు, డ్రైనేజీ, ఆస్తి నిర్వహణ మెరుగుదల ప్రాజెక్టుకు పునాది వేశారు. రూ.2,500 కోట్లకు పైగా విలువైన ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు, మణిపూర్ ఇన్ఫోటెక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది ప్రదేశాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .

బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన మోదీ

అంతకుముందు చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకుని అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు మోదీ. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు ప్రధాని మోదీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. దీంతో ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు.

రెండు రైళ్ల ప్రారంభం

అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు. మిజోరాం గవర్నర్ వికె సింగ్, సీఎం లాల్దుహోమా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లమ్మువల్ గ్రౌండ్‌లో ఉన్నారు. ఐజ్వాల్-ఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్‌కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభించారు. రోడ్ల విస్తరణ పనులు సహా ఏకలవ్య స్కూళ్లను మోదీ ప్రారంభించారు. రైల్వేలైన్ ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ఈ సందర్భంగా మోదీ తెలిపారు. విద్యా, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాల బలోపేతం, ఉద్యోగాల కల్పన, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల ఈశాన్య రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయని, కానీ బీజేపీ వల్ల ఈశాన్య రాష్ట్రాలు దేశ అభివృద్ధి ఇంజిన్‌లుగా మారాయని తెలిపారు. "2014 కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి నిత్యావసర వస్తువులపై 27 శాతం పన్ను ఉండేది. ఇవాళ వాటిపై కేవలం 5 శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ పాలనలో మందులు, పరీక్షా కిట్లు, బీమా పాలసీలపై భారీగా పన్ను విధించేవారు. అందుకే ఆరోగ్య సంరక్షణ ఖరీదైందిగా ఉండేది. సాధారణ కుటుంబాలకు బీమా అందుబాటులో లేదు. కానీ ఇప్పుడు ఇవన్నీ అందుబాటులోకి వచ్చాయి.

కొత్త జీఎస్టీ రేట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు మందులను మరింత ధరలను తగ్గిస్తాయి. సెప్టెంబర్ 22 తర్వాత, సిమెంట్, నిర్మాణ సామగ్రి చౌకగా మారుతుంది. సంస్కరణల్లో భాగంగా చాలా హెూటళ్లపై %+ూ% కేవలం 5శాతానికి తగ్గించాం" అని మోదీ తెలిపారు.

# వదిలిపెట్టం.. సాధించి తీరుతాం : మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన




ఢిల్లీకి చేరుకుని సమీక్షిస్తారని ఆయన వెల్లడించారు. కృష్ణా జలాశయాలలో తెలంగాణ వాటాను సాధించేందుకు బలమైన వాదనలు వినిపించేందుకు పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని వారు ఇచ్చే నివేదికల ఆధారంగా న్యాయవాదులు రాష్ట్రానికి చెందాల్సిన నీటివాటపై వాదనలు వినిపించనున్నారని ఆయన పేర్కొన్నారు. %ఖఔణు% ఎదుట 2025 ఫిబ్రవరి నుండి వాదనలు కొనసాగుతున్నాయని, సమైక్యాంధ్రలో తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయంపై ప్రస్తావించారని ఆయన తెలిపారు. శాస్త్రీయంగా నీటి కేటాయింపులు, ఆంధ్రప్రదేశ్ చేపట్టిన అనధికార బేసిన్‌ల వివరాలు, తెలంగాణా ప్రాంతంలో సాగునీటి అవసరాలు అందులో పొందు పరచరన్నారు. ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలువల సామర్థ్యాలను పెంచుకుంటూ గోదావరి, పట్టిసీమ, చింతలపూడి, పులిచింతల నీరు అక్రమంగా తరలించుకుపోతున్న అంశాలను ఇప్పటికే ట్రిబ్యునల్ ముందు ఉంచామన్నారు. 1956 జలవివాద చట్టం,2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాల ఉల్లంఘనలకు పాల్పడిన విషయంపై వాదనలు వినిపించామన్నారు. 811 టీఎంసీల కృష్ణా జలాశయాలలో తెలంగాణా ప్రాంతానికి 71 శాతం కేటాయింపులు ఉండాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక్కడ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65% కేటాయింపులు ఉండాల్సిందేనన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని ట్రిబ్యునల్‌కు సమర్పించామని ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని ఆయన పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా వినియోగిస్తున్న 291 టీఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్, నదుల నిర్వహణ బోర్డుల ఎదుట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణలో కడుతున్న ప్రాజెక్టులపై అడ్డుపడుతుండడంతో ఒకింత ఆలస్యం జరుగుతోందని ప్రాజెక్ట్‌ల నిర్మాణాలపై తెలంగాణాకు ఉన్న హక్కులను కూడా ట్రిబ్యునల్ ఎదుట జరిగే వాదనలలో వినిపిస్తామన్నారు. తమ వాదనలకు బలం చేకూరేలా ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణాల అంశాలతో కూడిన ప్రత్యేక జీ.ఓ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసేందుకు సన్నదమౌతుందన్నారు. వీటిలో కల్వకుర్తి, నెట్టెంపాడు,పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల సామర్థ్యం పెంపుతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం తాగునీటి అవసరాల కోసం కొత్తగా నిర్మిస్తున్న రిజర్వాయర్‌లు,100 టీఎంసీలను మళ్లించడానికి వీలుగా రూపకల్పన చేసిన జూరాల ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు తెలంగాణా ప్రాంతంలో ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకో లేకపోయిందని ఆయన బీఆర్ఎస్ పాలకులపై మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనతతోటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించుకునిపోయి ప్రయోజనం పొందిందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుక్షణం నుండే న్యాయంగా తెలంగాణాకు రావాల్సిన నీటి వాటాపై గట్టిపట్టు పడుతున్నామన్నారు. అందుకు తగిన ప్రణాళికలు రూపొందించి ముందుకు పోతున్నామన్నారు. తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని ట్రిబ్యునల్ ఇప్పటికే గుర్తించిందని తెలంగాణాకు దక్కాల్సిన నీటి వాటా కేటాయింపులను ఎట్టి పరిస్థితుల్లో సాధించి తీరుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## 'ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది'.. మంత్రి సీతక్క

మొదటి పేజి తరువాయి

ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా పోషణ మాసం నిర్వహించనున్నట్లు తెలిపారు. "పిల్లల్లో పౌష్టికాహారం పెంపొందించేందుకు పరిశోధనలు జరిపి అంగన్వాడి మెనూలో మార్పులు చేశాము. పౌష్టికాహారం ప్రాధాన్యతపై నెలరోజుల పాటు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము" అని వివరించారు. లైంగిక నేరాల నియంత్రణలో కేవలం శిక్షలకే పరిమితం కాకుండా శిక్షణా కార్యక్రమాలు కూడా ఉండాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. "ఆడవారిని గౌరవించాలని తరగతి గదిలోనే నేర్పాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై ఇళ్లలో, పాఠశాలల్లో, గ్రామాల్లో తప్పనిసరిగా చర్చ జరగాలి. తప్పు జరిగితే పిల్లలు ధైర్యంగా మాట్లాడే వాతావరణాన్ని కల్పించాలి" అని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను గుర్తుచేసిన ఆమె, 1975లో ఇందిరాగాంధీ ప్రారంభించిన ఈ వ్యవస్థ, ఇప్పుడు పోషకాహారంతో పాటు ఆరోగ్యం, ఆనందం, ప్రాథమిక విద్య అందిస్తున్నదని వివరించారు. చిన్నారుల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రణకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ శాఖలో ప్రత్యేక నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి, నిఘాను పెంచినట్లు చెప్పారు. మహిళా సాధికారత పై మాట్లాడుతూ, "మహిళా సంఘాలను బలోపేతం చేసి వారిని సామాజిక, ఆర్థికంగా బలపరచడం ద్వారా చిన్నారుల రక్షణను సుస్థిరం చేస్తున్నాం. అంబేద్కర్ చెప్పినట్లుగా మహిళా ప్రగతితోనే సమాజం అభివృద్ధి చెందుతుంది" అన్నారు. ప్రభుత్వ చర్యల గురించి మాట్లాడుతూ, హెల్ప్‌లైన్‌లు, కౌన్సెలింగ్, ప్రత్యేక బృందాల ద్వారా బాధిత చిన్నారులకు అండగా నిలుస్తున్నామని, పాఠశాలల్లో అమ్మాయిలకు స్వీయ రక్షణ శిక్షణ ఇవ్వడం జరుగుతోందని వివరించారు. మాసూమ్ కార్యక్రమంపై అభినందనలు తెలిపిన మంత్రి, "మీరు పది సంవత్సరాలుగా పిల్లల భద్రత కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయం. సమాజంలో ఉండే మౌనాన్ని తొలగించి అమ్మాయిల భద్రతను చర్చించే వేదికను సృష్టించారు. మా ప్రజా ప్రభుత్వం మీతో కలిసి పనిచేసి ప్రతి చిన్నారి భయపడకుండా స్వేచ్ఛగా కలలు కనగల వాతావరణాన్ని నిర్మిస్తుంది" అని హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు

## ఐపీఎస్ అధికారుల బదిలీల పైన నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ఐపీఎస్ అధికారుల బదిలీ ప్రక్రియ చేపట్టింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులకు అవకాశం కల్పించగా .. మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేసారు. 12 జిల్లాల ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించిన ప్రభుత్వం ఈ మేరకు అధికారికంగా నిర్ణయం తీసుకుంది. బిఆర్ అంబేద్కర్ కోనసీమ - రాహుల్ మీనా, బాపట్ల- ఉమామహేశ్వర్, నెల్లూరు - అజితా వేజెండ్ల, తిరుపతి - సుబ్బారాయుడు, అన్నమయ్య - ధీరజ్ కునుగిలి, కడప - నచికేత్, నంద్యాల్ - సునీల్ షెరాన్ ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడుగురు కొత్త అధికారులు.

డిఎప్‌పి -2025 నియామక పత్రాల జారీ వేళ కీలక నిర్ణయం..!!

కాగా, విజయనగరం- ఎఆర్ దామోదర్, కృష్ణా - విద్యాసాగర్ నాయుడు, గుంటూరు - వకుల్ జిందాల్, పల్నాడు - డి కృష్ణారావు, ప్రకాశం- హర్షవర్ధన్ రాజు, చిత్తూరు - తుషార్ డూడి, శ్రీ సత్యసాయి - సతీష్ కుమార్ ను నియమించారు. ప్రస్తుతం గుంటూరు ఎస్పీగా ఉన్న సతీష్ కు సత్యసాయి జిల్లా బాధ్యతలు అప్పగించారు. యథాతథంగా శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి ఎస్పీలు కొనసాగనున్నారు. ఐజీ నుంచి పై స్థాయి అధికారుల బదిలీలు ఉంటాయని ప్రచారం సాగినా.. ప్రస్తుతం జిల్లాల ఎస్పీలకే బదిలీలను పరిమితం చేసారు.

## పదేళ్లుగా చూస్తున్నాం... అలాంటి వారి ఉచ్చులో పడవద్దు

మొదటి పేజి తరువాయి

జనసేన, కూటమి శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. రెచ్చగొట్టే ప్రకటనలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసే వారి ఉచ్చులో పడకుండా, చట్టపరమైన మార్గాల్లోనే ముందుకు వెళ్లాలని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ చానెళ్ల ముసుగులో కొందరు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పవన్ ఆరోపించారు. ఇలాంటి కుయుక్తులతో సమాజంలో అభద్రతను సృష్టించే వారి నైజాన్ని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. ఆవేశాలకు లోనై ఘర్షణలకు దిగితే కుట్రదారుల లక్ష్యం నెరవేరుతుందని, కాబట్టి సంయమనం పాటించాలని ఆయన సూచించారు. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని పవన్ పేర్కొన్నారు. ఓ యూట్యూబ్ చానెల్ లో ఒక వ్యక్తితో ఉద్దేశపూర్వకంగా అభ్యంతరకర భాషలో మాట్లాడించి, దానిని ప్రచారం చేయడం వెనుక ఉన్న దుష్ట ఆలోచనను గ్రహించాలన్నారు. దీనిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ముందుకెళ్లాలే తప్ప, తొందరపడి ఘర్షణలకు దిగితే సమస్య మరింత జటిలమవుతుందని ఆయన విశ్లేషించారు. ఇలాంటి పరిస్థితులను ఆసరాగా చేసుకుని నాయకులు బయటకు వచ్చి ప్రజలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలని పార్టీ నాయకులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారికి నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని స్పష్టం చేశామన్నారు. విశ్లేషకులు, సోషల్ మీడియా ముసుగులో రెచ్చగొట్టే వారితో పాటు, వారి వెనుక ఉండి వ్యవస్థీకృతంగా కుట్రలు చేసే వారిపై కూడా భారత న్యాయ సంహిత ప్రకారం ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయించాలని జనసేన, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. దుష్ప్రచారాలను ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్ధంగానే తిప్పికొడదామని పవన్ కల్యాణ్ అన్నారు.

# భోగాపురం ఎయిర్ పోర్టుపై

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

మొదటి పేజి తరువాయి

కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. శనివారం ఆయన విమానాశ్రయ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిర్మాణాన్ని చేపట్టిన జీఎంఆర్ సంస్థ వర్షాకాలంలోనూ పనులను ఆపకుండా నిరంతరాయంగా కొనసాగిస్తోందని ప్రశంసించారు. మిగిలిన 14 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత గడువులోగా విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. పనుల పురోగతిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విమానాశ్రయానికి అనుసంధానంగా రోడ్డు మార్గాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు సులువుగా చేరుకునేందుకు 7 కీలక పాయింట్లను గుర్తించామన్నారు. ఈ రహదారుల పనులను వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. దీనితో పాటు, ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనలతో పాటు బీచ్ కారిడార్ నిర్మాణానికి కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, విశాఖపట్నం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. విశాఖ నుంచి కొచ్చికి విమాన సర్వీసుల కోసం విజ్ఞప్తులు అందాయని, వాటిని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. భోగాపురం విమానాశ్రయం పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యాటకం, వాణిజ్యం గణనీయంగా అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్. ఉపాధ్యాయులు రియాజుద్దీన్ నీపరామర్శించిన



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 13.: సత్తుపల్లి మండలం కిష్టారం. గ్రామం ప్రభుత్వ ఉపాధ్యాయులు. రియాజుద్దీన్ పరామర్శించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ విజయ్ కుమార్. తుమ్మూరు రామారావు రోడ్డులో గల సత్తుపల్లి పట్టణ లోఉపాధ్యాయులు వారి ఇంటి కి మహమ్మద్ రియాజుద్దీన్ గారికి ఇటీవల గుండెకు స్టంట్ వేయగా వారిని కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల గాదే చెన్నారావు వైస్ చైర్మన్ తోట సుజల రాణి సత్తుపల్లి మండల ఆర్యవైశ్య అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మాజిక్ కౌన్సిలర్స్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు చల్ల గుల్ల నరసింహారావు కమల్ పాషా ఫయాజ్ పింగిల్ సామేలు జీవన్ సత్తుపల్లి పట్టణం మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్. కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన

### సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 13.: పెనుబల్లి. సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టరాగమయి డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పెనుబల్లి రైతు వేదికలో పెనుబల్లి మండల పరిధిలో నీ సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది



మండల పరిధిలో 98. 55. 00. లక్షల రూపాయలు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు. 34. 0 3. 94 4. గల చెక్కులను ఎమ్మెల్యే రాగమయి అందించడం జరిగినది చెక్కులు పంపిణీ అనంతరం తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు కార్యకర్తలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఎమ్మార్వో ఎంపీడీవో ప్రభుత్వ అధికారులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ వైస్ చైర్మన్ చిన్న నరసింహారావు పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి సీతారాములు మాధవరెడ్డి బుర్ర వెంకటేశ్వరరావు పెనుబల్లి మండల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అమ్మలను కన్న అమ్మ. అంకమ్మ తల్లి



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 13.: భగవత్ గీత కోటి పారాయణం లో భాగంగా బేతుపల్లి అంకమ్మ తల్లి దేవాలయం వద్ద కోటి భగవద్గీత పారాయణం పఠనం. నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సత్తుపల్లి చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 2000 మంది భక్తులు పాల్గొన్నారు భగవద్గీత కోటి పారాయణాన్ని భక్తి శ్రద్ధలతో పాటించటం జరిగింది భగవద్గీత పారాయణ అన్న ప్రసాదం వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో



నాతోటి సహచరులు విజయ్. మంద శివ. యాదవ్ పాకాటి హరిబాబు. ఓరుగంటి వెంకటేశ్వరరావు. జస్వంత్ నాగేశ్వరావు ఏ సూరి. రాజారావు తదితరులు పాల్గొనేలా చేసిన మా ఊరి గ్రామ పెద్దలకు నాతోటి మిత్రులకు మరియు మహిళలకు ముఖ్యంగా భగవద్గీత మెంటల్ వేణు నూతల అనూష కి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు ఈ మంచి కార్యక్రమంలో భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవాలని మరియు భగవద్గీత తో లో మంచిది ఇంకో పదిమంది చెప్పాలని శ్రీకృష్ణుడు భగవానుడు ఎలా అయితే భగవద్గీత ఉపన్యాసం చెప్పి ఈ మానవజాతిని ప్రపంచం మొత్తం కూడా ఎంత పానీయం చేయడం వల్ల ప్రపంచం మొత్తం శుభ సంతోషాలతో చెప్పటానికి భగవద్గీత ఒక చక్కటి ఉదాహరణ ఈ ప్రపంచంలో మానవులందరూ సద్గుణాలతో జీవించాలంటే భగవద్గీత ఒకటే సరైన దిక్సూచి అని ప్రజలందరూ తెలుసుకొని ప్రపంచ దేశాలు మొత్తం కూడా ఇలా భగవద్గీత పారాయణం చేస్తున్నాయి అర్థం చేసుకోండి భక్తి జనం అందరూ కూడా ఆ విష్ణు పరమాత్ముని కృపకు పాత్రుల గల గలరు అని కోరుకుంటూ జైశ్రీరామ్.

## 'ప్రజలకు 'ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన' పథకం గురించి పూర్తిగా అవగాహన కల్పించాలి..'

### విద్యుత్ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో రాజానగరం ఎమ్మెల్యే 'బత్తుల'

### ఆర్.డి.ఎస్.ఎస్. స్కీం ద్వారా అన్ని గ్రామాలకు 24 విద్యుత్ సరఫరా చేయాలి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): రాజానగరం నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. శనివారం రాజమండ్రి కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న సోలార్ రూఫ్ టాప్ ల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. దీని ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒక్కసారి పెట్టుబడితో వినియోగదారుడు 20 ఏళ్ళ వరకు ఇంటికి అవసరమైన విద్యుత్ ను వినియోగించుకోవడంతో పాటు వాడుకోగా మిగిలిన విద్యుత్ ను విద్యుత్ సంస్థకు విక్రయించడం






ద్వారా ఆదాయాన్ని కూడా పొందవచ్చన్నారు...ఈ పథకం లో ప్రభుత్వం 1 కిలో వాట్ కు రూ. 30000/-, 2 కిలో వాట్స్ కు రూ. 60000/-, 3 కిలో వాట్ కు రూ. 78000/- రూపాయలు సబ్సిడీ అంది స్తుందన్నారు. రాజానగరం నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. ఎక్కడెక్కడ నూతన స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్స్ అవసరమవుతాయో చూసి వాటిని త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు వ్యవసాయానికి కరెంటు అందించే విషయంలో అలసత్వం వహించొద్దని ఎమ్మెల్యే బలరామకృష్ణ సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, డి.ఈ., ఏ. ఇ., ఈ. ఈ.., లు పాల్గొన్నారు.

# కమ్మ జాతికి లభించిన మరో గౌరవం

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాజకీయ పరిణామ క్రమంలో కమ్మ జాతి ప్రాధాన్యతను ప్రతిష్ఠాత్మకంగా






నిలబెట్టిన ఘట్టం తాజాగా చోటుచేసుకుంది. కమ్మ రాజకీయ ఐక్యవేదిక గర్వించదగిన అంశంగా, వేముల పృథ్వీ చౌదరి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) జనరల్ సెక్రటరీగా నియమితులవడం ఒక చారిత్రాత్మక మైలురాయిగా చెప్పవచ్చు. పార్టీలో సాధారణ కార్యకర్తగా మొదలుకొని, పట్టుదలతో, నిబద్ధతతో, రాజకీయ వ్యూహాలను తెలివిగా అవలంబిస్తూ ఆయన చేసిన ప్రయాణం నేటి యువతకు ఆదర్శప్రాయమైంది. ఆయన విశ్వసించిన నాయకుల పట్ల అచంచల



విశ్వాసంతో నిలబడటమే కాకుండా, పార్టీ పట్ల నిబద్ధతను చాటుతూ, జాతి గౌరవం కోసం స్వప్రయోజనాలను త్యాగం చేయడం ఆయన రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేకత.

### జాతి కోసం త్యాగం - వ్యక్తిగత ప్రయోజనాలపై ఆధిక్యం

కమ్మ జాతి ఎదుర్కొంటున్న నిర్లక్ష్యాన్ని పలు వేదికలపై గళమెత్తి చెప్పిన సందర్భాలు ఆయన జీవితంలో అరుదు కావు. ఆ ధైర్యసాహసాలు చాలాసార్లు ఆయన రాజకీయ భవిష్యత్తుకు అవరోధాలుగా మారినా, "జాతి గౌరవమే నాకు ప్రధానమని" స్పష్టంగా చాటుతూ తన ధోరణి నుండి ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. పదవుల కోసం లోబడక, లాలసతో కుంగిపోక, జాతి కోసం కష్టాలు భరించడం ఆయన సంకల్పానికి నిదర్శనం.

### 2023 ఎన్నికల్లో ఆయన ప్రస్థానం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరంలో పృథ్వీ చౌదరి చూపిన పోరాట స్ఫూర్తి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా, ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి ఇచ్చిన పిలుపుకు స్పందించి, పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం రాత్రింబవళ్లు కృషి చేశారు. ఈ క్రమంలో జాతిని ఏకతాటిపైకి



తీసుకువచ్చి, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ముందు కమ్మ జాతి ప్రాధాన్యతను ప్రతిష్టాత్మకంగా చాటగలిగారు.

### కమ్మ కార్పొరేషన్ సాధనలో ప్రధాన పాత్ర

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన అనంతరం, కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన నిర్ణయం వెలువడే వరకు ఆయన చేసిన కృషి అమూల్యం. జాతిని సమీకరించి, ముఖ్య నాయకులతో సమన్వయం చేసి, ముఖ్యమంత్రిని ఒప్పించి ఆ ప్రకటన వెలువడే దాకా ఆయన చూపిన పట్టుదల నిజంగా శ్లాఘనీయమైనది. ఇది కేవలం ఆయన వ్యక్తిగత విజయమే కాకుండా, కమ్మ జాతి గౌరవాన్ని పెంచిన విజయగాథగా చెప్పుకోవాలి.

### కమ్మ జాతి గర్వకారణం





ఈ సందర్భంలో పృథ్వీ చౌదరి కి టిపిసిసి జనరల్ సెక్రటరీ బాధ్యతలు రావడం, కమ్మ రాజకీయ ఐక్యవేదికకు కొత్త ఉత్సాహాన్ని కలిగించడం అనివార్యం. ఆయన నిబద్ధత, త్యాగస్ఫూర్తి, పట్టుదల - ఇవన్నీ కలిసి భవిష్యత్తులో కమ్మ జాతి రాజకీయ ప్రస్థానాన్ని మరింత బలపరచ నున్నాయి. తనకు దక్కిన ఈ గౌరవానికి సహకరించిన రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పృథ్వీ చౌదరి తెలిపారు.

## గ్రంధాలయోద్యమ నాయకుడిగా విశేష సేవలందించిన గాడిచర్ల

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: గాడిచర్ల జయంతి గ్రంధాలయోద్యమ నాయకుడిగా తెలుగు జాతికి విశేష సేవలనందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు అని సీనియర్ జర్నలిస్ట్ యస్వి సూర్యనారాయణ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా, పత్రికా రచయితగా, సాహితీకారుడుగా గాడిచర్ల బహుముఖ సేవలనందించారని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 14 గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి సందర్భంగా ఆయన జీవిత విశేషాలను సూర్యనారాయణ ఈ పత్రికా ప్రతినిధికి తెలియజేసారు. గాడిచర్ల 1883 సెప్టెంబర్ 14వ తేదీన కర్నూలులో భాగీరధీబాయి, వెంకటరావు దంపతులకు జన్మించారు. వారి పూర్వీకులు కడప జిల్లా సింహాద్రిపురం గ్రామానికి చెందినవారు. కర్నూలు, గుత్తి, నంద్యాలలో ఆయన ప్రాథమిక, ఉన్నత విద్యనభ్యసించారు. చదువుకునే ఆర్థిక స్తోమత లేనప్పటికీ ప్రతిభా పారితోషకాల సహాయంతో 1906లో మద్రాసులో ఎం.ఏ. డిగ్రీని పూర్తిచేసారు. తరువాత రాజమండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతుండగా 1907 లో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించారు. ఆ తరువాత ఆయన పత్రికా రంగంలో ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు ప్రారంభించిన 'స్వరాజ్య' అను తెలుగు పత్రికలో సహ సంపాదకుడుగా చేరారు. 1924లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సభల సమయంలో 'హిందూస్థాన్ సేవాదళ్' ఏర్పాటులో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. 1930 నుంచి గ్రంధాలయోద్యమంపై



దృష్టిపెట్టారు. ఆంధ్ర గ్రంధాలయ సంస్థకు 1934 నుంచి జీవితాంతం అధ్యక్షుడుగా వున్నారు. గ్రంధాలయ కార్యకర్తలకు, వయోజన విద్యాఉపాధ్యాయులకు ఉపయోగపడే పుస్తకాలను రచించడమే కాకుండా వారికి శిక్షణా శిబిరాలను నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్రను పోషిస్తూ 1952లో జరిగిన అఖిలపక్ష సదస్సుకు అధ్యక్షత వహించారు. పత్రికా రచయితగా, సంపాదకుడుగా, పుస్తక రచయితగా ఆయన బృహత్తరమైన కృషి చేసారు. 1916 నుండి 1918 వరకు ప్రముఖ దినపత్రిక ఆంధ్రపత్రికకు ఆయన తొలి సంపాదకుడుగా పనిచేసారు. ది నేషనలిస్ట్, మాతృసేవ, అడల్ట్ ఎడ్యుకేషన్ రివ్యూ, కౌముది, ఆంధ్రవార్త అను పత్రికలకు సంపాదకత్వం వహించారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం 'సౌందర్యవల్లి' అను పత్రికను నడిపారు. స్పిరిట్యువల్ స్వదేశీ నేషనలిజం, శ్రీరామ చరిత్ర, పౌర విద్య, అబ్రహం లింకన్ చరిత్ర, వయోజన విద్య అను పుస్తకాలను వ్రాసారు. ఎంఏ డిగ్రీ పొందిన ఆంధ్రులలో ఆయన రెండవవారు. తన సాహిత్య కృషిలో భాగంలో హరిసర్వోత్తమరావు కొత్త పదాలను సృష్టించారు. ఎడిటర్ అను ఆంగ్ల పదానికి సంపాదకుడు అను తెలుగు పదాన్ని ఆయన ప్రవేశపెట్టారు. 1928 లో కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు ఆయన 'రాయలసీమ' అను పేరు పెట్టారు. ప్రజాకవి కాళోజి నారాయణరావు తన కవితలో హరిసర్వోత్తమరావును ఆంధ్రుల పాలిట దేవుడుగా వర్ణించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి గాడిచర్ల హరిసర్వోత్తమరావు 1960 ఫిబ్రవరి 29వ తేదీన పరమపదించారు. ఎస్.వి. సూర్యనారాయణ సీనియర్ జర్నలిస్ట్ సెల్ నెంబర్. 9848758175.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పొగాకు రైతుల సన్మానం

ఏలూరు, నేటి శుభోదయ ::: అదనపు పొగాకు కొనుగోళ్లకు కేంద్రం నుంచి అనుమతులు సాధించిన ఎంపీకి రైతుల అభినందనల వెల్లువెత్తాయి. శనివారం ఉదయం ఏలూరు శాంతి నగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంకు వందలాదిగా తరలివచ్చిన పొగాకు,



పామాయిల్ రైతులు ఎంపీని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో పొగాకు, పామాయిల్ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. రైతుల ఇబ్బందులపై పలుమార్లు తాను పార్లమెంట్ లో మాట్లాడటంతోపాటు, కేంద్ర వాణిజ్య, వ్యవసాయ మంత్రులను కలిసి సమస్యలను వివరించిన మీదట, స్వల్ప పెనాల్టీతో కేంద్రం అనుమతించిన దాని కంటే రైతులు అదనంగా పండించిన పొగాకును కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకరించిందన్నారు. ఆయిల్ పామ్ కు కూడా సరైన ధర లభించేట్లు ఒత్తిడి తేగలిగామని, తాజాగా పామాయిల్ గెలలకు మంచి ధర లభిస్తోందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన



పొగాకు, పామాయిల్ రైతు సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను చెప్పగానే, కేంద్రం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసిన ఎంపీ పుట్టా



మహేష్ కుమార్ కు రుణపడి ఉంటామన్నారు. ఇటువంటి ఎంపీ దొరకడం ఏలూరు పార్లమెంట్ ప్రజల అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. గ్రీవెన్స్ భారీగా తరలివచ్చిన ప్రజలు శనివారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. రైతులు, ప్రజలు భారీగా తరలి రావడంతోఎంపీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. నియోజకవర్గాల్లో సమస్యలపై పలువురు వినతి పత్రాలు ఇచ్చారు. వినతులు పరిశీలించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అక్కడికక్కడే



అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేసారు. డిసెంబర్ నాటికి జంగారెడ్డి గూడెం రహదారి పనులు జంగారెడ్డిగూడెం ఏలూరు రహదారి పనులు నిలిచిపోవడంపై కాంట్రాక్టరుని, ఆర్ అండ్ బీ అధికారులను పిలిచి మాట్లాడారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ డిసెంబర్ నాటికి పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఎంపీ ఆదేశించారు. ఏలూరు జిల్లా మీదుగా నూతన జాతీయ రహదారి ?ఖమ్మం - కొవ్వూరు జాతీయ రహదారిపై జంగారెడ్డిగూడెం నుంచి ద్వారకాతిరుమల - ఏలూరు - కైకలూరు - కత్తిపూడి మీదుగా నూతన జాతీయ రహదారిని ప్రతిపాదిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త రహదారి కోసం త్వరలో ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రానికి పంపుతామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు.

## ఉద్యోగ సంఘం రాష్ట్ర నేత ఏలూరి ని సన్మానించిన వసతి గృహ సంక్షేమ అధికారులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తెలంగాణ సివిల్ సర్వీసెస్ "జాయింట్ స్టాఫ్ కౌన్సిల్" ఏర్పాటులో కీలక భూమిక వహించిన టిజిఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ అండ్ టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావును శనివారం తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలసి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది, ఈ



సమస్యలపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ హరికృష్ణ కోణార్, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కె.తిరుపతిరావు, సెంటర్ ఫోరం బాధ్యులు పి.హనుమంతరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు టీ స్టాలిన్, సిహెచ్.నాగమణి, బి.వసంత,మాధురి, బాలాజీ, నరసింహ రావు, రమాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# సినీ ప్రముఖుల సమక్షంలో 'ప్రేమతో దెయ్యం' ట్రైలర్ విడుదల



నేటి శుభోదయ ప్రతినిధి హైదరాబాద్: బి.కె.ఎస్ దర్శకత్వంలో బి గణేష్, బద్దెల శ్రీనివాస్, నవ్యశ్రీ తదితరులు ప్రధానపాత్రల్లో శ్రీ లక్ష్మీ హనుమ శివపార్వతి బ్యానర్ పై హరి ఓం తపశ్రిత సమర్పణలో తెరకెక్కిన చిత్రం 'ప్రేమతో దెయ్యం'. చిత్రానికి సంబంధించిన ట్రైలర్ సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా విడుదలయింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, కథనాలతో ఈ చిత్రం రూపొందిందని దర్శకుడు బి.కె.ఎస్ తెలిపారు. నిర్మాత బి. కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రస్తుతం వస్తున్న చిత్రాలకు భిన్నంగా ఈ సినిమాను నిర్మించామన్నారు. సినిమాలో ప్రతీ ఒక్కరినీ కదిలించే సన్నివేశాలు ఉంటాయన్నారు. ఎక్కడా రాజీపడకుండా చిత్రాన్ని అందమైన ప్రదేశాల్లో చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించి ప్రసన్నకుమార్ , అనుపమారెడ్డి టీజర్ ని విడుదల చేయగా, సముద్ర, శివనాగు సాంగ్స్ , తుమ్మలపల్లి సత్యనారాయణ ట్రైలర్ ని విడుదల చేశారని చెప్పారు. విజయచిత్ర ఎడిటర్ గుర్రపు విజకుమార్ మాట్లాడుతూ ... సినిమా ఆద్యంతం ప్రతీ ఒక్కరినీ అలరిస్తుందని చెప్పారు. ప్రేక్షకులను ఆకట్టునే విధంగా సినిమా ఉంటుందని అన్నారు. నిర్మాత రాజేష్ పుత్ర మాట్లాడుతూ.. ఈ సినిమా వినోదాత్మకంగా ఉంటూనే అన్ని వర్గాలవారిని అలరిస్తుందని చెప్పారు. ఈ చిత్రలోని ఇతర పాత్రల్లో దేవి, ఉమారాణి, రామకృష్ణ, రజాక్ , మస్తాన్ అలీ, రవి, బాబు, తపశ్రిత, హరి ఓం, హరిచరణ్ నటించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : శేఖర్ , సంగీతం : సి.హెచ్. అమ్మ పాండు, ఎడిటింగ్ : డి.ఆర్ శ్యాం కుమార్, బ్యాగ్రౌండ్ మ్యూజిక్ : సిస్సి జస్టిన్, బ్యానర్ : శ్రీ లక్ష్మీ హనుమ శివపార్వతి , సమర్పణ: హరి ఓం తపశ్రిత , నిర్మాత: బి. కుమార స్వామి, కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం : బి.కె.ఎస్.

## గోకవరం మండలఎమ్మార్పీఎస్ "ఫైవ్ మ్యాన్ కమిటీ " ఏర్పాటు



గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండల ఎంఎస్పి నాయకులు గరబారపు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక గోకవరం టానా సెంటర్ వద్ద ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ భవనం ఆవరణంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్యన నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు ఎమ్మార్పీఎస్ తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి బయ్యవరపు రాజేశ్వరరావు మాదిగ హాజరయ్యారు .అయన మాట్లాడుతూ మంద కృష్ణ మాది గ ఆదేశాల మేరకుఎమ్మార్పీఎస్ గోకవరం మండల గ్రామ కమిటీల నిర్మాణం కొరకు "ఫైవ్ మ్యాన్ కమిటీ " వేసి గోకవరం మండలంలో ఎమ్మార్పీఎస్ ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

### ఫైవ్ మ్యాన్ కమిటీ వివరాలు.



గోకవరం మండల గ్రామ కమిటీల పరివేక్షకులు గరభారపు శ్రీనివాస్ మాదిగ చాపల సూరిబాబు మద్దాల శ్రీను కొల్లి ముసలయ్య చింతాటి గణేష్ కుందేటి గంగాధర్ కొత్తపల్లి ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దాసరి రవికుమార్ మాదిగ. జుత్తుక శ్యామ్ మాదిగ. ములపర్తి నాగేశ్వరరావు మాదిగ.బొడ్డపాటి వీర చంద్రం మాదిగ..గోకవరం ఎంపీటీసీ 1 తోలేటి రాంప్రసాద్ మాదిగ. గున్నురి లాజర్ మాదిగ. అరసాల జాన్ ప్రసాద్ మాదిగ. గంధం బాబురావు మాదిగ. చింతాటి వెంకన్న మాదిగ. పిల్లి మోహన్ రావు మాదిగ. చీకట్ల సత్యానందం మాదిగ. బొద్దాని రాము మాదిగ. బొడ్డపాటి ధర్మరాజు మాదిగ. బొద్దాని నాగరాజు మాదిగ. పులుగుర్తి రాములు మాదిగ. గొర్త రాంబాబు మాదిగ. బొద్దాని బాపిరాజు మాదిగ. తోలేటి చంద్రరావు మాదిగ. మొర్త సోమరాజు మాదిగ. అరసాల శ్రీను మాదిగ. కోడి శ్రీను మాదిగ. కందుకూరి చిట్టి మాదిగ. కందుకూరి రాజేష్ మాదిగ. దొండపాటి చినబాబు మాదిగ. గరభారపు అశోక్ వర్మ మాదిగ. చీకట్ల వందనం మాదిగ. కుందేటి శ్రీను మాదిగ. రామంజుల కార్తీక్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు,

## రాపర్తి నగర్ లో ఘనంగా రాపర్తి శరత్ పుట్టినరోజు వేడుకలు

### పొదిల రవికుమార్, శెట్టి రంగారావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం 50 డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి శరత్ కుమార్ జన్మదిన వేడుకలు రాపర్తి నగర్ నందు వారి నివాసంలో శనివారం ఘనంగా జరిగాయి. భారీ కేకు కటింగ్ అందరి అభిమానుల మధ్య హర్షధ్వనాల మధ్య జరిగింది. మున్నూరు కాపు పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ఇతర పార్టీల నేతలు , ప్రజా ప్రతినిధులు, స్థానిక యూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున జరిగిన రాపర్తి శరత్ జన్మదిన వేడుకలకు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్,శెట్టి రంగారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతు రావు, మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య,ఆర్ జె సి కృష్ణ, కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, పసుపులేటి నాసరయ్య, పసుపులేటి దేవేందర్, మదూరి పూర్ణచంద్రరావు, యాసా రామారావు,చౌడం నరసింహారావు, జివిఎల్ నరసింహారావు,మూలగొండ్ల శ్రీధర్, సముద్రాల శ్రీనివాసరావు, సంపటి నరసింహారావు, సి హెచ్ విప్లవ్, ఆర్ కె, కె నారాయణ, తిరుమల శెట్టి జయప్రకాశ్, తాళ్ళూరి సోమయ్య, నాంపల్లి శంకరయ్య, ఆకుతోట ఉపేందర్, మందడపు శ్రీను, రమేష్, గోకుల్, కట్ల నాగరాజు, రాపర్తి రవి, శ్రీశైలం,ఎర్రా అప్పారావు, మాటేటి రవి, సమీరా, భీమయ్య, గంగిశెట్టి సురేష్, వెంకట నాయుడు, మల్లు వీరేందర్, కాసిన్ని శ్రీనివాస్, గంటా భాస్కర్, స్థానిక యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు పొదిల రవికుమార్, శెట్టి రంగారావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గా ఎదిగి అందరి మన్ననలు పొందిన శరత్ రానున్న కాలంలో మరింత ఉన్నత పదవులు రావాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## జోస్ ఆలుక్కాస్ సామాజిక సేవలు అభినందనీయం...

### ఎంపీ అర్వింద్ ధర్మపురి

### ఘనంగా మూడవ వార్షికోత్సవ వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ): సమాజంలో విద్య వైద్య రంగాలకు జోస్ ఆలుక్కాస్ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కొనియాడారు.శనివారం జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలోని ప్రాధాన్యతా రంగాలైన ఆసుపత్రులకు,పాఠశాలకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమకూరుస్తున్నారని కొనియాడారు.ప్రస్తుతం మూడో వార్షికోత్సవ పురస్కరించుకొని చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలవడం గర్వకారణం అన్నారు.నాలుగు ప్రభుత్వ పాఠశాలలకు సుమారు రూ.6.96 లక్షల విలువగల కంప్యూటర్ లు,డిజిటల్ టీవీ,తాగునీటి శుద్ధి యంత్రం లాంటి



మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు వెచ్చించడం హర్షణీయం అన్నారు.ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.బంగారు,వజ్రాభరణాల వ్యాపారంలో నమ్మకమైన సంస్థగా ప్రఖ్యాతి గడించిన "జోస్ ఆలుక్కాస్" జువెలరీ షోరూం వ్యాపారంలో అభివృద్ధి చెంది సమాజసేవలను విస్తరించాలని కోరారు.ప్రతి ఒక్కరు సంస్థ చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజసేవలో వివిధ రంగాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మూడో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 13 నుంచి 19 వరకు ప్రత్యేక ఆఫర్లు అందజేస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ప్రతి రూ.75 వేల విలువగల బంగారు ఆభరణాలు కొనుగోలు పై ఒక గోల్డ్ కాయిన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.అనంత రం వివిధ పాఠశాలకు ఎంపీ చేతుల మీదుగా సి ఎస్ ఆర్ ఫండ్ చెక్కులను అందజేశారు.కేక్ కట్ చేసి మూడో వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దనిష్,అసిస్టెంట్ మేనేజర్ సజయ్,అకౌంట్స్ మేనేజర్ జితిన్,పి ఆర్ ఓ పిప్పెర నరేందర్,తదితర సిబ్బంది,ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

### రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

### ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

### జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



ఖమ్మం, ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో





ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని



అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి సాదాబైనామా సాక్ష్యం

### పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి అంటే సాదా బైనామాల క్రమబద్ధీకరణ సాక్ష్యమని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...గత ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణ కోసం తెరపైకి తీసుకొచ్చిందని అన్నారు. కానీ ఆర్వోఆర్ చట్టం 2020 లో చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే నిలిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాటకు కట్టుబడి సాదాబైనామా క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు ఇంకా పూర్తి కాకముందే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం నిబద్ధతను నిరూపించుకుంటుందన్నారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ కై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోఆర్- 2025 భూభారతి చట్టం ను తీసుకొచ్చిందని అన్నారు. సెక్షన్ -6 సబ్ సెక్షన్-1 ద్వారా దరఖాస్తులు క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ చట్టం వలన సన్న, చిన్న కారు రైతులకు ప్రయోజనం చేకూరునుందని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు సన్న, చిన్న కారు రైతుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ చట్టం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దివ్యాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

### కెఎల్ఆర్ ను కలిసిన దాసర్లపల్లి కాంగ్రెస్ నేతలు

### కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమం: కిచ్చెన్న





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇళ్ల మంజూరు... గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సరిత మల్లేష్ యాదవ్ కు తొలివిడతలో ఇల్లు మంజూరు చేయాలని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కిచ్చెన్నను కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ సహా పలువురు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందిన లక్ష్మారెడ్డి... దివ్యాంగుడు మల్లేష్ యాదవ్ దగ్గరకు వచ్చి ఇల్లు మంజూరు చేసేలా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వ ప్రతినిధులను కోరారు. అర్హత కలిగిన మల్లేష్ ఆర్థిక, స్థితిగతులను విచారించి రంగారెడ్డి జిల్లా హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, సరితమల్లేష్ కుటుంబసభ్యులు కేఎల్ఆర్ కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్యం, ఉచిత బస్సుప్రయాణం సహా ప్రభుత్వ సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియగా అందిస్తామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

## ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు

### జడ్జీలతో భేటీ అయిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 13(నేటి శుభోదయ):నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ పి.సామ్ కోషి,జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం,హైకోర్టు జడ్జిలు కలెక్టర్ తో భేటీ అయ్యి ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురించి,జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## సెక్యులర్, డెమోక్రసీ పాలన కోరుకున్న ఉత్తమ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి



వైరా, నేటి శుభోదయ ::: సెక్యులర్, డెమోక్రసీ పాలన కోరుకున్న ఉత్తమ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావుఅధ్యక్షతనజరిగింద.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐలో అనేక పోరాటాలు నిర్వహించిన సీతారాం ఏచూరి అంచెలంచెలుగా ఎదిగి సిపిఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలునిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందని తెలిపారు. పార్టీలో విస్తృతంగా ప్రజా ఉద్యమాలను చేపడుతూ పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలపై దేశంలో మారుతున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యసభలో తాను చేసిన ఉపన్యాసాలు భారత ప్రజలు మరవలేనివని, నేటి ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఉత్తమ రాజ్యసభ గౌరవం దక్కించుకున్న గొప్ప మేధావి, ఆధర్శ నేత, ప్రజా నాయకుడు సీతారాం ఏచూరి అన్నారు. ఇటువంటి గౌరవం పొందడం కమ్యూనిస్టు పార్టీలో ఉన్న వారికే సాధ్యమన్నారు. సెక్యులర్, డెమోక్రసీ పాలన కోసం భారతదేశంలో సెక్యులర్ రాజకీయ పార్టీలను ఇండియన్ బ్లాక్ పేరుతో ఒకే వేదికగా ఏర్పాటు చేసిన గొప్ప మేధావి అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏచూరి ఆలోచన విధానాన్ని సమర్ధిస్తూ ప్రస్తుత భారత మేధావుల్లో అత్యంత మేధావి సీతారాం ఏచూరి అని కొనియాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్,వైరాడివిజన్కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు నాయకులు పారుపల్లి కృష్ణారావు, పైడిపల్లి సాంబశివరావు, బొంతు సమత కొంగర సుధాకర్సంక్రాంతి నరసయ్య అనుమోలు రామారావుకామినేని రవితోట కృష్ణవేణి,సంక్రాంతి పురుషోత్తమరావు ఓర్సు సీతారాములు పాపగంటి రాంబాబుబత్తుల ప్రమీల పారుపల్లి శ్రీనాథ్ బాబుసంక్రాంతి చంద్రశేఖర్ మాడపాటి మల్లికార్జునరావు వడ్లమూడి మధు సంక్రాంతి వినయ్ఎస్.డి పాషా తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బీజేపీ టికెట్ కోసం అన్ని పార్టీల నాయకులు ప్రయత్రిస్తున్నారు

### ఇందూరు పార్లమెంట్ సభ్యులు -అర్వింద్ ధర్మపురి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ): శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యకతన సేవా పక్షం జిల్లా కార్యాశాల ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలన్నీ బీజేపీ కైవసం చేసుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.అన్ని పార్టీల నాయకులు బీజేపీ టికెట్ కోసం క్యూ కడుతున్నారని,గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ గెలువదు అని స్వయంగా ఫోన్స్ చేస్తున్నారు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదు మాకు బీజేపీ టికెట్ ఇవ్వండి అని మోర పెట్టుకుంటున్నారు ఇందూరు అన్ని స్థానాల్లో బీజేపీ కైవసం చేసుకుంటుంది కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,ప్రతి ఒక్కరికి సముచిత



న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది.స్వచ్ఛ భారత్,డిజిటల్ ఇండియా,మహిళా సాధికారత,యువతకు ఉపాధి అవకాశాలు ప్రతి రంగంలో బీజేపీ ప్రభుత్వమే కృషి చేస్తోంది.తెలంగాణలో కూడా అదే విధంగా బీజేపీ జెండా ఎగరబోతుంది" అని తెలిపారు.జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ బలం.సేవ,సమర్పణ భావంతో ప్రతి ఇంటికి బీజేపీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలి.సేవా పక్షంలో భాగంగా ప్రతి బూత్ స్థాయిలో కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అని అన్నారు.కార్యక్రమంలో పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి,మేడపాటి ప్రకాష్ రెడ్డి,జిల్లా ప్రదాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,న్యాలం రాజు,ఉపాధ్యక్షులు రాంచందర్,పాలేపు రాజు,నర్సారెడ్డి,జిల్లా,నగర,మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## సమ్మెను పరిష్కరించి కాలేజీల బంద్ ను నివారించాలి

**ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి.**

**పి డి ఎస్ యు డిమాండ్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ): ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు తలపెట్టిన సమ్మెను పరిష్కరించాలని,పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్.భవన్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి ప్రైవేటు,కార్పొరేట్ ఇంజనీరింగ్,డిగ్రీ,పీజీ,ఫార్మసీ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో,తమ కళాశాలలు మూసివేస్తామని యాజమాన్యాలు ప్రకటించాయన్నారు.కాలేజీల బంద్ వల్ల విద్యార్థుల చదువుకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు కాలేజీల మధ్య విద్యార్థులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజుల బకాయిలతో విద్యార్థులు చదువులు పూర్తిచేసినా,ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు.దీంతో పేద మధ్య తరగతి విద్యార్థులు పై చదువులు,ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారన్నారు.వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమ్మెను నివారించాలన్నారు.పెండింగులో వున్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషూర్,అరుణ్,హర్షిత్,ఆదిత్య,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అక్కిర యాదయ్య కుటుంబానికి...

# 5 లక్షల ఆర్థిక సహాయం

మహేశ్వరం మండలంలో బిజెపి పార్టీకీ 30 సంవత్సరాలుగా సేవలందించిన యాదయ్య

మహేశ్వరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ అందేలా. శ్రీరాములు యాదవ్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం

దశదిన కర్మ కార్యక్రమంలో... పాల్గొని 5 లక్షల ఆర్థిక సహాయం చేసిన బిజెపి నాయకులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన అక్కిర యాదయ్య గుండెపోటుతో అకాల మరణం చెందడంతో బిజెపి పార్టీకీ తీరని లోటు అంటూ... పార్టీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేస్తూ మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేష్ ఆధ్వర్యంలో.. పార్టీలో ఉన్నటువంటి నాయకులకు యాదన్న మరణం పార్టీకి తీరని లోటు మండల నాయకులతో పాటు గ్రామస్థాయి కార్యకర్తల సహకారంతో.. ప్రతి ఒక్కరితో మాట్లాడి.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు.. 5 లక్షల రూపాయల్ని సహాయంగా కుటుంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు బసవ పాపాయిగౌడ్ జిల్లా మాజీఅధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్రనాయకులు కడారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు టి. యాదేశ్ జిల్లా కార్యదర్శి ఆయిలా యాదయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ న్యాయవాది అశోక్ తుమ్మలూరు మాజీ ఎంపిటిసి మద్ది రాంరెడ్డి మరియు రామచంద్ర రెడ్డి మండల మాజీ సర్పంచులు. శ్రీరాములు యాదవ్, బి. శంకర్, కాసుల సురేష్, శ్రీనివాస్, మరియు బీజేవైఎం నాయకులు బి.రఘుగౌడ్ ఆకుల ప్రకాష్ ఎం శివకుమార్ ఎర్ర పాండు మరియు తదితరులు పాల్గొన్నారు

## బుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని పరిశీలించిన

**మంచాల వ్యవసాయ సహకార బ్యాంకు చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి.**

**ఎమ్మెల్యే మల్రెడ్డిరంగారెడ్డిసహకారంతో ఏర్పాట్ల పనులుప్రారంభిస్తాం.**

**అధికారులు దేవాలయ కమిటీ సభ్యులు.**



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)సెప్టెంబర్ 13: మంచాల మండలం ఆరుట్ల గ్రామ పరి ధిలోని బుగ్గరామలింగేశ్వరస్వామిదేవాలయంలో నవంబర్, నెలకార్తీక్,పౌర్ణమి5వతేదీనుండి ప్రారంభంకానున్న, జాతర సందర్భంగా బుగ్గరామ లింగేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి.ఏర్పాట్ల పరిసరాలను పరిశీలించి మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, మంచాల తహసీల్దార్, వెంకటప్రసాద్ రావు,మం చాల ఎంపీడీవో బాలశంకర్ ,మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధు ,దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు ఎ క్కడ ఏలాంటి వసతులు అవసరమో అడిగి తెలుసుకున్నారు, భక్తులకు ప్ర సాదం కౌంటర్ నిర్మాణంకోసం స్థలాన్ని పరిశీలించారు దుకాణాలు ఏర్పాటు చేసుకునే స్థలాన్నిపరిశీలించారు, ఈసందర్భంగా వ్యవసాయ సహకార బ్యాంకుచైర్మన్ వెదిరెహన్మంత్,రెడ్డిమాట్లా డుతూ.ప్రియతమా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డి,సహ కారంతో బుగ్గలింగేశ్వరస్వామి దేవాలయంవద్ద భక్తుల వసతులకు ఏర్పాటు చేసే పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మల్రెడ్డిరంగారెడ్డిని ఆహ్వానిస్తాం అన్నారు. బుగ్గరామలింగేశ్వరస్వామి జాతరకు, లక్షలాదిమందిభక్తులు దర్శనంచేసుకోవడానికివస్తారుఅన్నారు.మరోదక్షిణకాశీగాపేరుఉన్న, బుగ్గరామ లింగేశ్వరస్వామినిదర్శించుకుంటేకోరినకోరికలు తీరుతాయని భక్తులు నమ్మకంతోవస్తారు అన్నారు జాతరకు వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు చెప్పారు ఈసందర్భంగా ఎంపీడీవోబాలశంకర్, అధికారిమాట్లాడుతూజాతరకు వచ్చేభక్తులకు ఎలాంటిఇబ్బందులురా కుండా అన్ని విధాలుగాఏర్పాట్లుచేస్తాం,అనిఅన్నారు. ఈకార్యక్రమంలోమంచాలమండలం ఈఓఆర్డి, ఉమారాణి బుగ్గరామ లింగేశ్వరస్వామి దేవాలయ కమిటీసభ్యులు, వెదిరెరమణరెడ్డి అనంగాళ్ల యాదయ్య, దాసరమో రమేష్, ఎన్నుధులసురేష్,మానిపాటివెంకటేష్,గ్రామపంచాయతీ కరోబార్,సాతిరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ ఆర్ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు



తిరుమలయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం, ఎంపీ ఆర్ కృష్ణయ్య 71వ పుట్టినరోజు వేడుకలు జిల్లా కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు విద్యా ఉద్యోగాల్లో మన వాటా మనకు వచ్చే వరకు పార్లమెంటులో బిల్లు పెట్టి రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు కార్యక్రమంలో రుద్ర ప్రదీప్, అనుముల సోమయ్య, చెన్నోజు పుల్లయ్య, పోతగాని రమణకుమార్, అనసూరి చంద్రశేఖర్, మొరం పాపారావు, జక్కుల ప్రకాష్, యాదవ్ ఆకుల సురేష్, గూడూరు హరీష్, గణేష్, రసూల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయాలి

**ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు లాలాగారి జంగయ్య.**

**నోటిఫికేషన్లు వెంటనే విడుదల చెయ్యాలి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 13: తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం అవుతున్న నేటికీ,ఎలాంటి నోటిఫికేషన్ వెయ్యలేదని,బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు లాలగారి జంగయ్య మాట్లాడుతూ.జాబ్ క్యాలెండర్ విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఏద్దేవా చేశారు. నిరుద్యోగులతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో 100 రోజుల్లో 6 గ్యారంటీ లు అమలు చేసి తిరుతామని చెప్పి, నేటికీ 6 గ్యారంటీలు ఎక్కడ పూర్తి స్థాయి లో ఏ ఒక్క గ్యారంటీ అమలు కాలేదని గుర్తు చేశారు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి,ఇప్పడికి జాబ్ క్యాలెండర్ ఊసే లేదని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేసే దమ్ము లేక ఉద్యమ కారుల పై అక్రమ కేసులు బనహిస్తూ. బిఆర్ఎస్ నాయకుల పై విమర్శలు చేస్తూ కాలం గడుపుతుందని ఏద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఇప్పడికి అమలు చేయక పోవడం నిరుద్యోగులతో,ఈ ప్రభుత్వం చలగాటం ఆడుతుందని అన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ అమలు చేయాలనీ కోరారు. లేని ఏడల నిరుద్యోగులు తిరగబడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నోటిఫికేషన్ లు వేసేయకుండ కాలయాపన చేస్తుందని అన్నారు.తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు నోటిఫికేషన్ లు ఏసీ ఎగ్జామ్స్ కూడ నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. వీటికి నియమాక పత్రాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము నోటిఫికేషన్ లు ఇచ్చినట్టు గా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ పాలన కు నిదర్శనం అని అన్నారు. ఇప్పడికైనా జాబ్ క్యాలెండర్ ప్రకారం వెంటనే నోటిఫికేషన్లు వేయాలని కోరారు. లేని ఏడల రానున్న కాలం లో నిరుద్యోగులు ఆగ్రహం చవి చూడాల్సి వస్తుందని అన్నారు .ఎన్నికల్లో మీరిచ్చిన అమిలు అమలు చేసేంత వరకు ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని నోటిఫికేషన్ లు వేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.ఇప్పడికైనా జాబ్ క్యాలెండర్ ను వెంటనే అమలు చెయ్యాలని అన్నారు.

## మహావీరయోధుడు "సోయబ్ ఉల్లాఖాన్" కి ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

**బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**బిజెపి జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో బీజేపీ నేతలు మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ కి ఘనంగా నివాళులు అర్పించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పరాక్రమంగా పోరాడి ఇమ్రోజ్ పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం నూరిపోసిన మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ జన్మస్థలమైన సుబ్లేడు గ్రామంలోని ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. సెప్టెంబర్ 17న కేంద్రం అధికారికంగా నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా వీరయోధుల స్మారక స్తూపాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా ఈ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్ బిజెపి నాయకులు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు రవి రాథోడ్ వీరు గౌడ్ హట్యా నాయక్ గడ్డం వెంకటేశ్వర్లు నకిరికంటి భద్రం మేగడ గోపి ఇందూరి మహేష్ ఉపేందర్ రెడ్డి నల్లగట్టు ప్రవీణ్ షరీఫుద్దీన్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు . జిల్లా కన్వీనర్ నున్నా రవికుమార్ (పాలేరు బీజేపీ మాజీ అసెంబ్లీ అభ్యర్థి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సుబ్లేడు గ్రామ ప్రజలు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లండి..

**అనిత హరినాథ్ రెడ్డి**

**గట్టుపల్లి లో కెసిఆర్ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం**

**స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయండి**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి లో.. కెసిఆర్ రిసార్ట్ లో డాక్టర్ తీగల అనిత రెడ్డి ఆధ్వర్యంలో



జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను అంతా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ, తో పాటు.. గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పలువురు నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రధాని నరేంద్ర మోడీ బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

**యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మాస శ్రీనివాస్**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 సందర్భంగా అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు నిర్వహించవలసిన సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు. బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర శాఖ సూచనలతో శనివారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరాలు, చిత్రాలేఖనం, స్వచ్ఛ భారత్, నమో మారథాన్, దివ్యాంగులకు సన్మానం, అక్టోబర్ 02 న మహాత్మా గాంధీగారికి, లాల్ బహదూర్ శాస్త్రి కి నివాళులు అర్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస రెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, మండలం ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, వీరభద్రం, సందీప్, శరత్, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నత విద్యాసంస్థల నిరసన కార్యక్రమాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: డిగ్రీ, పిజి, ఫార్మసి, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో



జిల్లా ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంబశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబంధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన



వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంభేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అదే విధంగా మంగళవారం ధర్నాచౌక్ నందు యాజమాన్య సంఘాలు, అధ్యాపకులు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కృష్ణ, విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల భాద్యులు ప్రభాకర్ రెడ్డి, ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## "లింక్డ్ఇన్" పై యస్.బి.ఐ.టి. లో అవగాహనా సదస్సు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు వ్యక్తిగత ప్రొఫైల్ ను కలిగి ఉండాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కళాశాలలో ఐలెర్న్ శిక్షణా సంస్థ వారిచే నిర్వహించిన అవగాహనా సదస్సులో సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి లింక్డ్ ఇన్ పోర్ట్ ఫోలియో కలిగి ఉండాలని, పొందిన శిక్షణ



సర్టిఫికెట్స్, చేసిన ప్రాజెక్ట్స్, సాధించిన ఇంటర్న్షిప్స్ వంటి వివరాలను అంతర్జాలంలో ఉంచాలని తద్వారా ఉద్యోగ సంస్థలకు తమ వివరాలు అందుబాటులో ఉండగలవని సూచించారు. లింక్డ్ఇన్, గిట్, గిట్ హబ్ వంటి సామాజిక మాధ్యమాలు విద్యార్థులు తప్పక కలిగి ఉండాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు అకౌంట్ తయారి, ఉద్యోగ, ఇంటర్న్షిప్ అన్వేషణలపై లింక్డ్ ఇన్ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులందరితో ప్రోఫైల్ ఖాతాలు తెరిపించి వారి వ్యక్తిగత వివరాలను ఎలా నమోదు చేయాలో ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా అందించగలిగామని తెలిపారు. ఇంటర్నెట్ ద్వారా ప్రపంచం ఓ కుగ్రామం లా మారిందని, ఎక్కడినుంచైనా ఎవరి నైనా సులువుగా తెలుసుకోగలమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఉద్యోగ సంస్థలు అభ్యర్థులను ఎంపికచేసే విషయంలో అంతర్జాలంలో అందుబాటులో ఉంచిన వివరాలను గమనిస్తారని కనుక విద్యార్థులు తమ సర్టిఫికెట్స్, ఇంటర్న్షిప్, ప్రాజెక్ట్స్ ఎప్పటికపుడు ఇంటర్నెట్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐలెర్న్ సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్, హెచ్. ఆర్. మేనేజర్ జె. రేణురామన్, బి.డి.యమ్. యస్.కె. మన్సూర్, కళాశాల ఇన్నోవేషన్ సెల్ హెడ్ డాక్టర్ మురళిమోహన్, కోఆర్డినేటర్ పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలి

**టియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సిమ శ్రీనివాస్.**

**బస్సు యాత్రలో తెలంగాణ ఉద్యమకారులు.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) సెప్టెంబర్ 13: ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలు 250 గజాల ప్లాటు ఉద్యమకారులకు పింఛను మరియు ఉద్యమకారులకు గుర్తింపు కార్డు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణలో ఉన్న 584 మండలాలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం,టీయుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టడం జరిగింది. బస్సు యాత్ర ఇబ్రహీంపట్నం రావడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు డబ్బికర్ శ్రీనివాస్, విష్ణు వర్ధన్,జానకి రెడ్డి,శ్యామల రంగారెడ్డి,జిల్లా అధ్యక్షులు కొంతం యాదగిరి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపెల్లి వీరేష్ కుమార్, ఉద్యమకారులు బుట్టి మహేందర్ , మాచర్ల శంకర్, జి వెంకటేష్ , సిహెచ్ శంకర్, వి రవి, కిషన్, జంగయ్య, యాదగిరి, శంకర్, పాండు తదితర ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## అడవుల రక్షణలో అటవీశాఖ, పోలీస్ శాఖల ధైర్యవంతమైన సమన్వయ చర్యలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల సెక్షన్, తుమ్మలపల్లి సౌత్ బీట్‌లోని కంపార్ట్మెంట్ నం. 49లో ప్రభుత్వానికి చెందిన విలువైన అడవి భూములు, కోట్ల రూపాయల విలువైన సహజ వనరులు ఆక్రమణకు గురయ్యే ప్రమాదంలో ఉన్నాయనే సమాచారం అందింది. ఈ భూములు మాత్రమే కాదు, వాటిలో ఉన్న జీవ వైవిధ్యం, వన్యప్రాణులు, భవిష్యత్ తరాలకు అవసరమైన ప్రకృతి సంపద కూడా తీవ్రమైన ముప్పును ఎదుర్కొన్నాయి. ఈ పరిస్థితుల్లో అటవీశాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. ప్రతిఘటన, బెదిరింపులు ఎదురైనా, వాహనాన్ని ధైర్యంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఖమ్మం తరలించే సమయంలో కూడా ఎనిమిది నుండి పది మోటార్ సైకిళ్లపై వచ్చిన వ్యక్తులు సిబ్బందిని వెంబడించి, వాహనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా, ఐక్యంగా స్పందించి వాహనాన్ని సురక్షితంగా ఖమ్మం ఫారెస్ట్ ఆఫీస్‌కు తరలించారు. ఈ ఘటన అడవుల రక్షణ కోసం అటవీశాఖ సిబ్బంది చూపిన నిబద్ధత, ధైర్యసాహసం, త్యాగంకు ప్రతీక. పోలీస్ శాఖ కూడా వెంటనే సహకరించి ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది. గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ల్యాండ్ మాఫియా, అలవాటైన అక్రమ దందాలు చేసే శక్తులు అడవి భూములను ఆక్రమించడానికి, చెట్లను నరికివేయడానికి, మట్టిని తవ్వడానికి తరచూ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో అటవీశాఖ ఇప్పటికే అనేక వాహనాలను స్వాధీనం చేసి ప్రభుత్వానికి చెందిన భూములను కాపాడింది. ప్రస్తుతం జిల్లాలో చాలా అడవి భూములు ఆక్రమణకు గురై ఉన్నాయని అధికారికంగా గుర్తించబడింది. ఈ నేపథ్యంలో డ్రోన్ సర్వేలు, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, పగలు–రాత్రి పహారా ఏర్పాటు చేయబడింది. భవిష్యత్ తరాలకు అవసరమైన అడవులను రక్షించడానికి అటవీశాఖ, పోలీస్ శాఖలు ల్యాండ్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి పేర్కొంటూ "ప్రభుత్వానికి చెందిన కోట్ల విలువైన భూములు, వన్యప్రాణులు, జీవవైవిధ్యం ప్రమాదంలో ఉన్నప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ఎదుర్కొని ఆస్తులను కాపాడారు. అడవుల రక్షణ కోసం ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయి" అన్నారు. ఈ సంఘటన ప్రభుత్వ ఆస్తులు, వనరులు మరియు వన్యప్రాణులను రక్షించడానికి అటవీశాఖ, పోలీస్ శాఖలు ఐక్యంగా చూపిన ధైర్యసాహసానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది అని తెలిపారు.

## నిజామాబాద్ లో గోయాజ్ సిల్వర్, జువెలరీ షోరూమ్ ను ప్రారంభించిన

### సంక్రాంతి హీరోయిన్ ఐశ్వర్య
### డ్యాన్స్ చేసి ఇందూరు నగరవాసులను
### ఉర్రూతలూగించిన సినీనటి ఐశ్వర్య రాజేష్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లాలో గోయజ్ సిల్వర్




జువెలరీ షోరూం ప్రారంభోత్సవానికి సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన ఐశ్వర్య రాజేష్,ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూతురు హన్షిత రెడ్డి తో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమానుల కోరిక మేరకు తాను నటించిన సినిమా పాటకు స్టెప్పు లేసి అందరి మనసును దోచుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే లార్జెస్ట్ సిల్వర్ జ్యువెలరీ షో రూమ్ గోయాజ్?ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముంబై, హైదరాబాద్ లాంటి నగరాలతో పోటీ పడుతూ నిజామాబాద్ నగరం కూడా అన్ని రంగాల్లో రాణిస్తుందని ఆమె అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న జ్యువెలరీ ఆభరణాల దుకాణాలు నిజామాబాద్ లో ఉండడం విశేషమని ఆమె అన్నారు. దేశంలో ఉన్న ప్రధాన నగరాలతో నిజామాబాద్ పోటీ పడడం నిజామాబాద్ వాసుల ప్రత్యేకత అని ఆమె అన్నారు.

## ఈనెల14న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవలు

### సిపిఐ రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి.



రాజేంద్రనగర్,సెప్టెంబర్ 13(నేటిశుభోదయ): తెలంగాణ రైతాంగ సాయుధ( పోరాట వార్షికోత్సవాల భాగంగా ఈనెల14వ తేదీ( ఉదయం11 గంటలకు రాజేంద్రనగర్ మండల కార్యాలయంలో ఏఆర్( దేవరాజు భవన్ లో ఈ కార్యక్రమం జరుగుతుందని సిపిఐ రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్య,సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ పుస్తకాల నర్సింగ్ రావు,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పానుగంటి పర్వతాలు హాజరవుతారన్నారు. కావున సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆహ్వానితులు కౌన్సిల్ సభ్యులు మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు శాఖ కార్యదర్శిలు,ప్రజా సంఘాల నాయకులు సమయానికి హాజరు కావలసిందిగా కోరారు. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట చరిత్ర. ,మట్టి మనసులు చేసిన పోరాటాలను స్మరించుకుందాం, కమ్యూనిస్టుల త్యాగాలను కొన్ని శక్తులు మతం రంగు పొలిమి ఆ చరిత్రను వక్రీకరించే విధంగా మాట్లాడుతున్నారు. ఆనాటి పోరాట యోధుల త్యాగాలను కనుమరుగు చేసే విధంగా చిత్రీకరిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో సిపిఐ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,నేటి యువతీ, యువకులకు, ప్రజలకు,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను తెలియజేసే విధంగా ముందుకు వెళదాం అని సిపిఐ రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి తెలిపారు.

## ఘనంగా పి.ఆర్ నాయుడు పుట్టినరోజు వేడుకలు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్ పల్లి సెప్టెంబర్ 13, 2025.: తెలంగాణ స్టేట్ రేవంత్ రెడ్డి యూత్ ఉపాధ్యక్షులు పి.ఆర్ నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాలి బాలాజీ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. స్వచ్ఛందంగా పలువురు నాయకులు, ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ తనపై అభిమానం తో తనకు వివిధ సోషల్ మీడియా ద్వారా, పలు కార్యక్రమం లు నిర్వహించి ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఆశయ సాధనలో ముందుకు సాగుతా నని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సత్తిబాబు, దొరబాబు, ఆకుల శ్రీను, జస్వంత్, ప్రతాప్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# సహచరుడిగా ప్రజలకు సేవలందిస్తా

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
### సమస్యల వినతులు అందించిన ప్రజానీకం
### అత్యధిక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే రాము
### అస్తవ్యస్తంగా ఉన్న త్రాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టాం
### ఎన్నికల హామీలన్నీ... కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుంది



గుడివాడ, సెప్టెంబర్ 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రజలతో కలిసి ఉంటూ వారి సహచరుడిగా సమస్యల పరిష్కరించడంలోనే నాకు సంతృప్తి ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు.గుడివాడ పట్టణం 8వ వార్డు సచివాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శనివారం అధికార యంత్రాంగం తో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర వార్డులకు చెందిన ప్రజానీకం తమ సమస్యల వినతులను ఎమ్మెల్యే రాముకు అందించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇతర సమస్యల పరిష్కారానికి త్వరగతిన చర్యలు తీసుకుంటానని వినతులు ఇచ్చిన వారికి అయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న త్రాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టామని, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.నన్ను నమ్మి అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.అర్జీలను అందించిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థికపరమైన అంశాలు తప్ప అత్యధిక శాతం సమస్యలను రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియజేశారు.పథకాలు అమలులో ప్రభుత్వ పాలసీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రాము సూచించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పథకాల అమలులో సమస్యలు తలెత్తితే గుడివాడ ప్రజా వేదిక కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఆయన సూచించారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, ఉష, బాబీరాజు, మున్సిపల్ , రాజేష్, ఎలక్ట్రాన్ సత్యనారాయణ, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, ఆరేపల్లి పాండురంగారావు, వడ్డాది నాగరాజు, చీకటి శేషు, తోట వెంకటేశ్వరరావు, సయ్యద్ జబిన్, ఇమాన్యుయల్,, ఏడుకొండల, శారద, తోట వెంకటేష్, మున్సిపల్ రెవిన్యూ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల ఆరోగ్య పరిరక్షణకు సుంకిరెడ్డి హెల్త్ క్యాంప్

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
### నియోజకవర్గంలోని జర్నలిస్టుల,కుటుంబ సభ్యుల ఆరోగ్యం,సంక్షేమం పై దృష్టి




నేటిశుభోదయ/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా ఆమనగల్, తలకొండపల్లి,మాడుగుల,కడ్తల్ మండలాల జర్నలిస్టుల కోసం ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది.నాలుగు మండలాలకి చెందిన110 మంది మీడియా రిపోర్టర్లకు విజయ




వంతంగా ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయడం జరిగింది.జర్నలిస్టులు రోజువారీ నిర్విరామ విధుల్లో నిమగ్నమై ఉండటంతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఎదురవుతున్నాయి,ఈ నేపథ్యంలో వారికి,వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో, డయాగ్నొస్టిక్,బిపి,షుగర్,టెస్టులుమొదలగు టెస్టులు ఉచితంగా నిర్వహించడం జరిగింది,తదుపరి వారి ఆరోగ్య సమస్యలపై వారి రిపోర్ట్ ప్రకారం ప్రత్యేక నిపుణులైన డా.బృందంచే వారికి తగిన సలహాలు,సూచనలతో పాటు వారికి ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.."జర్నలిస్టులు ఎల్లప్పుడూ సమాజానికి మేల్కొలిపే దిశలో ముందువరుసలో నిలుస్తారని, ప్రజలకు సమాచారం అందించడంలో వారు ఎదుర్కొనే కష్టాలు,వారి కృషి వలన చాలాసార్లు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం దొరకదు, మన జర్నలిస్టులు మిత్రులు ఆరోగ్యవంతంగా ఉండటం సమాజానికి ఎంతో అవసరం,వారి కోసం వారి కుటుంబ సభ్యులకోసం వారి ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా కొనసాగిస్తామని,రేపు అనగా 14 తారీఖు ఆదివారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో కల్వకుర్తి,వెల్దండ,చారకొండ మండలాల మీడియా మిత్రుల కోసం కూడా ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామని అందరూ సదావకాశాన్ని వినియోగించుకోవాలని"తెలియజేశారు.రిపోర్టర్స్ మాట్లాడుతూ.."మా వృత్తి కారణంగా మేము తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేమని,మాకు మా కుటుంబ సభ్యులకు కూడా ఈ అవకాశాన్ని కల్పించడం చాలా సంతోషకరంగా ఉందనీ,ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరం మా జర్నలిస్ట్ సోదరులకు చాలా ఎంతో సహకరంగా ఉందని,మాకు ఇది చాలా ఉపయోగకరమైన క్యాంప్ అని,మా కోసం ఇంత గొప్ప కార్యక్రమంతో ముందుకు వచ్చి నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల రిపోర్టర్స్ తో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి,రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,మల్లేష్ నాయక్,గణేష్,కొండల్ యాదవ్, రమేష్ నాయక్,యాదయ్య,శ్రీపతి, శేఖర్,శ్రీను,మహేష్, కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 9వ అంతర్జాతీయ రైనోప్లాస్టీ

## ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ వర్క్‌షాప్ మరియు ఇండియన్ ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ సమ్మిట్ ప్రారంభం

### ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీలో ప్రపంచ స్థాయి నైపుణ్యాన్ని చూపే ఒక ముఖ్యమైన విద్యా కార్యక్రమం




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ హైదరాబాద్, 13 సెప్టెంబర్ 2025: బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్, ఫేషియల్ రీకన్‌స్ట్రక్టివ్ – కాస్మెటిక్ సర్జరీ ఇండియా ట్రస్ట్ తో కలిసి, 9వ అంతర్జాతీయ రైనోప్లాస్టీ – ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ వర్క్‌షాప్ మరియు ఇండియన్ ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ సమ్మిట్–2025లను నేడు హైదరాబాద్ తాజ్ డెక్కన్‌లో ప్రారంభించింది. ఈ ప్రతిష్టాత్మక రెండు రోజుల వర్క్‌షాప్‌ను క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, ఫేషియల్ ప్లాస్టిక్ – కోక్లియర్ ఇంప్లాంట్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్, హెచ్‌ఓడి – చీఫ్ కన్సల్టెంట్ – ఈఎన్టీ డాక్టర్ ఎన్. విష్ణు స్వరూప్ రెడ్డి, కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి మరియు విదేశాల నుంచి పలువురు ప్రముఖ వైద్య అధ్యాపకులు, ఇతర వైద్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ, "భారతదేశానికి ప్రపంచ స్థాయి పరిజ్ఞానం, కొత్త ఆవిష్కరణలు తీసుకురావాలనే కేర్ హాస్పిటల్స్ లక్ష్యానికి ఈ సమావేశం స్పష్టమైన ఉదాహరణ. ప్రముఖ అంతర్జాతీయ సర్జన్లు, మన వైద్యులు కలిసి పనిచేయడం ద్వారా వైద్య రంగంలో అనుభవం, పరిజ్ఞానం పెరుగుతుంది. దీంతో దేశ ఆరోగ్య సేవలు మరింత బలపడతాయి. చివరికి రోగులకు మెరుగైన చికిత్స అంది, మంచి ఫలితాలు సాధ్యమవుతాయి" అని వివరించారు. ఆ సమ్మిట్ మొదటి రోజున ప్రపంచప్రఖ్యాత నిపుణుల ప్రత్యక్ష శస్త్రచికిత్స ప్రదర్శనలు జరిగాయి. దక్షిణ కొరియాకు చెందిన ప్రొఫెసర్ యోంగ్ జు జాంగ్, తైవాన్‌కి చెందిన డాక్టర్ చువాన్-హ్సియాంగ్ కావో, యుకే నుండి డాక్టర్ ఉల్లాస్ రాఘవన్, సింగపూర్‌కి చెందిన డాక్టర్ సందీప్ ఉప్పల్, నేపాల్‌కి చెందిన ప్రొఫెసర్ నార్ మాయా థాపా వంటి ప్రముఖులు కీలక ఉపన్యాసాలు ఇచ్చారు. రైనోప్లాస్టీ, పునర్నిర్మాణ శస్త్రచికిత్స, సౌందర్య ఆవిష్కరణలలో కొత్త అభివృద్ధులపై ఇంటరాక్టివ్ ప్యానెల్ చర్చలు కూడా జరిగాయి. ఈ సెషన్‌లు ప్రతినిధులకు ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీలో తాజా అంతర్జాతీయ పద్ధతులపై అరుదైన అనుభవాన్ని అందించాయి. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ ఫేషియల్ ప్లాస్టిక్ – కోక్లియర్ ఇంప్లాంట్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్, హెచ్‌ఓడి – చీఫ్ కన్సల్టెంట్ ఈఎన్టీ, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్. విష్ణు స్వరూప్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ సమావేశం మొదటి రోజే సహకారం, పరిజ్ఞానం ఆపంచుకోవడం ఎంత శక్తివంతమో తెలియజేస్తుంది. ఈ ప్రత్యక్ష శస్త్రచికిత్స ప్రదర్శనలతో కూడిన నైపుణ్య మార్పిడి, భారతదేశ సర్జన్లు క్లినికల్ ఎక్సలెన్స్‌కి కొత్త గరిష్టాలను చేరేలా ప్రేరేపించే ప్రత్యేక వేదికగా ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిలబెడుతోంది" అన్నారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఒరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఈ ముఖ్యమైన విద్యా కార్యక్రమాన్ని నిర్వహించడం మా గర్వకారణం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు, ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా, క్లినికల్ ప్రమాణాలను మెరుగుపరచి, అంతర్జాతీయ వైద్య నైపుణ్యాన్ని భారత ఆరోగ్య సేవలకు చేరువ చేయాలనే కేర్ హాస్పిటల్స్ లక్ష్యం మరింత బలపడుతోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజ్ఞాన వేదికలను ఏర్పాటు చేస్తూ, రోగులకు ఉత్తమమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. ఈ రోజు, రేపు (సెప్టెంబర్ 14న) కొనసాగే ఈ సమ్మిట్‌లో మరిన్ని లైవ్ సర్జరీ డెమోలు, ఉన్నత స్థాయి విద్యా సెషన్‌లు జరుగనున్నాయి. దేశంలోని ముఖ ప్లాస్టిక్ సర్జన్లకు ఇది అత్యంత ముఖ్యమైన సమావేశంగా తన స్థానం మరింత బలపరుచుకుంటోంది.

# పేదలకు వరం సీఎం సహాయనిధి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### కేశంపేట మండలానికి 11.16,500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): సీఎం సహాయనిధి పేదలకు వరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కేశంపేట మండల లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎం సహాయనిధి చెక్కు లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు నివారించే దిశగా సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేస్తున్నామని వెల్లడించారు. మండలంలో 28మంది లబ్ధిదారులకు 11 లక్షల 16 వేల 500 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కలు మంజూరు చేశారు. ఆరోగ్య సమస్యలతో సతమయ్యే నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్ , మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి నాయకులు శ్రీధర్ రెడ్డి , సురేష్ రెడ్డి , నర్సింలు , రావుల పెంటయ్య , ఆమేర్ , శ్రీనాథ్ , సుందరయ్య , సుదర్శన్ , గోపాల్ ముదిరాజ్ , నరసింహారెడ్డి , గ్యార సురేష్ , లింగం యాదవ్ , పాండు , నర్సింలు , తదితరులు పాల్గొన్నారు..



# ఖమ్మం లో గోయల్ గోల్డ్ షోరూం ప్రారంభం



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతదేశంలో అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్, గోయల్ ఇప్పుడు తెలంగాణ, ఖమ్మం లో దాని 14వ స్టోర్‌ను శనివారం ప్రారంభించారు. ఖమ్మం లో అభినేత్రి మిస్ భాగ్యశ్రీ



బోర్స్ చేతుల ద్వారా ప్రారంభించబడింది. గోయల్ సిల్వర్ జ్యువెలరీ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వహిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది. ఖమ్మం స్టోర్‌ను ప్రముఖ నటీమణి మిస్ భాగ్యశ్రీ బోర్స్ ప్రారంభించారు. ఈ స్టోర్ లగ్జరీ, సంపదకు ప్రతీకగా ఉంది, మీరు ఇక్కడ పొందగల సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవం విభిన్నమైనదిగా ఉంటుంది. మొత్తం 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఈ స్టోర్ మీ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది. మీ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ గమ్యం గోయల్ సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు, అద్భుతమైన ప్రారంభ ఆఫర్లతో మీకు ఆశ్చర్యాన్ని అందిస్తుంది. రూ 1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే రూ 50,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది. రూ 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే రూ 25,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది. రూ 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే రూ 12,500 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది. గోయల్ త్వరలో కొత్త మార్కెట్లలో కూడా ప్రవేశించబోతుంది. గోయల్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి,భారతదేశంలోని అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్‌ను అనుభవించండి అని నిర్వాహకులు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగి కుటుంబ సభ్యులతో కలిసి ఆ ప్లాట్‌ను లాక్కోవడానికి కుట్ర చేసినందుకు జైలుపాలు

రాజేంద్రనగర్,సెప్టెంబర్ 13(నేటిశుభోదయ): రాజేంద్రనగర్ పోలీసులు క్రైమ్ నెంబర్ 95/2025లో ఇద్దరు కీలక నిందితులను అరెస్టు చేశారు.ఏ1నవీదుల్ హఫీజ్ (53),సూపరింటెండెంట్ (గెజిటెడ్ ఆఫీసర్), వ్యవసాయ విశ్వవిద్యాలయం, ములుగు,ఎ 2 ఉబైద్ బిన్ మొహమ్మద్ (51),రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త. రాజేంద్రనగర్ పోలీసులు,ఫిర్యాదుదారు తెలిపిన వివరాలు ప్రకారం..ఫిర్యాదుదారు మహ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ (49),నేరపూరిత నమ్మక ద్రోహం,వేషధారణ ద్వారా మోసం,సెక్షన్లు 316(2), 318(4),338 ,336(3),319(2),340(2) బిఎన్ఎస్ ఆర్/డబ్ల్యు 3(5) బిఎన్ఎస్ కింద ఫోర్జరీ.రాజేంద్రనగర్ పోలీసులు ఒక మోసపూరిత భూమిని వెలికితీశారు.బుద్వేల్ గ్రామంలోని సై.నెం.95లో 277 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం.520ని స్వాధీనం చేసుకున్న కేసు.ఈప్లాట్ మొదట దివంగత ఆయేషా సుల్తానా (10.10.2019న మరణించారు)కు చెందినది.ప్రభుత్వ ఉద్యోగి అయిన ఎ1,తన కుటుంబ సభ్యులతో కలిసి,ఆ ప్లాట్‌ను లాక్కోవడానికి కుట్ర పన్నాడని దర్యాప్తులో తేలింది.ఒక మహిళ,అసలు యజమానిగా నటించి,ఎ2కి అనుకూలంగా 28.26 లక్షలకు నకిలీ అమ్మకపు ఒప్పందం,పవర్ ఆఫ్ పటా (డాక్.నెం.10459/2023,తేదీ 27.09.2023)ను ఎటువంటి చెల్లింపు లేకుండానే అమలు చేసింది.మరో ఇద్దరు నిందితులు సాక్షులుగా వ్యవహరించారు.తదనంతరం,ఎ2 అదే మొత్తానికి ఏ1 కుటుంబ సభ్యులకు అనుకూలంగా నకిలీ సేల్ డీడ్ (డాక్.నెం.12412/2023,తేదీ 05.10.2023)ను అమలు చేశాడు.మళ్ళీ ఎటువంటి నిజమైన డబ్బు లావాదేవీ లేకుండా.తరువాత,ఎ1 కుటుంబ సభ్యులు ఆ ఆస్తిని నిందితుడు జహంగీర్ మరియు ఇతరులకు మరొక నకిలీ సేల్ డీడ్ (డాక్.నం.544/2024,తేదీ 20.01.2024) ద్వారా రెండు బ్యాంక్ చెక్కులను (నెం.693617,695922 ఒక్కొక్కటి 14.13 లక్షలు) ఉపయోగించి విక్రయించారు.వాటిని ఎప్పుడూ నగదుగా మార్చుకోలేదు.ప్రస్తుతం,ఆ ప్లాట్‌ను అనధికార ఫర్నిచర్ దుకాణం కోసం ఉపయోగిస్తున్నారు.ఎ1కూడా తన వాటాగా ఎ2కి 60,000 చెల్లించాడు.ప్రధాన నిందితులు ఇద్దరూ నేరం అంగీకరించారు. వారిని కోర్టులో హాజరుపరిచారు.రాజేంద్రనగర్‌లోని ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుచారు. దానికి14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపబడింది.ఇతర నిందితులు పరారీలో ఉన్నారు.

# చరిత్రలోనే తొలిసారి

### 15 నుంచి బంద్ – ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడి




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయకపోతే ఈ నెల 15 నుంచి కళాశాలలను నిరవధికంగా బంద్ చేయనున్నట్టు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డిని కలిసిన సమాఖ్య సభ్యులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు బంద్ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజును ఇంజినీర్స్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ రోజును బ్లాక్ డేగా ప్రకటిస్తూ ఇంజినీరింగ్, ఫార్మా, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ సహా వృత్తి విద్యా కళాశాలలు బంద్ నిర్వహిస్తాయని తెలిపారు. డిగ్రీ, పీజీ కాలేజీలు 16వ తేదీ బంద్ చేపట్టనున్నట్టు ప్రకటించాయి. రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, వాటిలో ఇప్పటికే టోకెన్లు విడుదల చేసిన రూ.1200 కోట్లు అయినా ఈనెల 30వ తేదీ నాటికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కళాశాలలు బంద్ కొనసాగిస్తే దాదాపు పది లక్షల మంది విద్యార్థులపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో ఉన్నత విద్యా మండలి, ప్రభుత్వం తక్షణం బకాయిలను విడుదల చేయాలని కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం. దీని ద్వారా పేద, వెనుకబడిన తరగతి విద్యార్థులు కళాశాల ఫీజులు చెల్లించకుండా చదువుకోవచ్చు. ప్రభుత్వం కళాశాలలకు ఫీజు చెల్లిస్తుంది. కానీ ఈ బకాయిలు రావడం లేకపోవడంతో కళాశాలలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇది మొదటి సారి జరుగుతున్న అంశం కాదు. ముఖ్యంగా కళాశాలలు బంద్ ప్రకటించడం కొత్త అవకాశం.ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి సమాఖ్య సభ్యులతో చర్చించినప్పటికీ, బకాయిలు విడుదలపై ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వం ఈ డిమాండ్‌పై త్వరగా స్పందించాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. బంద్ వల్ల విద్యార్థుల చదువు ఆలస్యం కాకుండా చూడాలని డిమాండ్. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలలు ఈ ప్రకటనకు మద్దతు తెలుపుతున్నాయి. మరిన్ని వివరాలకు ఉన్నత విద్యామండలి అధికారిక ప్రకటనలు ఎదురుచూడాలి మరి.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మండల కేంద్రంలోని మణికంఠ మెడికల్ షాప్ యజమాని పిప్పళ్ళపాండు శనివారం స్థానిక గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో చెత్త చెదారం,వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం

### పేదోడి ఇంటికి ఐదు లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం
### సన్న బియ్యం పంపిణీ దేశంలోని ప్రథమం
### అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం
### తల్లాడలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

తల్లాడ, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ పథకం అందని ఇల్లే లేదని,దేశంలో పేదోడి ఇంటికి ఐదు లక్షలు,సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు మట్టా రాగమయి





దయానంద అన్నారు.శనివారం స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే 2,402,784 రూపాయల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను,73500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్కు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలను అమలు చేస్తుందని ఆమె రాష్ట్రంలో దాదాపు 64 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని, త్వరలో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తుందని తెలిపారు.మహిళలందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ తమ ప్రభుత్వం అందిస్తుందని మహిళా మణులను కోటీశ్వరులుగా చేయాలని సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని,సోలార్ యూనిట్లు,మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాలకు అదనంగా 500 ప్రోత్సాహకం అందించామని,నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఆర్థిక లోటును ఎదుర్కొంటున్న వివాహమైన ప్రతి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందించడమే కాకుండా ఆరోగ్యం బాగోక సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా సీఎం రిఫండ్ చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు.రాబోయే కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాచర్లలో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధుల నివారణ మరియు చికిత్సపై అవగాహన సదస్సు

### మాచర్ల ఆదిత్య జూనియర్ కాలేజీ లోఐఈసీ వారి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం.

నేటిశుభోదయ మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 13:: పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలోని ఆదిత్య జూనియర్ కాలేజీ నందు రెండు నెలలపాటు జరుగుతున్న ఐఈసీ ప్రచార కార్యక్రమంలో భాగంగా, శనివారం రోజు ఆదిత్య జూనియర్ కాలేజీ నందు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది అంశాలలో భాగంగా, ఐదవ అంశమైన "హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణలో లైంగిక వ్యాధుల (యస్టిఐ) నివారణ మరియు చికిత్స" పై విస్తృతంగా చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ వ్యాప్తి మార్గాలు, వ్యాపించని మార్గాలు వివరించి, సమాజంలో ఉన్న అపోహలను తొలగించారు. చేతులు కలపడం, భోజనం పంచుకోవడం, దోమలు కాటు వంటివాటితో హెచ్ఐవీ వ్యాప్తి చెందదని స్పష్టతనిచ్చారు. యస్టిఐ ప్రివెన్షన్ మరియు ట్రీట్మెంట్ లో భాగంగా ముఖ్యాంశాలు,లైంగిక వ్యాధులు (ఎస్టిఐ లు) చికిత్స చేయనట్లయితే హెచ్ఐవీ వ్యాప్తి ప్రమాదం ఎక్కువ అవుతుంది. ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం. ఎస్టిఐ లు పూర్తి స్థాయిలో చికిత్స చేయదగినవే, కానీ డాక్టర్ సూచించిన కోర్సు పూర్తిగా తీసుకోవాలి. ప్రభుత్వం ఉచితంగా ఎస్టిఐ మరియు హెచ్ఐవి పరీక్షలు, చికిత్స అందిస్తోంది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన పెంచి,



సమాజంలో ఉన్న అపహాస్యం, భయం తగ్గించడం ద్వారా మరింత మంది ముందుకు రావడం సాధ్యం అని తెలిపారు. హెచ్ఐవీ నివారణకు సూచించిన ముఖ్యమైన చర్యలు సురక్షిత లైంగిక ప్రవర్తన పాటించడం మరియు కండోమ్ వినియోగం. పరిశీలించిన రక్తం మరియు రక్త ఉత్పత్తులను మాత్రమే వాడడం. శుభ్రమైన లేదా క్రొత్త సూదులతోనే ఇంజెక్షన్లు తీసుకోవడం.గర్భిణీ స్త్రీలు వైద్యుల సూచనల మేరకు హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవడం.ఈ కార్యక్రమంలో రీడ్స్ స్వచ్ఛంద సంస్థ, అవుట్‌రీచ్ వర్కర్లు మౌలాబి, పీర్ ఎడ్యూకెటర్ మస్తాన్ బి, ఆశా వర్కర్స్, పాల్గొన్నారు. ఆదిత్య జూనియర్ కాలేజీ ఛైర్మన్ వెంకట్రామయ్య, డైరెక్టర్ సీతయ్య, నారాయణ, ప్రిన్సిపాల్ అశోక్ కాలేజీ సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని తెలియజేశారు.

## మెగా డీఎస్సీలో ఎన్నికైన అభ్యర్థులకు అభినందన కార్యక్రమం

### నారా చంద్రబాబు నాయుడు వంటి నాయకుడు దొరకడం రాష్ట్రం అదృష్టం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, నేటి శుభోదయ ::: చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శిక్షణ తీసుకుని, ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణులైన 36 మంది అభ్యర్థులకు అభినందన కార్యక్రమం ఏలూరు సీఆర్ రెడ్డి డిగ్రీ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ చింతమనేని ఏర్పాటు చేసిన ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది నిరుద్యోగులు శిక్షణ తీసుకుని తమ కలలు నెరవేర్చుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా 36 మంది యువతీ యువకులు టీచర్లుగా ఎంపికవటం చాలా గొప్ప విషయమన్నారు ఎంపీ. ఇటువంటి గొప్ప కార్యక్రమం చేస్తున్న ప్రభాకర్ కి అభినందనలు తెలియ చేస్తున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ అన్న మాట నిలబెట్టుకుంటూ మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. నిరంతరం రాష్ట్ర ప్రజల గురించి, భవిష్యత్ తరాల గురించి ఆలోచించే చంద్రబాబు నాయుడు వంటి నాయకుడిని, ఇటువంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. మరో 20 ఏళ్ళు టీడీపీ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటే రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా మారుతుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా ఎస్పీ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు మెగా డిఎస్సీ అభ్యర్థులు ప్రజలు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

### హైదరాబాదులో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్



ముత్తారం,నేటి శుభోదయ-13: ముత్తారం మండల కేంద్రంలోని మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలని జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పోటీ యుగంలో ఫోటోగ్రఫీ రంగంలో నూతన సాంకేతికతలను తెలుసుకోవడానికి ఈ ఎక్స్‌పో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లంతా ఈ ట్రేడ్ ఎక్స్‌పోలో పాల్గొని అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, ముత్తారం మండల వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమ వీరస్వామి, మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్,మండల కోశాధికారి సముద్రాల రాజేందర్,గుట్ల తిరుపతి,సముద్రాల శంకర్, రాజు, క్రాంతి,ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడే మణికొండ ప్రభుత్వ పాఠశాలలోఉచిత వైద్య శిబిరం

### మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు



రాజేంద్ర నగర్,సెప్టెంబర్13 (నేటి శుభోదయ): విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీధర్ క్లినిక్ సమన్వయంతో మణికొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 14 సెప్టెంబర్ ఉదయం 9 నుండి మధ్యాన్నం 1వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న సందర్భముగా డాక్టర్ ల సలహా మేరకు వీలైనన్ని ఉచిత మందులు ఇవ్వడానికి మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజా సంక్షేమ కార్యక్రమానికి మిమ్ములను సకుటుంబ సపరివారముగా, సాదరముగా సగౌరవముగా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. కావున మీకు అనుకూలమైన సమయానికి నేరుగా పాఠశాల ప్రాంగణంలోకి రావలసినదిగా ఆయన కోరారు.అవసర నిమిత్తం సంబంధిత డాక్టరుల సేవలను,ఉచిత మందులను వినియోగించు కోగలరనీ వినమ్ర పూర్వక వినతి విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందే లక్ష్మణ్ రావు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర డిజిపి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు మల్లోజుల కిషన్ జీ భార్య సుజాత






హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్ కౌంటర్ లో మరణించిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్ జీ భార్య సుజాతక్క అలియాస్ మైనక్క అలియాస్ పోతుల కల్పన తెలంగాణా డీజీపీ ముందు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్క ప్రస్తుతం మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలిగా పని చేస్తున్నారు. పోలీసు రికార్డుల్లో మోస్ట్ వాంటెడ్ నక్సల్ నేతగా ఉన్న సుజాతక్క స్వస్థలం గద్వాల. లాల్ గఢ్ ఉద్యమ నేత, పశ్చిమ బెంగాల్ ఎన్ కౌంటర్ లో మరణించిన మల్లోజుల కోటేశ్వర్ రావు అలియాస్ కిషన్ జీని సుజాతక్క 1984లో పెళ్లి చేసుకున్నారు. తొలుత రాడికల్ విద్యార్థి సంఘంలో పనిచేసిన సుజాతక్క ఛత్తీస్ గఢ్ లోని కొన్ని జిల్లాల్లో మావోయిస్టులు సమాంతర పాలన సాగించిన జనథన్ సర్కార్ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దాదాపు 106 కేసుల్లో నిందితురాలైన సుజాతక్క లొంగుబాటు గురించి వివరాలు వెల్లడించిన తెలంగాణా డీజీపీ .

## తిరుమల అన్నసత్రంలో భోజనం చేసిన కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్



తిరుమల, నేటి శుభోదయ ::: భారతదేశంలో 160 కోట్ల జనాభా ఉన్న ఇంత పెద్ద దేశానికి ఆర్థిక మంత్రి అయిన నిర్మల సీతారామన్ శనివారం తిరుమల వెంగమాంబ అన్న సత్రం లో ఒక సాధారణ మహిళ గా కూచుని భోజనం చేసింది. కేంద్ర మంత్రి అయిన కూడా ఎంత సింపుల్ గా ఉంది. రాజకీయాలు చూడని వారూ అవగాహనా లేని వారూ చుస్తే ఈమె కూడా ఎవరో తిరుమల వచ్చి దర్శనం చేసుకుని ఇక్కడ తింటుంది అనుకుంటారు. ఈ సంఘటన సోషల్ మీడియా లో బాగా పబ్లిసిటీ పొందుతున్నారు.

## సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజున బిజెపి సేవాపక్ష ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి.



రాజేంద్రనగర్,సెప్టెంబర్13(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ లోని మణికొండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కేంద్రా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బిజెపి సేవాపక్ష ఉత్సవాలు (కార్యశాల).సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజున సందర్భంగా సేవ పక్వాడ్



కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ..సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా కోరడం జరిగిందన్నారు.మున్సిపాలిటీలో రక్తదాన శిబిరం లేదంటే వివిధ సేవా కార్యక్రమాలు.18న చిత్రలేఖన పోటీలు 25వ తారీఖున దిన దయాల్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం 27వ తారీఖున దివ్యాంగులకు సన్మానం చేయడం 28వ తారీఖున విశిష్ట సేవలు చేసిన వారిని సన్మానించడం అక్టోబర్ 2న గాంధీ జయంతి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి అలాగే ఖాది వస్త్రాలు కొన వలసిందిగా.వివిధ కార్యక్రమాలు చేయవలసింది పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి సి బీరప్ప కన్వీనర్,కో కన్వీనర్ కందుల శ్రీనివాస్ రెడ్డి,ఓర్స్,ఇన్చార్జిల్గా నియమించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ కొప్పు భాష.అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్,మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి,మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు బి రవి కాంత్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ నెంబర్ జే సిద్ధప్ప,జై లక్ష్మీ,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ,మున్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ జి వినోద్,సి బీరప్ప,సిహెచ్ ఇందిరా,సంగీత,స్రవంతి, సరస్వతి,ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బి శివ,ఈ నర్సింగ్ రావు,బీ శివ కుమార్,డి రాజేష్,కే శ్రీనివాసరెడ్డి,శంకర్ సింగ్,ఆనంద్ రావు,ఓర్సు మధు,ఎం గణేష్,కోశాధికారి యాలాల యాదయ్య,దిలీప్ కక్కడ్,బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యశాల నిర్మాణ పనులు పరిశీలించిన :ఎమ్మెల్యే



నేటి శుభోదయ మాచర్ల ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 13: మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక వైద్యశాలను సందర్శించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతపై అధికారులతో, కాంట్రాక్టర్లతో చర్చించారు. వైద్యశాలను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి



రాజేంద్ర నగర్,సెప్టెంబర్13 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆవిర్భించిన 12ఏళ్ల తర్వాత ఫోటోగ్రాఫర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో మొదటి విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ తెలిపారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు హుసేన్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తమ సమస్యలను పరిష్కరించేందుకు కోరడం జరిగిందని సూచించారు.అంతేకాకుండా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కెమెరాల పైన విధిస్తున్న 18శాతం జిఎస్టి వలన ఫోటోగ్రాఫర్స్ పై స్థోమతకు మించిన భారం పడుతుందని,అది రీయింబర్స్మెంట్ రూపంలో తిరిగి ఇప్పించాలని కోరడం జరిగిందన్నారు.ఫోటోగ్రాఫర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని హైదరాబాద్ పట్టణంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో ఫోటో భవనాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కోరడం జరిగిందన్నారు.అర్హులైన ఫోటోగ్రాఫర్స్ కు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.అనంతరం హైదరాబాద్ లో నిర్వహిస్తున్ ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి,అధ్యక్షులు ఎస్ కే.హుసేన్,కోశాధికారి మాధవరెడ్డి రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జంగారెడ్డి,ఎఫ్ పీవిఎ వైస్ ప్రెసిడెంట్ వీరేశ్,రాష్ట్ర ఐ,పిఆర్ఓ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ - ఉత్తమ సేవకే మంచి గుర్తింపు





మంథని, సెప్టెంబర్-13, నేటిశుభోదయ : విద్యార్థులకు మంచి విద్యాబోధన అందిస్తూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడంలో సేవలు అందించే వారికే మంచి గుర్తింపు లభిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న మంథనికి చెందిన గీట్ల భరత్‌రెడ్డిని శనివారం మంథనిలోని ఆయన నివాసంలో కలిసి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మంథనికే గర్వకారణమన్నారు. అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

## ఇబ్రహీంపట్నం న్యాయస్థానంలో జాతీయ మేఘ లోక్ అదాలత్

### సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 13: ఇబ్రహీంపట్నం కోర్టులో జాతీయ మేఘ లోక్ అదాలత్ పురస్కరించుకొని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి మాట్లాడుతూ క్షణిక ఆవేశానికి లోనై తగాదాలు చేసి కోర్టుకు వచ్చి సమయం వృధా చేసుకోవద్దని, ఆర్థికంగా ఇబ్బంది పడవద్దని, అదేవిధంగా ఆరోగ్యం పాడు చేసుకోవద్దని తెలియజేశారు,అదేవిధంగా ఈ జాతీయ మేఘ లోక్ అదాలత్ పురస్కరించుకొని చిన్నచిన్న తగాదాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొని ఇరువు పార్టీలు కూర్చొని మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించుకొని క తెలియజేయడం జరిగింది. ఈ మేఘ లోకదాల కార్యక్రమంలో మొత్తం 1112 సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కరించబడినవని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రిట లాల్చందు,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ యశ్వంత్ సింగ్,అదన జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేష్, లీగల్ హెడ్ కౌన్సిల్స్ కె అరుణ్ కుమార్,టి మహేష్ , ఏసిపి రాజు, యాచారం సీఐ , ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, మంచాల ఫార్మసిటీ సిఐ కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ 26గేట్లు ఎత్తివేత



నేటి శుభోదయ ఆర్ సి ఇంచార్జి సెప్టెంబర్ 13: ఎగువ శ్రీశైలం నుంచి వరద ఉధృతి పెరగడంతో నాగార్జున సాగర్ డ్యామ్ అధికారులు శనివారం ప్రాజెక్ట్ 26 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఇన్ ఫ్లో 2, 59, 610 క్యూసెక్కులు ఉండగా అదేస్థాయిలో అవుట్ ఫ్లో ఉంది. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. గోదావరిపై ఉన్న %ూ=ూా%కి 1.30 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా 22 గేట్లు తెరిచి నీటిని వదులుతున్నారు.

## నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత

### పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత నందిస్తున్న పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలను వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి పి కోటేశ్వరరావు, కూసుమంచి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు ప్రశంసించారు. శనివారం కృషిభవన్ లో జరిగిన కార్యక్రమంలో కేరళ సెంట్రల్ యూనివర్సిటీ లో చదువుతున్న వైరా కు చెందిన నిరుపేద విద్యార్ధి బసవోజు మనోజ్ కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా సమకూర్చిన ఇరవై వేల రూపాయల చెక్కు (రూ 20,000/-)ను కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు అందజేశారు. ఖమ్మం వైఎస్ ఆర్ కాలనీకి చెందిన నిరుపేద విద్యార్థి తాటికొండ సోమశేఖర్ కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా సమకూర్చిన ఇరవై వేల రూపాయల (రూ 20,000/-)చెక్కు ను వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి పుట్టగుంట కోటేశ్వరరావు అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ విద్యలో మంచి ఫలితాలు సాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రస్ట్ ఛైర్మన్ పరిశపుల్లయ్య, సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఎస్టిపిఏటి కోశాధికారి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వరరావు, సీనియర్ పెన్షనర్లుసత్యనారాయణరావు, సుబ్బారావు, నారాయణరావు, పుల్లయ్య, నాగేశ్వరావు, మురళీకృష్ణ, మధుబాబు, ఉమాసుందరి తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండలం సిఐటియు కార్మికుల సంఘం నూతన కమిటీ నియామకం



రాజేంద్రనగర్ సెప్టెంబర్ 13 నేటి శుభోదయ): సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మండల మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని రెండవసారి మండల మహాసభ జరిగిందన్నారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ..కార్మికుల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు వెంటనే చెల్లించాలని అలాగే గుడ్ల బిల్లులు పెంచిన వేతనం కనీస వేతనం 18000 ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారుఈ సమావేశం అనంతరం రెండవసారి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.గౌరవ అధ్యక్షులు నీరటి మల్లేష్,రెండవసారి ఎన్నికైన అధ్యక్షులు డబ్బి కార్ గణేష్, ఉపాధ్యక్షులు సుధాకర్,సరిత, జనరల్ సెక్రెటరీ లావణ్య,సహాయ కార్యదర్శి సావిత్రి,కమలమ్మ రాజేష్,రవీందర్,రామలక్ష్మి, కోశాధికారి లక్ష్మీదేవి,కమిటీ సభ్యులు మల్లమ్మ,పెద్ద గోల్కొండ కల్పన,శాతం రాయి నర్సింగ్ రావు,ఎయిర్పోర్ట్ కాలనీ లావణ్య,తొండపల్లి శివరాణి,చిన్న గోల్కొండ యాదమ్మ,తొండుపల్లి రజిత,బోటి గూడ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## సూరత్ లో డాక్టర్ పరికిపండ్ల అశోక్ కు ఘన సన్మానం

### ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు జనరల్ బోగీలు సాధించిన ఘనతకు ప్రశంసలు



మహబూబాబాద్, నేటి శుభోదయ ::: ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు జనరల్ బోగీల డిమాండ్ తో దేశవ్యాప్త ప్రధానమంత్రి కి కోటి ఉత్తరాల ఉద్యమాన్ని చేపట్టి, 12 రాష్ట్రాలు ప్రత్యక్షంగా తిరిగి ప్రజలను చైతన్యవంతం చేసి, 40 లక్షల ఉత్తరాలను రాయించి, ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు భోగీలుసాధించిన ఉద్యమకారుడు, సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను గుజరాత్ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సూరత్ లోని లింభాయత్



ప్రాంతంలోని మార్కండేశ్వర మహాదేవ్ మందిరంలో పద్మశాలి కుల బాంధవులు శనివారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిత్య సమాజ సేవకుడు డాక్టర్ అశోక్ రైల్వే బోగిలను సాధించడమే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాలలో గత 20 సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణ పై ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడడం గొప్ప కార్యమని, అంతేకాకుండా కరోనా మహమ్మారి విజృంభించిన



సందర్భంలో తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలు బైక్ యాత్ర చేస్తూ 189 రోజులపాటు, 18,600 కిలోమీటర్లు గ్రామ గ్రామాన తిరుగుతూ సుమారు ఎనిమిది లక్షల మందికి ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేయడం పద్మశాలి బిడ్డగా సూరత్ ప్రజలు గర్విస్తున్నారని తెలిపారు. గుజరాత్ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు గోనే సోమయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం జనరల్ బాడీ మెంబర్లు, సూరత్ మార్కండేయ జనరల్ సమాజ ఉప కమిటీలు, బ్రాంచ్ సమాజాల ప్రతినిధులు దాసరి శ్రీనివాస్, గోనె రమేష్, రాపోలు బుచ్చి రాములు, ఎలిగేటి నగేష్, మచ్చ వీరన్న, తుమ్మ రమేష్, జక్కాని నరసయ్య, దుస్స ఉపేందర్, చలమల నరేందర్, దుస్సా ఉపేందర్, గౌరీ యతి రాజయ్య, తోట బుచ్చయ్య, ఆడెపు హరిప్రసాద్ లతోపాటు, అహ్మదాబాద్ నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన సీనియర్ బిజెపి నాయకులు కొండ ఆర్తి రాజేష్ లు పాల్గొని డాక్టర్ అశోక్ సేవలను కొనియాడారు.

## సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుడికి పంపిణీ

### శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్.



రాజేంద్రనగర్,సెప్టెంబర్ 13(నేటిశుభోదయ): అనుకోని ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చేరిన బాధితుడికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్ తెలిపారు.అనంతరం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మార్గదర్శకత్వంలో సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్ అందజేశారు.

## ఏమిచ్చి మీ అభిమానానికి వెలకట్టను: ఎమ్మెల్యే జూలకంటి.



నేటి శుభోదయ ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 13: స్వచ్ఛమైన పసి హృదయాల లోతుల నుంచి



బ్రహ్మారెడ్డి అని వచ్చే పిలుపునకు ఏమిచ్చి వెలకట్టను అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని 31వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థులు చూపిన అభిమానానికి ఎమ్మెల్యే ముగ్ధుడైన ఆయన.. చిన్నారుల నోటి నుంచి పేరు పెట్టి పిలిపించుకునే అదృష్టం ఏ ఎమ్మెల్యేకు దక్కని అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల బస్సు యాత్ర

### యాచారం మండల టి యు ఎఫ్ మండల అధ్యక్షులు పోలేపల్లి కిషన్.

### ఉద్యమకారుల కోసం ఇచ్చిన హామీలు అమలు చేయాలి.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 13: యాచారం మండల కేంద్రంలో సాగర్ రహదారి వెంట ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద డిమాండ్స్ ను తెలియజేస్తూ టి యు ఎఫ్ యాచారం మండల అధ్యక్షులు పోలేపల్లి కిషన్ మాట్లాడుతూ, ఉద్యమకారులకు ఇచ్చినటు వంటి రాష్ట్ర ప్రభుత్వము 6 గ్యారంటీలలో ఉద్యమకారుల ఇచ్చిన.250.గజాల ఇంటి స్థలాన్ని ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డికి తెలిసే విధంగా 584 మండలాలలో బస్సుయాత్ర చేపట్టడం జరిగినది. ఇందులో భాగంగా ఈరోజు ఎల్బీనగర్ నుండి ప్రారంభం చేయడం జరిగినది అదేవిధంగా ఇబ్రహీంపట్నం మండల్ మంచాల యాచారం మండలం టీ.యు ఎఫ్.అధ్యక్షులు పోలపల్లి కిషన్ ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాసు,విష్ణు. నరేందర్.శ్యామల.బోసుపల్లి వీరేశం,శ్యామల.శ్యామ్.నక్క జంగయ్య గౌడ్ ,కందుకూరి జంగయ్య. కారింగ శంకర్. గండికోట పాండు,బైరెడ్డి,యాదయ్య,ఇటి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




## సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అందరు వ్యవహరించాలి

### గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్

మంథని/ గోదావరిఖని,సెప్టెంబర్ -13 (నేటి శుభోదయ) : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్, 2ఎ మోరి, ఆర్సిఓ క్లబ్ ప్రాంతలలో 80 మంది సిబ్బంది తో 08 టీమ్ లను ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించి , ఇండ్లలో సోదాలు చేసి అనుమానాస్పద వ్యక్తులను చెక్ చేయడం జరిగింది. సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించడం. అదేవిదంగా ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేయడం జరిగింది.అనంతరం అక్కడి స్థానికులతో ఏసీపీ , సీఐ మాట్లాడి ఆ ప్రాంతం లో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి గోదావరిఖని ఏసీపీ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ... ఇతర రాష్టాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది మీమీ ప్రాంతం లో నివాసం ఉంటున్నారు. కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలి అన్నారు. కొంతమంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి, మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం కలదు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు



గంజాయి అమ్మే వారిపై, సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీ లో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మీమీ కుటుంబం లో ఉన్న పిల్లల పై తల్లితండ్రులు, పెద్దలు దృష్టి సారించాలని వారి యొక్క ప్రవర్తన, స్నేహాలు, కదలికలు వారు ఫోన్ లలో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్నారా గమనించాలని, వారి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి. తమ తమ వాహనాలకు అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలి. ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేక లేకుండా డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్ చేయడం చేస్తు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. వారి వలన ప్రమాదం జరిగి ఎవరికైనా ఇబ్బంది కలిగితే బైక్ యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా వివరిస్తూ మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అని ఏసీపీ



అన్నారు.కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష,టిజిఎస్ పి ఎస్ఐ లు నవీన్, రాజేష్,వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టిజిఎస్ పి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రామిక పీడిత జన స్వరం "సురవరం"

## సుధాకర్రెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు : కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని ఉద్యమ గొంతుక మూగబోయింది. సంస్మరణ సభలో వక్తలు సుధాకర్ రెడ్డికి ఘన నివాళి



ఖమ్మం, నేటి శుభోదయ ::: 60 సంవత్సరాల ప్రజా జీవితంలో సురవరం సుధాకర్ రెడ్డి శ్రామిక, పీడిత జన గొంతుకగా పనిచేశారని ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజ ల కోసం తుదిశ్వాస వరకు పోరాడిన



ఒక నికార్సయిన కమ్యూనిస్టుగా సుధాకర్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ శనివారం స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగింది. సభకు ముందు సురవరం చిత్ర పటానికి వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అభ్యుదయ వాదులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమ గొంతుకగా సుధాకర్ రెడ్డి పనిచేశారని ఆయన మరణం యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి, పేద ప్రజలకు తీరని లోటన్నారు. ప్రజల కోసమే జీవించిన ఆయన ఎందరికో ఆదర్శమని ఆయన జీవితం ఓ చరిత్ర అయితే ఆయన మరణం ఒక చారిత్రిక ఘట్టమని ఆయన తెలిపారు. జననం, మరణం సహజమే అయినా జీవించి ఉన్న కాలంలో ఎవరి పక్షాన పని చేశాం ఎవరి కోసం పనిచేశామన్నది ప్రధానమని ప్రజల కోసం సామాజిక చైతన్యం కోసం పని చేసి మరణించిన వారు ప్రజల హృదయాలలో జీవించి ఉంటారన్నారు. మతానికి, సైన్సు ప్రాంతీయ బేధం లేనట్లే కమ్యూనిజానికి ప్రాంతీయత లేదన్నారు. కమ్యూనిజం ఒక చారిత్రిక అవసరమైందని విడిపోయి బలహీనపడిన మళ్లీ ఐక్యతతో బలపడతామని కూనంనేని పిలుపునిచ్చారు.









సంఘటిత, అసంఘటిత రంగాల్లోనూ లక్ష లాది మంది కమ్యూనిస్టు అభిమానులు ఉన్నారని అలాగే సమాజంలో అట్టడుగు వర్గాల్లో సైతం కమ్యూనిస్టుల పట్ల ఆదరణ తగ్గలేదని ఆయన తెలిపారు. వీరందరిని ఏకతాటిపైకి తెచ్చి కార్యోన్ముఖులను చేయడమే సుధాకర్ రెడ్డి లాంటి అమరులకు మనమిచ్చే నివాళి అన్నారు. చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, "సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి వారు నిబద్ధతకు, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని వారు చూపిన బాట ఆదర్శనీయమన్నారు. వంద సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ ఘట్టాన్ని నేటి తరానికి వివరిస్తూ భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణాల కోసం డిసెంబర్ 26న ఖమ్మంలో శత వసంత ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు కూనంనేని తెలిపారు. లక్షలాది మందితో ఖమ్మం నగరం ఎరుపెక్కనుందని మరో చారిత్రిక ఘట్టానికి ఖమ్మం వేదిక కానుందని కూనంనేని తెలిపారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లాంటి మతశక్తులు చరిత్రహీనులు తమ ఫాసిస్టు విధానాలతో ప్రజలను వంచిస్తున్నారని ఆరోపించారు. గాంధీని, గాడ్సేను కొలుస్తారని ఆర్ఎస్ఎస్ను నిషేధించిన వల్లభాయి పటేల్ను అలాగే గోవాల్కర్ను కొలుస్తారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయమైంది కాబట్టే బిజెపి కమ్యూనిస్టులను తమ శత్రువులుగా చూస్తుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు : సిపిఎం నేత సుదర్శన్ సురవరం సుధాకర్రెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి తనదైన శైలిలో పోరాటాలను నడిపిన సురవరం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్రెడ్డి 40 దేశాల్లో పర్యటించి కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి కృషి చేశారన్నారు. విద్యుత్ పోరాటంలో సురవరం, బివి రాఘవులు లాంటి వారు ముందుండి ఒక చారిత్రిక ఉద్యమాన్ని నడిపించారని సుదర్శన్ తెలిపారు. సుధాకర్ రెడ్డి లాంటి వ్యక్తులు చట్ట సభలలో ఉండి పలు చట్టాలను తీసుకు రావడానికి కారణమయ్యారని ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టాల వెనక కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది మరుపురానిదన్నారు. సభలో గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సిసిఐ బాధ్యులు, ప్రముఖ వైద్యులు రవీంద్రనాథ్, సిపిఐ (ఎంఎల్) మాసలైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సిపిఎం జిల్లా కార్యదర్శినున్నా నాగేశ్వరరావు,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ -మహ్మద్ మౌలానా, టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ, టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తదితరులు ప్రసంగించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు స్పర్శ భాస్కర్, సిసిఐ బాధ్యులు రవిమారుత్, బిఎల్ నాయకులు పోట్ల మాధవరావు, ప్రముఖ వైద్యులు వై. ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు వడ్డె నారాయణరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు.

## అవయవాలు దానం చేసిన రాజేష్ కుటుంబాన్ని అభినందించిన

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ): డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన బుర్ర రాజేష్ గౌడ్ మరణించిన అనంతరం అవయవాలు మరొకరికి దానం చేసినా వారి కుటుంబాన్ని అభినందించారు. ముందుగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి రాజేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఒక మనిషి చనిపోయిన తర్వాత అవయవాలు దానం చేయడానికి వారి కుటుంబం ముందుకు రావడం ఎంతో కష్టంగా ఉన్న,ఈ రోజుల్లో రాజేష్ భార్య,తల్లిదండ్రులు వేరే వారి ప్రాణాలను కాపాడాలని అవయవాలు దానం చేయడానికి అంగీకరించినందుకు అభినందనీయమని అన్నారు.శనివారం రోజున బుర్ర రాజేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి అండగా ఉంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సంస్కరణ సభలో మాట్లాడుతూ ఈ రోజుల్లో చాలామంది బ్రెయిన్ డెడ్ వల్ల చనిపోతున్నారని,వారి కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేయడానికి అంగీకరిస్తే,అతని వల్ల మరొక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని అన్నారు.కండ్లు,కాలేయం,కిడ్నీలు,గుండె వంటి అవయవాలను దానం చేసి ఇతరులను కాపాడగలరు అని అన్నారు.ఎన్నో సంస్థలు అవయవ దానాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్,సీనియర్ నాయకులు వాసు బాబు,ధర్మ గౌడ్,శ్యామ్ సన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### విద్యా సంస్థలు మూసి వేస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదా!

### స్కూలర్షిప్, ఫిజురియంబెస్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.

### స్థానిక సంస్థల ఎన్నికలలో విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తాం

### – ఏఐఎస్ఎఫ్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్.




షాద్నగర్,సెప్టెంబర్13(నేటిశుభోదయ): విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం. అందాల పోటీలకు ఉన్న నిధులు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంటుకు లేవా!అని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.దాదపు 8.300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూసివేస్తున్నారని అయినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కళాశాలలకు వెళ్తే ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల ఇవ్వడం లేదని అన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థుల సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.

## రూరల్ ఎమ్మెల్యేను కలిసిన మోపాల్ మండల మోటాటి రెడ్డి సంఘ సభ్యులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 13(నేటి శుభోదయ): కంఠేశ్వర్ బైపాస్ లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మోపాల్ మండల మోటటి రెడ్డి సంఘ సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.మోపాల్ మండల మోటాటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిశారు.వారి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించడంతో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందించి,అన్ని విధాల అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోపాల్ మండల మొటాటిరెడ్డి సంఘం అధ్యక్షులు గుడి ప్రవీణ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి,కోశాధికారి రవీందర్ రెడ్డి, సంఘ సభ్యులు ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 2,651కేసుల పరిష్కారం

### న్యాయమూర్తి రాధిక.




రాజేంద్రనగర్,సెప్టెంబర్ 13(నేటిశుభోదయ): రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి రాధిక తెలిపారు.శనివారం రాజేంద్రనగర్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం 2,651 కేసులను పరిష్కరించారు.ఇందులో రాజీపడిన కేసులు 193,అడ్మిషన్ కేసులు 414,డంకన్ డ్రైవ్ కేసులు 1740,విద్యుత్ చౌర్యం కేసులు 173,ఇ-పెట్టి కేసులు 131 లను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ,13వ అదనపు న్యాయమూర్తి నిష్క పాత్రుడు,అదనపు న్యాయమూర్తులు నరేష్,రత్నకుమారి,స్పెషల్ కోర్టు న్యాయమూర్తి శోభ,ఏపీపీ ప్రవీణ్ నాయక్,సంగీత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి,కార్యదర్శి బందయ్య,లోక్అదాలత్ సభ్యులు వెంకట్ రెడ్డి,సుదర్శన్,ప్రవీణ్ కుమార్,శ్రీ ధర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,సుజాత,వరప్రసాద్,శ్రీనివాసులు,ఙనేశ్వర్ చారి,తలారి శ్రీ శైలం,కోర్టు సిబ్బంది సత్యనారాయణ, రవీందర్, వెంకటరంగారెడ్డి,నరేష్ గౌడ్,సంబంధిత ఠాణాల ఎస్ హెచ్ ఓలు,సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సాధన డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం

మంథని/ధర్మారం, సెప్టెంబర్-13,నేటిశుభోదయ: మండల కేంద్రంలోని సాధన డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని విద్యార్థులు చుట్టుప్రక్కల గల మండలాల, గ్రామాల విద్యార్థులు ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎంబడి తిరుపతి ఒక ప్రకటన లో తెలిపారు.

## నిరుపేదలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా

### జనసేన మండల వైస్ ప్రెసిడెంట్ తలపంటి బుజ్జి




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు/ శంఖవరం, సెప్టెంబర్ 13, (నేటి శుభోదయ) : నిత్యం గ్రామ ప్రజల్లో ఉంటూ, పార్టీ కార్యకర్తలుకు, నిరుపేదలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానని భరోసా కల్పించడంలో శంఖవరం మండలం జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ తలపంటి బుజ్జి ఒక్కరు. సందర్భంగా మండలంలోని నెల్లిపూడి గ్రామానికి చెందిన తలపంటి బుజ్జి తన గ్రామంలో నిరుపేదలకు కష్టకాలంలో సహాయ సహకారాలు అందిస్తుంటారు. అదే గ్రామానికి చెందిన తిరగట నూకరాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బుజ్జి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి 50 కేజీల రైస్, నిత్యవసర సరుకులు, తన వంతు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు . నెల్లిపూడి గ్రామంలో బుజ్జి అందిస్తున్న సేవలను గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోరాడ జాను, తలపంటి వీరబాబు, వెంకట్, నొక్కే వీరబాబు, కుక్క గోవిందు, పీర్ల నాని, జనసేన వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా కొనసాగిన కోరుకొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి పవిత్రోత్సవాలు విజయవంతం..

### ముగింపు ఉత్సవాల పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న 'జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్'., స్థానిక ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి



కోరుకొండ: నేటి శుభోదయ ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోరుకొండలో లోకకల్యాణార్థం స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారికి పవిత్రోత్సవములు ఈ నెల 10 నుండి ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ద్రవిడ ప్రబంధన, వేద పారాయణ, శ్రీ వైఖానస ఆగమపండితులు శ్రీమాన్ శ్రీ పాణింగిపల్లి సత్యపవన్ కుమారాచార్యులు వారి బ్రహ్మత్వములో, శ్రీ స్వామి వారి వంశపారంపర్య అర్చకస్వాములు శ్రీ పెదపాటి, శ్రీ పెద్దింటి, శ్రీ పెరవలి వారి స్వీయ పర్యవేక్షణలో, అనువంశిక ధర్మకర్త శ్రీమాన్ శ్రీ పరాశర రంగరాజ భట్టర్ వారు మరియు కార్యనిర్వాహణాధికారి వీర్ల సుబ్బారావు నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం ముగింపు ఉత్సవంలో భాగంగా ఉదయం నుండి విష్వక్సేనారాధన, పుణ్యా హవాచనము,పవిత్రవిసర్జన,పుర్ణాహుతి, సప్తదశ కల శప్రోక్షణ, శాంతి కళ్యాణము, పవిత్రమాలాప్రసాద వితరణ, విశేష నివేదన, నీరాజనమన్త్రపుష్ప తీర్థప్రసాదగోష్ఠి, వేదాశీర్వచనము, యజ్ఞశాల దేవతా ఉద్వాసన, మంగళాశాసనములు అత్యంత వైభవంగా నిర్వహించారు.. ఈ వేడుకలకు 'జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి' స్వామి వారి సేవలో పాల్గొని పూర్ణాహుతితో గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి హోమ గుండంలో పూర్ణాహుతి మరియు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాన అర్చకులు వివిధ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు నల్లమిల్లి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కటకం చలం, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.





## నిరుపేదలకు అండగా ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ రాజు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ): నిరుపేదలకు అండగా ఉండేందుకు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించడం జరిగిందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, ట్రస్ట్ అధినేత ముదునూరి మురళి రాజు అన్నారు.మండలంలోధర్మవరం గ్రామంలో శనివారం మురళి రాజు పర్యటించారు. పలు కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి వారి బాగోగులు తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన ఆకుల వీరబాబు ఇటీవల అనారోగ్యంకు గురై కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. వీరబాబు నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న మురళి రాజు తమ ట్రస్ట్ నుంచి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆదుకునేందుకే ట్రస్ట్ స్థాపించడం జరిగిందని దానిలో భాగంగానే కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సాయం అందించడం జరుగుతుందని మురళి రాజు తెలిపారు. ఈ సందర్భంలో ఆయన వెంట జువ్వల సుజాత బాబులు, నానిపల్లి చంటి, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, తూపాటి బాబ్జి , దొడ్డిపట్ల కృష్ణ , జువ్వల దొరబాబు, దాడి పుత్రయ్య, నాగులపల్లి ఏసు, పోకనాటి వెంకటేశ్వరరావు , నల్ల వెంకటేష్ , రాఘవ, తిమ్మిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ వాదాన్ని తన నరనరాల్లో జీవించుకున్న వ్యక్తి బంగారు సాయిలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ): శనివారం నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కేశ్పల్లి రవి అధ్యక్షతన బంగారు సాయిలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు.పువ్వు పుట్టగానే పరిమలిస్తుంది అన్నట్లుగా విద్యార్థి దశ నుండి పోరాటయోధుడిగా కరుడుగట్టిన అంబేద్కర్ వాదిగా సమాజంలో కొనసాగుతున్న విపక్షాలపై పోరాటం చేస్తూ సమాజంలో అనగారిన పీడిత తాడిత ప్రజల పక్షపాతి అయి అంబేద్కర్ వాదాన్ని తన నరనరాల్లో జీవించుకున్న వ్యక్తి బంగారు సాయిలు అని రాష్ట్ర దళిత సేవ అధ్యక్షులు జేబీ రాజు అన్నారు. నిమ్మ నారాయణ రిటైర్డ్ జడ్జి హైకోర్టు లాయర్ మాట్లాడుతూ తన ఉద్యమాలకు పోరాటాలకు మరింత పదును పెట్టి జిల్లా అధికార పాలకులను ఉరుకులు పరుగులు పెట్టించి బాధితులకు న్యాయం అందించిన ఘనత బంగారు సాయిలు ది తన పోరాటాలను కుల వివక్షే పరిమితం చేయకుండా సామాజిక సంస్కరణ ఉద్యమాలు సహితం నిర్వహించి అనాదిగా అణచివేతకు గురైన వర్గాల్లో నూతన ఉత్సాహం నింపారు. జిల్లాలో పాతుకుపోయిన జోగిని మాతంగి పోతురాజుల దురాచారాలను రూపుమాపుటకు ధనవంతు కృషి చేస్తూనే ఉన్నారు అనేక గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలు పెట్టించి గ్రామీణ యువతలో అంబేద్కర్ భావజాలాన్ని పుస్తకాల రూపంలో అందిస్తూ వారిలో చైతన్యాన్ని తీసుకొస్తున్నారు అని అన్నారు. జాన్ వెస్లీ రిటైర్డ్ అడిషనల్ సూపర్డెంట్ పోలీస్ మాట్లాడుతూ దుర్కి గ్రామంలో దళితులను సమీకరించి దేవాలయ ప్రవేశం చేయించినారు తెలంగాణ రాష్ట్ర విభజనకు ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ కమిటీ ముందు దళితులకు వ్యతిరేకంగా మాట్లాడిన బోధన్ ఆర్డీవో సతీష్ చందర్ డిఎస్పి జాఫర్ జాబిలపై వర్ని పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించినారు గ్రామాలలో ఉన్న రెండు గ్లాసుల దురాచారానికి వ్యతిరేకంగా గళం విప్పి దానిని రద్దు చేయించారు అని అన్నారు. సమస్యలపై పోరాటం చేస్తున్న సేవలను గుర్తించి అభ్యుదయ సోషల్ వర్కర్ ఆర్గనైజేషన్ సంస్థ వారు బంగారు సాయిల్ కి అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడిగే రాజు కేసుపల్లి రవి సుంకరిమోహన్ డాక్టర్ సజ్జాద్ ఎడ్ల రాము సుదర్శన్ మారుతి లింగం శ్రీనివాస్ యాపాల శంకర్ సుమన్ సోనీ శ్రావణి గంగయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు



## మానవత్వానికి మారు పేరు కర్నాటి కృష్ణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: మానవత్వానికి మారు పేరు కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అని చెప్పక తప్పదు. గత మూడు రోజుల నుండి ఖమ్మం నగరంలో గల 41 డివిజన్ చెరువు బజార్ ' మమత హాస్పటల్ మెయిన్ రోడ్ విస్తీర్ణ పనులు జరుగుతున్న సందర్భంగా జే సి బి యంత్రం తో పనులు చేస్తుండగా రోడ్ సైడ్ వాటర్ లైన్ కట్ అయినందున మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులను గమనించిన కార్పొరేటర్ కర్నాటి కృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ దృష్టి కి సమస్య తీసుకురాగా వెంటనే వాటర్ ట్యాంకర్స్ డివిజన్ లోకి పంపించగా స్థానిక కార్పొరేటర్ కర్నాటి కృష్ణ స్వయంగా ఇంటింటికి నీటిని సరఫరా చెయించడం జరిగింది. కార్యక్రమం లో వాటర్ లైన్ మెన్ సాంబశివరావు , వాటర్ సప్లమ్ రామక్రిష్ట వాటర్ వర్కర్స్ , డివిజన్ జవాన్ నాగరాజు 'స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తిం బాలకృష్ణను పరామర్శించిన

### ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు/పెద్దాపురం, సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ): కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం దివిలి గ్రామానికి చెందిన ముద్రగడ కుటుంబానికి అత్యంత సన్నిహితులు కాంట్రాక్టర్ కొత్తిం బాలకృష్ణ తండ్రి శ్రీరామ్మూర్తి ఇటీవల కాలంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి శ్రీరామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శ్రీరామ్మూర్తి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. గిరిబాబు మాట్లాడుతూ బాలకృష్ణ కుటుంబానికి మా కుటుంబానికి దశాబ్దల కాలం నుండి ఉన్న అనుబంధం మరవలేనిది తెలియజేశారు. ఆయన వెంట కిర్లంపూడి మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శంషాబాద్ మండలంలో 500 కోట్ల విలువైన 12 ఎకరాల భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం



రాజేంద్రనగర్ సెప్టెంబర్13(నేటి శుభోదయం): శంషాబాద్ మండలంలో అక్రమార్కులు అక్రమంగా కబ్జా చేసిన రూ.500 కోట్ల విలువైన 12 ఎకరాల భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని సాతంరాయి గ్రామంలోని సర్వే నంబర్ 17 లో సుమారు 500 కోట్లు విలువ చేసే 12 ఎకరాల భూమి కబ్జాకు గురైంది.భూమి చుట్టూ నిర్మించిన ప్రహరీని, లోపల ఉన్న షెడ్డులను ఏర్పాటు చేసుకున్నారు.తొలగించింది.ఇలా ఉండగా ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం 2011 లో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.అయితే,ఈ భూమి తమదంటూ స్థానికంగా నాయకులుగా చెలామణి అవుతున్న ఓ నాయకుడితో పాటు అనీష్ కన్స్ట్రక్షన్ అనే సంస్థ క్లెయిమ్ తమది అంటూ వాదిస్తోంది.ఈ మేరకు అక్కడ అనీష్ కన్స్ట్రక్షన్ సంస్థ బోర్డులు పెట్టింది.కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించడంతో స్థానికులు హైడ్రాకు ఫోటోలతో సహా ఫిర్యాదు చేశారు.రాళ్ళు రప్పలతో వ్యవసాయ వినియోగానికి అవకాశం లేని ఈ ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తున్నామంటూ..అసఫ్ జాహీ పైగా కుటుంబ వారసుల నుంచి కొన్నామంటూ కబ్జాదారులు చెబుతున్నారు.బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు కూడా ఈ విషయమై కొన్ని రోజుల క్రితం హైడ్రాకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు హైడ్రా శనివారం రంగంలోకి దిగింది.స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించింది.పైగా భూములు లేవు..శంషాబాద్ పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములు లేవని రెవెన్యూ అధికారులు నిర్ధారణ చేశారు.వేరేచోట ఉన్న ఆ భూముల రికార్డులను ఇక్కడ చూపించి కబ్జాలకు పాల్పడినట్టు పేర్కొన్నారుఅనీష్ కన్స్ట్రక్షన్ సంస్థకు చెందిన శ్రీపాద దేశ్ పాండే పలు భూముల వివాదాల్లో ఉన్నట్టు హైడ్రాకు కూడా ఫిర్యాదులు అందాయి.ఈ అంశాలన్నింటినీ పరిశీలించాక సాతంరాయి గ్రామంలో ఉన్న 12 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత ఆక్రమణలను హైడ్రా తొలగించింది.ఈ 12 ఎకరాలలో ఒక ఎకరంలో కొన్ని నివాసాలు,ఒక దేవాలయం,మసీదును కాపాడుతూనే మిగతా భూమికి కబ్జా చెర నుంచి విముక్తి కల్పించింది.ఈ మేరకు ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తున్నట్టు హైడ్రా బోర్డు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డు పెట్టింది. హైడ్రా చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వందల కోట్లు విలువ చేసే భూములను పేర్కొన్నారు.

## ఘనంగా ఎలోహిమ్ గాస్పెల్ చర్చి 29వ వార్షికోత్సవాలు

### బైబిల్ సందేశాలను అందచేసిన జే సీ బీ ఎన్ మినిస్ట్రీస్ కు చెందిన రెవరెండ్ జాన్సన్ సామ్యూల్




రాజేంద్రనగర్ (నేటి శుభోదయ): మైలార్ దేవుపల్లి డివిజన్ దుర్గానగర్ లో గల ఎలోహిమ్ గాస్పెల్ చర్చి 29వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, సిస్టర్ కస్తూరి ప్రసన్నల అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలలో జేసీబీఎన్ మినిస్ట్రీస్ కు చెందిన రెవరెండ్ కె. జాన్సన్ సామ్యూల్ బైబిల్ సందేశాలను అందజేశారు. దేవుడు ఎలోహిమ్ గాస్పెల్ చర్చిని రాబోయే రోజులలో గొప్పగా దీవిస్తాడని, అందుకోసం సంఘ సభ్యులు కలసి ఐక్యంగా ప్రార్థన చేయాలన్నారు. దేవుని కోసం ఆయన సంఘం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. 29 సంవత్సరాల క్రితం దేవుడు ఏ ఉద్దేశ్యంతో దుర్గానగర్ లో ఎలోహిమ్ చర్చి ని స్థాపించారో.. అ ఉద్దేశ్యాన్ని నెరవేరుస్తాడన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం ఏలోహిం కాలనీ గా అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే సంవత్సరం చర్చ్ 30 వ వార్షికోత్సవం వేడుకలను పై అంతస్తు లో చేసుకుంటారన్నారు. రాజేం ద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ కె. సుందర్ పాల్ మాట్లాడుతూ, దుర్గానగర్ లోని ఎలోహిమ్ గాస్పెల్ చర్చి పాస్టర్ గా పనిచేస్తున్న రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ కుటుంబం మొత్తం దేవుని సేవలో ఉన్నారని, వారికి సంఘ సభ్యులు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సంఘ కాపరి రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ మాట్లాడుతూ, 29 సంవత్సరాలుగా సంఘ పెద్దలు, విశ్వాసుల సహకారంతో చర్చి నడపడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో మరింత విశ్వాసంతో దేవుని సేవ చేయడానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటివరకు 307 మందికి ఎలోహిమ్ చర్చి ఆధ్వర్యంలో బాప్తిస్మాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. బైబిల్ సందేశాలను అందజేసిన రెవరెండ్ కె. జాన్సన్ సామ్యూల్ తో పాటు పాస్టర్లను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్లు బట్టు శ్రీకాం త్, పాస్టర్ ప్రణీత్ బాబు, సిస్టర్ లీనా కుమారి, సిస్టర్ స్పందన, సిస్టర్ లిల్లిగ్రేస్, సిస్టర్ బట్టు ప్రవీణ, సిస్టర్ సుమతీ, బ్రదర్ ఎస్ యేసు, బ్రదర్ ఎం సింహా చలం, బ్రదర్ రాజేష్, బ్రదర్ ఎస్ భాస్కర్, బ్రదర్ విక్టర్, బ్రదర్ ఇమ్మానుయేల్, బ్రదర్ డానియల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో కొత్త రూల్స్

### అక్టోబర్ 1 నుంచి ఒకరి కార్డ్‌పై మరొకరు పనికి వస్తే



అమరావతి, నేటి శుభోదయ ::: పల్లెల్లో చాలా మందికి కష్టకాలంలో ఆదుకునే పనిగా, కరువు పనిగా, మట్టిపనిగా పేరు తెచ్చుకున్న ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతంలో కొంతమంది ఒకరి జాబ్‌కార్డుపై మరొకరు పని చేసేవారు. కానీ ఇకపై అలా చేయడానికి వీలు ఉండదు. ఇకపై ఉపాధి హామీ కూలీల ఈకేవైసీ తీసుకుని, ఆధార్‌తో అనుసంధానం చేస్తారు. దీనివల్ల ఒకరి బదులు మరొకరు హాజరైతే యాప్ అనుమతించదు. అక్టోబరు 1 నుంచి ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. మొదటగా ఒక్కో రాష్ట్రంలో రెండు జిల్లాలను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ఈ విధానం అమలు కానుంది. ఉపాధి హామీ పథకంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. జాబ్ కార్డు ఒకరి పేరు మీద ఉంటే, పనికి మరొకరు వస్తున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి ఈకేవైసీ విధానం ఉపయోగపడుతుంది. ఈ విధానం ద్వారా పనికి వచ్చే వ్యక్తి ఆధార్ నంబర్ ను నమోదు చేస్తారు. దీంతో వేరే వాళ్లు పనికి రాకుండా అడ్డుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 70.73 లక్షల జాబ్ కార్డులు జారీ చేశారు. అయితే చాలామంది జాబ్ కార్డు ఉన్నవాళ్లు ఉపాధి పనులకు రావట్లేదు. వారి బదులు వేరే వాళ్లు వస్తున్నారు. వీరు హాజరు వేయించుకుని వెళ్లిపోతున్నారు. డబ్బులు మాత్రం జాబ్ కార్డు ఉన్న వ్యక్తి ఖాతాలో జమ అవుతున్నాయి. ఆ డబ్బులను క్షేత్రస్థాయి సిబ్బంది, శ్రామికులు పంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏపీలో కూడా గతంలో దొంగ మస్టర్ల వ్యవహారం బయటికి వచ్చింది. అందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. ఈ కొత్త విధానం వల్ల ఉపాధి హామీ పథకంలో అవినీతి తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## నేషనల్ లోక్ అదాలత్ ద్వారా ప్రత్తిపాడు కోర్టులో కేసులు పరిష్కారం




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, సెప్టెంబర్ 13 (నేటి శుభోదయ) ప్రత్తిపాడు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జ్ ఎల్. గోపీనాథ్ 86 కేసులను పరిష్కరించాలని కోర్టువర్గాలు తెలిపాయి. పరిష్కరించిన కేసుల్లో సివిల్ 8 క్రిమినల్ 34 కేసులు నేరం ఒప్పుదల కేసులు 34 పిఎల్సీలు 10 ఉన్నాయని తెలిపారు సివిల్ కేసులను పరిష్కరించి రూ 23.4 లక్షల రూపాయలను ప్రతివాదుల నుంచి వాదులకు ఇప్పించారని కోర్ట్ వర్గాలు చెప్పాయి. గృహహింస కేసులో రూ.2 లక్షలు మనోవర్తి కేసులో రూ.2 లక్షలు బాధితులకు పరిహారంగా అందింది. రూ.76,700 అందజేశారు బిఎస్ఎన్ఎల్ కేసులు పరిష్కరించి రూ.13014 రూపాయలు, ఎక్సైజ్ కేసుల పరిష్కారం ద్వారా రూ. 11500 ప్రభుత్వానికి ఆదాయం సమకూరాయి. చెక్ బౌన్స్ కేసులో లోక్ అదాలత్ ను ఆశ్రయించిన వారికి రూ.లక్ష అందింది. లోక్ దాలత్ బెంచి మెంబర్ న్యాయవాది కూచిమంచి సూర్యప్రకాశరావు, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజాల చిట్టిబాబు, సీనియర్ న్యాయవాదులు ఎ.కుక్కుటేశ్వరరావు, బుగత శివ, కొల్లా వీర్రాజు, ఆకుల హరిబాబు, పిల్లి బలరాముడు లోక్ అదాలత్ సిబ్బంది పి. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ కృషితో 25వ డివిజన్లోని రిక్కా బజార్ వీధిలైట్లకు మోక్షం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 25వ డివిజన్లో రోడ్డు వెడల్పుల భాగంగా రిక్కా బజార్ సెంటర్ నుంచి ముత్యాలమ్మ గుడి సెంటర్ వరకు గత ఆరు నెలలుగా వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు మహిళల భద్రత దృష్ట్యా వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రిక్కా బజారులో వీధిలైట్లను అమర్చినారని తెలియజేశారు. విజయదశమిని పురస్కరించుకొని దేవి నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా రిక్కా బజార్ నివాసులు బావ సార్ క్షత్రియ మండలి మాతా శ్రీ అంబా భవాని గుడి కమిటీ వారు వీధి దీపాల గురించి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ నరసింహారావు దృష్టికి తీసుకొని రాగా తుమ్మల కి విన్నవించగా తక్షణమే మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్తే దృష్టికి తీసుకొని రాగా తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం లైట్లను ఏర్పాటు చేసినందుకు 25 డివిజన్ కాంగ్రెస్ కమిటీ తరఫున రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ కి, వద్దే బోయిన నరసింహారావుకి, మున్సిపల్ కమిషనర్ కి, మున్సిపల్ ఎలక్ట్రిసిటీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మురళి రాజు ఆధ్వర్యంలో ఎంఎంఆర్ సోషల్ మీడియా మెంబర్ విజయ్ జన్మదిన వేడుకలు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, సెప్టెంబర్ 13( నేటి శుభోదయ): ఎంఎంఆర్ ట్రస్ట్ లో, సోషల్ మీడియాలో తమ మీడియా అనుచరుడు మొరుకుర్తి విజయ్ సేవలు అభినందనీయమని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. తమ ఎంఎంఆర్ సోషల్ మీడియా వారియర్ విజయ్ జన్మదిన సందర్భంగా శనివారం ధర్మవరం మురళి రాజు నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య నిర్వహించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి,కోలా తాతబాబు,దెందుకూరి రామచంద్రరాజు,జువ్వల దొరబాబు,తూపాటి బాబ్జి, దొడ్డిపట్ల కృష్ణ,జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య ,పోకనాటి వెంకటేశ్వరరావు,నల్ల వెంకటేష్,తిమ్మిశెట్టి రాజా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## 'ఆంధ్ర, తెలంగాణ మహిళా కమిషన్' గా ఎంపికైన రాష్ట్ర నాయకురాలు ఖండవిల్లి లక్ష్మికి రాజమహేంద్రవరంలో స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం..

### హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు కైవసం చేసుకున్న ఖండవిల్లి లక్ష్మి




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు అందుకున్న శ్రీమతి ఖండవిల్లి లక్ష్మికి అభినందనలు వెల్లువెత్తుతున్నారు. 'ఆంధ్ర, తెలంగాణ మహిళా కమిషన్' గా నియమింపబడిన రాష్ట్ర నాయకురాలు, ఖండవిల్లి లక్ష్మికి రాజమహేంద్రవరంలో మహిళా సంఘం, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమెను సాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో గత నాలుగు సంవత్సరాల నుంచి సొంత నిధులు సైతం వెచ్చించి చురుగ్గా పాల్గొంటున్నారని వక్తలు అభినందించారు. నగరాలు, పట్టణాలు, పల్లెలని వ్యత్యాసం లేకుండా లక్ష్మీ అనేక సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆమె అండ దండలు ఎంతో అవసరమని నిర్వాహకులు కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన శిఖరాలను అందుకోవాలని ఈ సందర్భంగా ఖండవిల్లి లక్ష్మి సన్నిహితులు, స్నేహితులు, మహిళల సంఘాలవారు ఆకాంక్షించారు.

## మానవత్వం చాటుకున్న చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా




ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: పోలీసులు నిత్యం బిజీగా ఉంటూ శాంతి భద్రత భద్రతలను పరిరక్షిస్తూ విధులు నిర్వర్తిస్తున్న పోలీసులను మనం చూస్తుంటాం.. అయితే శాంతి భద్రతలను పరిరక్షిస్తూనే.. ఖమ్మం జిల్లా చింతకాని పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగుల్ మీరా సామాజిక సేవలో భాగంగా మానవత్వాన్ని చాటుకుని ప్రజలతో, పలువురు అధికారులతో శభాష్ అనిపించుకుంటున్నారు.. శనివారం తన సమస్య పరిష్కరించాలని కోరుతూ.. చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన శాంతమ్మ శనివారం మధ్యాహ్నం చింతకాని పోలీస్ స్టేషన్ కి వచ్చారు. అదే సమయంలో భోజనానికి బయలుదేరిన ఎస్సై నాగుల్ మీరా వర్షంలో తడుస్తూ వస్తున్న అవ్వను గమనించిన ఎస్ ఐ గొడుగుతో ఎదురువెళ్ళి తనను స్టేషన్ లోపల వరకు తోడుకొని వచ్చి అవ్వా..నేను భోజనం చేసి వస్తా వచ్చి నీ సమస్యను పరిష్కరిస్తా...అని చెప్పి తన మానవత్వం చాటుకున్నారు. దీంతో అక్కడికి వచ్చిన పలువురు ఎస్ఐ మానవత్వాన్ని ఎస్సై దాతృత్వాన్ని చూపిన తీరును చూసి పోలీస్ అంటే ఇలా ఉండాలి.. శభాష్ పోలీస్.. అంటూ.. ప్రశంసల ఝల్లు కురిపించారు..

## పశ్చిమ గోనగూడెం గ్రామానికి చెందిన యువతి అదృశ్యం..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం వెస్ట్ గోనగూడెం గ్రామానికి చెందిన సోడసాని భాను శ్రీ దివ్య తేజ అశ్విని అదృశ్య మైనట్లు కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆమె ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఈ నెల 6, తేదీ రాత్రి 11.30 గంటలకు ఇంటినుండి వెళ్ళిపోయినట్ల రిపోర్ట్ వచ్చినట్లు తెలిపారు. కోరుకొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు. నాగార్జున, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఫోన్ నెంబర్- 9440904831, పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్- 08832496533. తెలియజేయవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన 'కీర్తి చేకూరి

### వేద పండితుల ఆశీర్వచనాలతో బాధ్యతలు స్వీకరణ



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె)బీ తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా కీర్తి చేకూరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు వేద పండితుల ఆశీర్వచనాలు పలికారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, జిల్లా ఉన్నత అధికార యంత్రాంగం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఏపీ ట్రాన్స్ కోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తూ , రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు శనివారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందనీ తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో తూర్పు గోదావరి జిల్లా అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ కీర్తి పేర్కొన్నారు. రానున్న 2027 గోదావరి మహా పుష్కరాలు నేపథ్యంలో ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తో మౌలిక వసతులు కల్పన, సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ పేర్కొన్నారు. జిల్లాను సమగ్ర అభివృద్ధి పదంలో నడిపించడంలో అందరి అధికారుల సహకారం తో పనిచేయడం జరుగుతుందని, జిల్లాను అగ్ర గామిగా నిలపడం లో అందరూ సహకరించాలని కోరారు. అంతకుముందు కలెక్టరేట్ చేరుకున్న కలెక్టర్ కీర్తి చేగురికి జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతా రామమూర్తి కలెక్టరేట్ ఏవో ఆలీ లు స్వాగతం పలికారు. పదవి బాధ్యతలు స్వీకరించడం ఆర్ డి ఓ రాణి సుస్మిత , ఆర్ కృష్ణ నాయక్, డి ఐ పి ఆర్ ఓ కే లక్ష్మీ నారాయణ, ఇంచార్జి సహాయ సంచాలకులు, డివిజనల్ పీఆర్వో ఎమ్. లక్ష్మణ చార్యులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఇతర సెక్షన్ సిబ్బంది అభినందనలు తెలియజేయడం జరిగింది.



### కలెక్టర్ గా కీర్తి చేకూరి నేపథ్యం ....



విశాఖపట్నం స్వస్థలమైన కీర్తి చేకూరి ఐఐటి మద్రాస్‌లో ఉన్నత విద్య పూర్తి చేశారు. యూపీఎస్సీ పరీక్షల్లో మూడు సార్లు ఉత్తీర్ణత సాధించి, 2016లో 14వ ర్యాంక్‌తో %ఙూూ%గా నియమితులయ్యారు. వృత్తిపరమైన క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథం కలిగిన అధికారిణిగా పేరు సంపాదించారు. గతంలో చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా, మదనపల్లెలో సబ్ కలెక్టర్‌గా, ఉమ్మడి తూర్పు గోదావరిలో జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు నగర మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు.

## భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లకు అమెరికా ప్రతిపాదన




న్యూయార్క్ : రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు, జి 7 దేశాలు అంగీకరించినట్లు తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు.

## రైతు ప్రభుత్వం అంటూ రైతులను ముంచుతున్నారు



**హైదరాబాద్, :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "వరి పొట్ట దశలో ఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపోతుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారు" అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. "రేవంత్ రెడ్డి మాటలు బుడ్డ ర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. "రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా?" అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. "కబర్దార్ ఇక మౌనంగా ఉండం" అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## 2026 నాటికి రెడీ.. భోగాపురం ఎయిర్‌పోర్టుపై శుభవార్త చెప్పిన కేంద్ర మంత్రి..!



**అమరావతి,:** భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 86 శాతం పూర్తయిందన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. టెర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టుబడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు.. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే వైసీపీ అడుగడుగునా అడ్డు పడుతుందని ఆరోపించారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడ్ లో చేయడానికి ప్రయత్నిస్తున్నామని.. కానీ వైసీపీ రౌడీయిజం చేస్తుందన్నారు. కాగా.. రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. రూ.4,592 కోట్ల వ్యయంతో తొలి దశలో 22 ఏరో బ్రిడ్జ్‌లు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు. 2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు ఇటీవల మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఒక్కోటీ 3.8 కి.మీ. పొడవుతో రెండు రన్‌వేలు నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. 2030 ప్రారంభంలో రెండోదశ నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.

## చర్లపల్లి ఘటనపై మంత్రి కీలక నిర్ణయం



**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటుచేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టుకున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కనుమరుగు కానున్న ఈశాన్య రుతుపవనాలు?!



అనూహ్యం.. అసాధారణం.. ఆశ్చర్యం.. నైరుతి రుతుపవనాలు 'సంప్రదాయ' గతి తప్పాయి. వాతావరణ మార్పు, భూతాపం నేపథ్యంలో అవి దారి తప్పి ఆధునిక 'పోకడ' పోతున్నాయి. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల నడక కొద్దిగా మారింది. భవిష్యత్తులో ఇదే నడత కొనసాగితే మన దేశానికి ముప్పు తప్పదు!!. ఈ నెల తొలి వారంలో భారత వాతావరణ విభాగానికి చెందిన ఓ ఉపగ్రహం తీసిన ఛాయాచిత్రం రుతుపవన గమనంపై వాతావరణ నిపుణుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. హిమాలయ పర్వత శ్రేణుల వరకు వెళ్లి.. గోడకు కొట్టిన బంతిలా వెనక్కు రావాల్సిన రుతుపవనాలు కొంత కట్టు తప్పి టిబెట్ పీఠభూమి ప్రాంతంలోకి ప్రవేశించాయి. హిమాలయాలకు ఆవల ఉండే టిబెట్ పీఠభూమిలో అవపాతం తక్కువ. అందుకే ఈ ప్రదేశం ఎప్పుడూ పొడిగా కనిపిస్తుంది. శీతాకాలంలో హిమపాతం, వసంత రుతువులో పశ్చిమ అలజడుల వల్ల కొద్దిపాటి వర్షపాతం మాత్రమే అక్కడ నమోదవుతాయి. అలాంటి శుష్క టిబెట్ ప్రాంతంలో నైరుతి తేమ గాలులు తాజాగా వానలు కురిపించాయి. నైరుతి రుతుపవనాల తేమగాలులు హిమాలయాల హద్దును దాటేసి హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, లద్దాఖ్ మీదుగా టిబెట్ ప్రాంతంలోకి ప్రవేశించినట్టు ఉపగ్రహ చిత్రం స్పష్టంగా చూపుతోందని వాడియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీకి చెందిన గ్లేసియాలజిస్ట్ మనీష్ మెహతా చెప్పారు.

### ఇండియాకు ప్రత్యేక వరం.. రుతుపవనాలు!

వేసవిలో సముద్ర జలాలు వేడెక్కి నీరు ఆవిరై బంగాళాఖాతం, అరేబియా సముద్రం నుంచి బయలుదేరే తేమగాలులు నైరుతి రుతుపవనాల రూపంలో భారతదేశమంతటా విస్తరించి జూన్–సెప్టెంబరు నెలల్లో వర్షాలు కురిపిస్తాయి. వాటి ప్రయాణం ఉత్తరానికి వచ్చేటప్పటికి ఎదురుగా హిమాలయ పర్వత శ్రేణులు ఎత్తుగా, పెట్టని కోటలా అడ్డు నిలుస్తాయి. ఎత్తైన హిమాలయాలను దాటుకుని ముందుకు వెళ్లలేక నైరుతి రుతుపవనాలు తిరోగమిస్తాయి. తమలో మిగిలివుండే తేమతో హిమాలయ పర్వత శ్రేణుల నుంచి అవి వెనక్కు మరలుతాయి. తిరుగుపయనంలో ఈశాన్య రుతుపవనాల పేరిట అక్టోబరు, నవంబరు నెలల్లో వర్షిస్తూ మళ్లీ సముద్రం బాట పడతాయి. ప్రయాణంలో వర్షిస్తూ తేమను కోల్పోతూ ఉంటాయి కనుక... నైరుతితో పోలిస్తే మనకు ఈశాన్య రుతుపవనాల వర్షపాతం తక్కువ. రుతుపవన ప్రక్రియ భారతదేశానికి ప్రత్యేకం. దేశంలో సాగునీరు, తాగునీటికి రుతుపవనాలే ఆధారం. భూతాపం, వాతావరణ మార్పు, పశ్చిమ అలజడులు/కల్లోలాలుగా పిలిచే వాతావరణ ప్రక్రియల వల్ల నైరుతి రుతుపవనాలు టిబెట్ వైపు వెళ్లి ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. హిమాలయ పర్వతశ్రేణుల్లో ఎత్తు తక్కువ ఉండే దారుల గుండా నైరుతి తేమ గాలులు టిబెట్లోకి ప్రవేశించి ఉండొచ్చని అంటున్నారు. అయితే.. నైరుతి రుతుపవనాలు మున్ముందు ఇలాగే టిబెట్ చేరుతూ అక్కడ తరచూ వర్షాలు కురిపించడం ఆరంభిస్తే... హిమనీనదాల (గ్లేసియర్స్)లోని మంచు కరుగుదలలో, నదీ ప్రవాహాల తీరుతెన్నుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. నైరుతి కాస్తా తుర్రుమని టిబెట్ పారిపోతే మనకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. భారతదేశంలో వర్షపాతం తగ్గుతుంది. వ్యవసాయం, ఆర్థిక రంగాలపై ప్రభావం పడుతుంది.

తాగునీటికి కటకట తప్పదు. రుతుపవనాలనే నమ్ముకుని బతుకుతున్న దేశం మనది. ఏదో ఒక సీజన్లో రుతుపవనాలు ముఖం చాటేసినా తర్వాత సంవత్సరంలోనైనా మంచి వానలు పడకపోతాయా అని ఆశగా ఎదురుచూస్తారు రైతన్నలు. నైరుతి రుతుపవనాలు భౌగోళికంగా 'హిమాలయ కంచె' దూకి ప్రతి సీజన్లోనూ ఆవలి టిబెట్ వైపునకు పూర్తిగా మరలిపోయేట్టయితే... అవి ఇక తిరిగి వెనక్కు రావు! అప్పుడిక ఈశాన్య రుతుపవనాలు అనేవే ఉండవు!! ఒకవేళ కొంత భాగం తిరిగొచ్చినా ఆ తేమలేని, బలహీన పవనాలతో కురిసే వర్షాలు, కలిగే ప్రయోజనం నామమాత్రమే. భయపెట్టాలని కాదు గానీ... ఆ దుస్థితి రాకూడదనే ఆశిద్దాం. వాతావరణ మార్పు ప్రభావంతో ఎన్నో వింతలు చూస్తున్నాం. నిరుడు కురిసిన వర్షాలకు సహారా ఎడారి ఇసుక తిన్నెలు సరస్సులను తలపించిన సంగతి మరచిపోతే ఎలా?!

# రష్యాపై ఆంక్షల్లో భాగంగా స్వాధీనం చేసుకున్న అమాడెయా

### భలే మంచి చౌక బేరము
### రూ.3 వేల కోట్ల పడవ
### రూ.1,000 కోట్లకే అమ్మకానికి పెట్టిన అమెరికా ప్రభుత్వం



అమాడెయా.. ఓ భారీ విలాసవంతమైన పడవ. దీనిని అమెరికా ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. వాస్తవ ధర సుమారు రూ.3 వేల కోట్లు కాగా, అనేక కారణాలతో దీనిని సుమారు రూ.వెయ్యి కోట్లకే ఇవ్వాలనుకుంటోంది. రష్యాకు చెందిన చుమురు వ్యాపారి, అపర కుబేరుడు సులేమాన్ కెరిమోవ్ మోజుపడి తయారు చేయించుకున్న పడవ ఇది. 2017లో నిర్మించిన ఈ పడవలో 6 డెక్కులున్నాయి. ఆధునిక వసతులతో కూడిన ఎనిమిది భారీ గుదులు, జిమ్, సినిమా థియేటర్, లాబ్‌స్టర్ ట్యాంక్, పియానో రూం, స్విమ్మింగ్ పూల్, అత్యాధునిక మసాజ్ సెంటర్‌తోపాటు హెలిప్యాడ్ కూడా అమాడెయాలో ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలుపెట్టిన వేళ ఆ దేశంపై అమెరికా మిత్రుదేశాలు తీవ్ర ఆంక్షలు విధించాయి. తమ దేశాల్లోని రష్యా ప్రభుత్వ, బడా పారిశ్రామిక వేత్తలు, వ్యాపార ప్రముఖుల వ్యక్తిగత ఆస్తులను స్వాధీనం చేసుకుంటోంది. ఇలా స్వాధీనం చేసుకున్న ఆస్తుల్ని అమ్మేసి, ఆ డబ్బును ఉక్రెయిన్‌కు అందజేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందులో భాగంగానే అమెరికా ప్రభుత్వం క్లెప్టోక్యాప్చర్ టాస్క్‌ఫోర్స్‌ను 2022లో ఏర్పాటు చేసింది. ఈ విషయం తెలిసిన రష్యా చమురు వ్యాపారి సులేమాన్ కెరిమోవ్ తన అమాడెయా అనే భారీ పడవను సుదూరంగా ఉన్న ఫిజీలోని మారుమూల దీవిలో దాచి ఉంచాడు. అమెరికా నిఘా సంస్థలు, క్లెప్టో క్యాప్చర్ టాస్క్‌ఫోర్స్ దీని జాడను కనిపెట్టాయి. ఫిజీ నుంచి దీనిని అమెరికాకు తీసుకువచ్చాయి. ఇది సుమారు మూడేళ్ల క్రితం ఘటన. అప్పటి నుంచి అమాడెయా శాన్‌డియాగో తీరంలో ఉంది. ఫిజీ నుంచి తరలింపు, నిర్వహణ తదితరాలకే అమెరికా ప్రభుత్వం దీనిపై 3.2 కోట్ల డాలర్లు ఖర్చుపెట్టింది. స్వాధీనం చేసుకున్న సమయంలో దీని విలువను సుమారు రూ.2,000 కోట్లుగా నిర్ధారించారు. అయితే, ప్రస్తుత విలువ రూ.700 కోట్ల నుంచి రూ.వెయ్యి కోట్ల వరకు ఉన్నట్లు నిపుణులు మదింపు చేశారు. ప్రపంచంలోని 50 మంది నుంచి 100 మంది వరకు ఉన్న అత్యంత ధనవంతులకే ఇలాంటి బోట్‌ను కొనగలిగే సత్తా ఉందని అంచనా వేశారు.

### న్యాయ వివాదం..

అమాడెయా వాస్తవ యజమాని ఎవరనే విషయమై మూడేళ్లుగా న్యాయపోరాటం సాగుతోంది. ఇది తమదేనంటూ అసలు యజమాని, రష్యా బిలియనీర్ అయిన సులేమాన్ కెరిమోవ్‌తోపాటు రష్యా ఇంధన సంస్థ రోస్‌నెఫ్ట్ మాజీ అధికారి ఎడ్వర్డ్ ఖుదైనటోవ్, మిల్లిమారిన్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ న్యూయార్క్ కోర్టులో పిటిషన్లు వేశాయి. అయితే, కెరిమోవ్ అమెరికా ఆంక్షలను ఉల్లంఘించినందుకు ఈ పడవ యాజమాన్య హక్కులు అమెరికాకే ఉంటాయని 2023 మార్చిలో న్యూయార్క్ సర్క్యూట్ కోర్టు జడ్జి డేల్ హెూ ప్రకటించారు. దీంతో, అమెరికా ప్రభుత్వం ఇటీవల దీనిని వేలానికి పెట్టింది. వేలం పాటలో పాల్గొనే వారు కోటి డాలర్లను డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుంది. కాగా, క్లెప్టోక్యాప్చర్ టాస్క్ ఫోర్స్ ద్వారా స్వాధీనం చేసుకున్న అమాడెయా వంటి అనేక పడవలు, విమానాలు, విలాసవంతమైన ఆస్తుల్లో చాలావరకు ప్రస్తుతం న్యాయపోరాటాన్ని ఎదుర్కొంటున్నాయి. ఎడ్వర్డ్ ఖుదైనటోవ్ మాత్రం అమెరికా అన్యాయంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. న్యూయార్క్ సర్క్యూట్ కోర్టు తీర్పుపై అప్పీల్ చేశామని, నవంబర్‌లో తీర్పు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. తీర్పు తమకు అనుకూలమైతే అమాడెయా పూర్తి విలువను అమెరికా ప్రభుత్వం చెల్లించక తప్పదని స్పష్టం చేస్తున్నారు.

# విద్వేషాలను పెంచే హత్య




ఆయనేమీ అమెరికా ప్రభుత్వంలో కీలక పదవి నిర్వహిస్తున్నవాడు కాదు. కనీసం రాజకీయ నాయకుడు కూడా కాదు. కానీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సైద్ధాంతిక ఉపకరణాలు అందిస్తున్నవారిలో... 'అమెరికాను మళ్లీ మహోత్కృష్టంగా మారుద్దాం' (మాగా) ఉద్యమానికి తోడ్పడుతున్నవారిలో అతి ముఖ్యుడు. మూడు పదుల వయసు లోని మితవాద క్రియాశీల కార్యకర్త చార్లీ కిర్క్‌ను యూటా వ్యాలీ విశ్వవిద్యాలయంలో బుధవారం దుండగుడు కాల్చి చంపిన వైనం ఇప్పుడు అమెరికాను ఊపిరాడకుండా చేస్తోంది. ప్రముఖులను, ఉన్న పదవుల్లోని వారినీ భౌతికంగా నిర్మూలించాలని చూసే సంస్కృతి అమెరికాకు కొత్తగాదు. కానీ ఈమధ్య అది పెరిగింది. ట్రంప్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయనపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. మిన్నెసోటా ప్రతినిధుల సభ స్పీకర్ ఎమెరిటా మెలిసానూ, ఆమె భర్తనూ ఇటీవలే కాల్చి చంపారు. అమెరికాలో తుపాకుల పరిశ్రమ పలుకుబడి అధికం. తుపాకి సంస్కృతిని రద్దుచేయటం మాట అటుంచి, కనీసం పరిమితులు విధించాలని చూసినా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. తుపాకి కలిగివుండటం పౌరుల హక్కని, దాన్ని రద్దు చేయటమంటే జీవించే హక్కును కాలరాయటమేనని వాదిస్తారు. రిపబ్లికన్ పార్టీలో ఇలాంటివారు ఎక్కువున్నా, డెమాక్రటిక్ పార్టీలో కూడా తక్కువేం లేరు. కిర్క్ తుపాకులకు అనుకూలం. దానిపై ఒక విద్యార్థి ప్రశ్నకు జవాబు చెబుతుండగానే ఆయన హత్యకు గురయ్యారు. అమెరికాలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా అసహనం పెరిగింది. ఒక అంశంపై వాదం, ప్రతివాదం సంస్కృతి కనుమరుగవుతోంది. వినాలన్న యోచన లేదు. ఉన్నా వాదనకు జవాబు చెప్పలేక, అతనికి/ఆమెకు దురుద్దేశాలు అంటగట్టడం, అభాండాలేయటం, దౌర్జన్యానికి దిగటం పెరిగింది. ఏకీభవించకున్నా ఆ వాదనను గౌరవించాలన్న స్పృహ కొరవడింది. ఒక విశ్వాసాన్ని కలిగివున్న వ్యక్తిని హతమార్చినంత మాత్రాన ఆ విశ్వాసాన్ని నిర్మూలించటం అసాధ్యం. కానీ దురదృష్టవశాత్తూ దీన్ని నమ్ముకునే ధోరణి ప్రబలుతోంది. కిర్క్ డ్రాపౌట్ అన్న మాటేగానీ అసాధారణ ప్రతిభావంతుడు. కేవలం 18 యేళ్ల వయసులోనే 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' సంస్థ నెలకొల్పి తన మితవాద భావాలను బలంగా చెప్పగలిగే ఉపన్యాసకుడిగా రూపొందాడు. ఖజానా బాధ్యతాయుత నిర్వహణ, స్వేచ్ఛాయుత మార్కెట్లు, పరిమిత పాలనా వ్యవస్థ తదితర అంశాలపై విద్యాసంస్థల్లో ఉపన్యాసాలిచ్చాడు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడే 22 ఏళ్ల వయసులో 'మాగా' ఉద్యమానికి అంకితమై పనిచేశాడు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదై రిపబ్లికన్లకు ఓటేయటం వెనక కిర్క్ కృషిని గురించి చెబుతారు. అరిజోనా వంటి డెమాక్రటిక్ ప్రభావిత ప్రాంతం రిపబ్లికన్ల వైపు మొగ్గటంలో అతనిపాత్ర ప్రధానమైనది. మహిళలు, గర్భస్రావాలు, ట్రాన్స్‌జెండర్లు తదితర అంశాల్లోఅతని వైఖరిని చాలామంది జీర్ణించుకోలేరు. జాతి, మత, వర్ణ, లింగ వివక్షను నిషేధించే 1964 నాటి పౌర హక్కుల చట్టం పెద్ద తప్పిదమని కిర్క్ భావన. భారతీయులకు కిర్క్ తీవ్ర వ్యతిరేకి. 'శ్వేత జాతీయులకు ఉద్యోగాలు రావాలి... మీరంతా ఖాళీ చేసి పొండి' అని పిలుపునిచ్చాడు. తన భావాలపై ప్రశ్నించవచ్చంటూ కాలేజీలు, వర్సిటీల సందర్శన మొదలు పెట్టాడు. ఆ భావాలను పూర్వపక్షం చేస్తే అతని వాదన బలహీనపడుతుంది. కానీ భౌతిక దాడికి దిగటం వల్ల కిర్క్ భావాల బలం పెరుగుతుంది. ఈ మరణం ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తుందో సామాజిక మాధ్యమాల్లోని వ్యాఖ్యలే చెబుతాయి. 'మనది యుద్ధం. కిర్క్ నేలకొరిగిన యుద్ధ వీరుడు. వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒక్కటై పోరాడాలి' అని మితవాద వ్యూహకర్త స్టీవ్ బేనన్ పిలుపునిచ్చారు. 'మనల్ని ప్రశాంతంగా బతకనీయకపోతే మనకున్న ప్రత్యామ్నాయాలు రెండే– పోరాడటం లేదా మరణించటం' అని ఎలాన్ మస్క్ అన్నారు. 'వామపక్షవాదులారా... మనం సంభాషించుకుందాం లేదా యుద్ధానికి దిగుదాం. మీ నుంచి మరో బుల్లెట్ బయటికొస్తే ఇక ఆప్షన్ మిగలదు' అని నటుడు జేమ్స్ వుడ్స్ హెచ్చరించారు. ఏదేమైనా ఈ వాతావరణంలో అక్కడివారే కాదు... వలసపోయినవారూ అప్రమత్తంగా ఉండక తప్పదు.



## ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన విజయ్



చెన్నై : వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజరు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నేటి నుంచి ఎన్నికలు జరిగే వరకు ఆయన రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయనున్నారు. అయితే విజరు పార్టీని స్థాపించిన తర్వాత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మొదటగా ఆయన తిరుచ్చి నుంచే తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈరోజు ఉదయం చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో తిరుచ్చికి వచ్చిన ఆయనకు ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వచ్చిన ఆయన అభిమానులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ప్రచార వాహనం ఎక్కారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

## తెలుగు రాష్ట్రాల్లో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు



అమరావతి : అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మరో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో అల్పపీడనం కేంద్రీకృతమైందని ఐఎండీ తెలిపింది. 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని అంచనా వేసింది.

### ఎపిలో, తెలంగాణలో భారీ వర్షాలు

అల్పపీడనం ప్రభావంతో ఎపిలో మూడు నాలుగు రోజులు అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురువొచ్చని వివరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు తెలంగాణలోనూ 5 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేశాయి. రేపటి రోజున పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలతోపాటు 30 -40 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## మోడీ మణిపూర్ పర్యటన హాస్యాస్పదం : ఖర్గే



న్యూఢిల్లీ : మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లు గత రెండేళ్లకు పైగానే కొనసాగుతున్నాయి. అక్కడ కుకీలు, మైతీలు మధ్య జరిగిన ఘర్షణల కారణంగా వందలాది మంది మృతి చెందారు. అయినప్పటికీ ఇన్నేళ్లలో ఒక్కసారి కూడా మోడీ మణిపూర్‌లో పర్యటించలేదు. దీంతో ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ నేపథ్యంలో శనివారం మోడీ మణిపూర్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో కేవలం మూడు గంటలు మాత్రమే పర్యటించాలని మోడీ ప్లాన్ చేసుకోవడం హాస్యాస్పదమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ పర్యటన టోకెనిజమని.. గాయపడిన ప్రజలకు మోడీ చేసిన తీవ్ర అవమానం అని దుయ్యబట్టారు. సహాయ శిబిరాల్లో ప్రజల కష్టాలు వినకుండా ఇంఫాల్, చురచంద్‌పూర్‌లలో జరగబోయే రోడ్‌షోలలో మాత్రమే మోడీ పాల్గొనడం పిరికితనమే తప్ప మరొకటి కాదు అని ఖర్గే ఎక్స్‌పోస్టులో విమర్శించారు. మోడీ పలుమార్లు విదేశీ పర్యటనపైనా ఖర్గే కామెంట్ చేశారు. 'మణిపూర్ రాష్ట్రంలో హింస వల్ల 300 మంది చనిపోయారు. 67 వేల మంది నిరాశ్రయులయ్యారు. 1500 మంది గాయాలపాలయ్యారు. మోడీ మాత్రం 46 విదేశీ పర్యటనలు చేశారు. రాష్ట్రంలోని మీ పౌరులతో రెండు సానుభూతి మాటలను చెప్పడానికి ఒక్కసారి కూడా అక్కడ పర్యటించలేదు. చివరిగా మీరు 2022 జనవరిలో పర్యటించారు. అది కూడా ఎన్నికల కోసం. మీ డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చాక మణిపూర్ అమాయక జీవితాలను బుల్డోజ్ చేసింది' అని ఖర్గే అన్నారు.

## మిజోరాంలో చారిత్రక రైల్వే లైన్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ



మిజోరాం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం మిజోరాంలో చారిత్రక రైల్వే లైన్‌ను ప్రారంభించారు. మిజోరాంలోని బైరాబి-సైరాంగ్ రైల్వే లైన్‌ను ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. మిజోరాంకు రాలేకపోయినందుకు క్షమించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భగా మోడీ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కేవలవం రైల్వే కనెక్షన్ కంటే ఎక్కువ అని, ఇది మిజోరాం పరివర్తనకు జీవనాడిగా అభివర్ణించారు. ఇది జీవితాలను, జీవనోపాధిని విప్లవాత్మకంగా మారుస్తుందన్నారు. రైతులు, వ్యాపారాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే పర్యాటకం, రవాణా రంగాల్లో.. ఉపాధి అవకాశాలు సృష్టించడానికి వీలు కల్పిస్తుందని వివరించారు. భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా చెప్పారు. 2025-26 మొదటి త్రైమాసికంలో దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి చెందిందని, ఇది ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, ఎగుమతుల పురోగతే కారణం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మేడ్-ఇన్-ఇండియా ఆయుధాలే కీలక పాత్ర పోషించాయన్నారు. ఇక జీఎస్టీ సంస్కరణలను కూడా ప్రధాని ప్రశంసించారు. అనేక ఉత్పత్తులపై పన్నుల భారం తగ్గిందని, దీంతో పేద కుటుంబాలపై భారం తగ్గిందని చెప్పారు. టూత్‌పేస్ట్, సబ్బు, నూనె, నిత్యావసర వస్తువులపై ఇప్పుడు 5 శాతమే జీఎస్టీ ఉందని అన్నారు. తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన మందుల ధరలు కూడా తగ్గాయని వెల్లడించారు. మిజోరం రాజధాని ఐజ్వాల్‌కు రైల్వే లైన్ వేసే ప్రాజెక్టుకు ప్రధాని మోడీ 2014లో శంకుస్థాపన చేశారు. అప్పటివరకు మిజోరంలోని బైరాబి వరకు మాత్రమే రైల్వే లైను ఉండేది. అసోం సరిహద్దుకు సమీపంలోని ఈ స్టేషన్ వరకు లైన్ ఉన్నప్పటికీ మిజోరం ప్రజలకు పెద్దగా ఉపయోగం లేకపోవడంతో, రాజధాని ఐజ్వాల్‌ను కలిపే లక్ష్యంతో ఈ బైరాబి నుంచి ఐజ్వాల్ పక్కనుండే సారురంగ్‌కు లైన్ ప్రాజెక్ట్ చేపట్టారు. రూ.5 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయ్యేసరికి రూ.8 వేల కోట్లకు పైగా ఖర్చయ్యింది. ఈ ప్రాజెక్ట్ రాజధానికి రైల్ కనెక్టివిటీ ఏర్పడింది.

## విద్య, వైద్యం జాతీయాకరణ జరగాలి



విద్య-, వైద్య రంగాలలో నెలకొన్న అసమానతలు తొలగించకుండా సామాజిక,-ఆర్థిక-, రాజకీయ -సాంస్కృతిక రంగాలలో సమానత్వం సాధించడం అసాధ్యం. ప్రజల మధ్య సోదర భావం, జాతీయ ఐక్యత, సమైక్యత సాధించాలంటే విద్య,-వైద్య రంగాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా తగు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ విద్య, -వైద్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కలిగించేందుకు తగిన కృషి జరపాలి. అంతర్గత వలసాధిపత్యాన్ని, వనరుల దోపిడీ, తరలింపును నిరసిస్తూ తెలంగాణ ప్రజలు ప్రజాస్వామిక పద్ధతుల్లో సుదీర్ఘకాలం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. విద్య, -వైద్యరంగాలలో ప్రైవేట్, కార్పొరేట్ విధానాన్ని సంపూర్ణంగా నిషేధిస్తూ సమగ్ర చట్టం తేవాలి. విద్య-, వైద్యం పేరిట జరిగే దోపిడీని అరికట్టాలి. ప్రజలందరికీ ఒకే రకంగా ఉపయోగపడేలా కమ్యూనిటి (ప్రజా) విద్యాలయాలు,-వైద్యశాలలు స్థాపించి అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులో వుంచాలి. ప్రభుత్వ ఉద్యోగాలకు, పదవులకు ప్రభుత్వ విద్యా సంస్థలల్లో చదివిన వారే అర్హులు అనే నిబంధనను విధిగా తీసుకు రావాలి. ప్రభుత్వ ఉద్యోగులు, -ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదివించాలనే విధి విధానాలను రూపొందించాలి. పాలకులకు ఒక న్యాయం, ప్రజలకు వేరొక న్యాయం ప్రజాస్వామ్యం అనిపించుకోదు.పాలకులు, -ప్రజలు అందరూ ఒకే రకమైన విద్య, -వైద్య సదుపాయాలు పొందాలి. అందుకోసం విద్య-, వైద్య రంగాలలో సమూల మార్పులు తేవాల్సివుంది. ఈ సామాజిక లక్ష్యం నెరవేరాలంటే యుద్ధప్రాతిపదికన విద్య, -వైద్య రంగాలను జాతీయాకరణ చేయడమే ఏకైక పరిష్కార మార్గం. రాజకీయ పార్టీలు విద్య-, వైద్యంపై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి. విద్య-, వైద్యం జాతీయాకరణ జరిగేంత వరకు ఆయా పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యమ, ఉద్యోగ, హక్కుల సంఘాలు ప్రజలపక్షం వహిస్తూ ప్రజాపోరాటాలను ఉధృతం చేయాలి. విద్య, వైద్యం సమాజపరమైన ఉమ్మడి అంశంగా పరిగణిస్తూ పాలకుల విధానంలో మార్పురావాలి. పాలకులు తమకు తాముగా ప్రభువులుగానో, గొప్పవాళ్ళుగానో ఊహించుకుంటూ ప్రజలకన్నా భిన్నమైన వసతులను, సౌకర్యాలను, రక్షణలను పొందుతున్నారు. నిజానికి ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులుగా, ప్రజాధనానికి రక్షకులుగా ఉండాలి. పాలనలో నిజాయితీ, పారదర్శకత, చిత్తశుద్ధి, అంకితభావం అన్నింటికి మించి ప్రజాస్వామిక, మానవీయ విలువలు పాటించాలి. విద్య, -వైద్యంలో నిర్మాణపరమైన, నిర్వాహణ పరమైన లోపాలను గుర్తించి ప్రజాస్వామిక విలువల దృష్టితో సవరించాలి. కులాల పేరిట, మతాల పేరిట విద్యా సంస్థల ఏర్పాటు, వసతి గృహాల ఏర్పాటు తక్షణమే రద్దు చేయాలి. వసతి గృహాలు ఒక చోట, -విద్యాలయాలు మరొక చోట అనేది కూడా సరైంది కాదు. 1వ తరగతి నుండి డిగ్రీ వరకు ఒకే క్యాంపస్‌లో వుండే విధంగా మండల కేంద్రం యూనిట్‌గా ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయులు- విద్యార్థులు అదే క్యాంపస్‌లో నివాసం ఉండేటట్లు చూడాలి. అన్ని రకాల అవసరాలు, సౌకర్యాలు అక్కడే ఏర్పాటు చేయాలి. 1వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువే విద్యార్థులు ప్రతి మండలంలో సగటున 8 నుండి 10 వేల వరకు ఉంటారు. ఒకే చోట ఈ మొత్తం విద్యార్థులకు సరిపడా అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించడం పెద్ద కష్టమైన పనేమీ కాదు. మొత్తం విద్యా బోధనను ఇంగ్లీష్ మీడియంలోనే నిర్వహించాలి. పాఠశాల స్థాయి నుండే అనుభవపూర్వక విద్యను ప్రవేశపెట్టాలి. కులవృత్తులను వృత్తి విద్యా కోర్సులుగా పరిగణించాలి. కంప్యూటర్ విద్యను ప్రాథమిక స్థాయి నుండే తప్పనిసరి చేయాలి. ఉన్నత విద్య కోసం నిర్వహించే అన్ని రకాల పోటీ పరీక్షలను రద్దుచేయాలి. పిజి, పిహెచ్‌డి చదువులకోసం జిల్లా కేంద్రంగా అన్ని రకాల కోర్సులతో యూనివర్శిటీలను ఏర్పాటు చేయాలి. విద్యా సంస్థల సమయ పాలన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్ణయించాలి. మిగతా సమయాన్ని అనుభవపూర్వక వృత్తి విద్యకు కేటాయించాలి. ఇంటర్ మీడియేట్‌లో ఉన్న స్వేచ్ఛపూరిత అడ్మిషన్ ప్రక్రియనే అన్నిరకాల ఉన్నత చదువులకు వర్తింప చేయాలి. ప్రస్తుత విద్యా వ్యవస్థలో నెలకొని ఉన్న లోపాలను గుర్తించి సవరించాలి. ఇంటర్ తర్వాత అన్ని రకాల డిగ్రీ, పిజి, పిహెచ్‌డి కోర్సులకు నేరుగా అవకాశం కల్పించాలి. ప్రజాస్వామిక, శాస్త్రీయ, లౌకిక దృక్పథంతో విద్యా నిర్మాణంజరగాలి. చదువులకు, కొలువులకు సంబంధంలేని విద్యా విధానాన్ని తొలగించాలి. ప్రైవేట్ విద్య-, వైద్య సంస్థలను, కోచింగ్ సెంటర్లను పూర్తిగా నిషేధించాలి. ఇప్పటివరకు ప్రైవేట్ విద్య, -వైద్య సంస్థల్లో పనిచేసిన అధ్యాపకులకు, డాక్టర్లకు అనుభవం, అర్హతలను, అవసరాలను బట్టి ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఆర్ఎంపి, పిఎంపిలుగా ఉన్న గ్రామీణ వైద్యులకు అర్హత, అనుభవాలను బట్టి శిక్షణ ఇచ్చి ప్రభుత్వ గ్రామీణ వైద్య సహాయకులుగా నియమించాలి. వివిధ సంక్షేమ పథకాల పేరుతో విద్య, -వైద్య రంగాల నుండి ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు చేరుతున్న నిధులతో ప్రభుత్వమే నాణ్యమైన, మెరుగైన చక్కటి విద్య-, వైద్యాన్ని ప్రజలకు అందించవచ్చు. అంగన్వాడీ కేంద్రాలను, పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చి దిద్ది, (ఎల్‌కెజి, యుకెజి) విద్యను అందించాలి. విద్య,- వైద్య సేవల నిమిత్తం ప్రజల నుండి ఏ రూపేన, ఏ విధమైన ఖర్చులు, ఫీజులు వసూలు చేయరాదు. మొత్తం నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. దేశరక్షణ రంగంతో సమానంగా విద్య-, వైద్య రంగాలను పరిగణించి నిధులు కేటాయించాలి. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు విద్య-, వైద్య రంగాలకు బడ్జెట్ కేటాయింపులు ప్రస్తుత అవసరాలకు ఏమాత్రం సరిపడవు. ఈ రెండు రంగాలకు వేరువేరుగా కనీసం 20 శాతానికి తగ్గకుండా బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ప్రజలు, ప్రభుత్వం ఈ రెండు రంగాలపై ప్రధాన దృష్టి సారించాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ విద్య,-వైద్య సంస్థలను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో ప్రజా విద్య, వైద్య శాలలను నిర్మించాలి. విద్య, వైద్యం జాతీయాకరణ జాతికి జీవంపోసి బతుకుకు భరోసా నిస్తుంది. మానవహక్కులు, -ప్రాథమిక హక్కుల పరిరక్షణకు విద్య, వైద్యం జాతీయాకరణ ప్రధానమైనది. విద్య-, వైద్యం జాతీయాకరణ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం, ఆవశ్యకతను గుర్తించి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రజాస్వామిక హక్కులను, ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రజల పక్షాన నిలవాల్సి ఉంది. సామాజిక, -ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వాన్ని, న్యాయాన్ని సాధించడానికి, జాతీయ సమైక్యత- సమగ్రతను కాపాడటానికి, ప్రజాస్వామిక పౌరసమాజ నిర్మాణానికి విద్య, వైద్యం జాతీయాకరణ దోహద పడుతూ సకల జనుల సమగ్రాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుంది. విద్య-, వైద్యం జాతీయాకరణ భారత జాతీయ సమాజానికి దారిచూపే వెలుగు రేఖ అవుతుంది.

## వీసాలపై వెయ్యికళ్ల నిఘా




అమెరికాలోని భారతీయ విద్యార్థుల కదలికలపై నిఘా పెంచిన సంగతి తెలిసిందే. భారత దేశంనుంచి విద్యార్థులు నిజంగా చదువులకోసం వచ్చారా లేదా చట్ట వ్యతిరేకంగా ఏవైనా ఉద్యోగాలు చేస్తున్నారా? సరైన అధికారిక పత్రాలతో వచ్చారా? వాళ్ల బ్యాంకు లావాదేవీలు ఎలా ఉన్నాయి? తదితర అంశాలపై తీవ్రంగా నిఘా కొనసాగుతోంది. అదేవిధంగా ఇప్పుడు తాజాగా హెచ్1బి, ఎఫ్1 వీసాదారుల అనధికారిక సంపాదనపైనా నిఘా పెడుతున్నారు. ఈ మేరకు పన్ను చెల్లింపుదారుల సమాచారాన్ని ఇమిగ్రేషన్ అధికారులకు ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అందించడం మొదలైంది. పన్నులు చెల్లించిన, దాఖలు చేసిన ఆదాయం కంటే అనధికారిక సంపాదనపైనే పరిశీలించడం ప్రారంభమైంది. దీంతో సైడ్ ఇన్‌కమ్‌పై ఆధారపడే అనేక మంది వలసదారులను అమెరికా నుంచి పంపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెరికాలో ఇప్పుడు వలసదారులకు సైడ్ ఇన్‌కమ్‌ను నేరంగా పరిగణించే పరిస్థితి ఏర్పడింది. రాయబార కార్యాలయాలు, పోర్టుల వద్ద ప్రవేశ సమయంలో హెచ్1బి వీసాదారులను ఈ విషయాలపై ప్రత్యేకంగా ప్రశ్నిస్తున్నారు. గతంలో విద్యార్థులుగా ఉన్నప్పుడు అనధికారికంగా ఎలాంటి వ్యవహారాలు సాగించారో ఆరా తీస్తున్నారు. దీనికి తోడు సోషల్ మీడియా వెట్టింగ్ ద్వారా వీసాదారుల ప్రవర్తనను పరిశీలిస్తున్నారు. కొన్ని నెలల క్రితం అమెరికాలో చదువుకుంటున్న విద్యార్థులు తమ యూనివర్శిటీల క్యాంపస్‌ల బయట పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారన్న అనుమానం ఎక్కువైంది. అమెరికా యూనివర్శిటీల్లో లక్షమందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరిపై నిఘా కొనసాగుతోంది. అమెరికాలో ఎంఎస్ చేసిన తరువాత తాత్కాలిక ఉద్యోగాలు చేసుకోవడానికి (ఇవి కూడా స్కిల్డ్ మాత్రమే) ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఒపిటి) ఇస్తారు. 202324 గణాంకాల ప్రకారం భారతీయ విద్యార్థులు 97,556 మంది ఒపిటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఒపిటి చేసిన తరువాత ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా మరికొంత కాలం అమెరికాలో ఉండవచ్చు. అయితే ఇప్పుడు అలాంటి అవకాశం కనిపించడం లేదు. ఎంఎస్ పూర్తయిన వెంటనే ఉద్యోగం వస్తే సరేసరి. లేకుంటే మూటాముల్లె సర్దుకుని వెంటనే స్వదేశానికి బయలుదేరక తప్పదు. అమెరికా వెళ్లడంకోసం ఒక్కో విద్యార్థి సగటున రూ. 35 లక్షల నుంచి రూ. 49 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. వీరు అమెరికాలో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసి అప్పులు తీర్చగలుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒపిటి ఎత్తివేస్తే తమ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందని ఆవేదన చెందుతున్నారు. విద్యార్థులు చదువుకోసం కాకుండా వేరే ఉద్యోగాల కోసమో, ఉపాధి కోసమో వచ్చినట్టు తేలితే చిక్కులు తప్పవు. ఇదంతా అమెరికాలోని ఉద్యోగాలు అమెరికా వాళ్లకే (మేడ్ ఎగైన్ (గ్రేట్ అమెరికా మాగా) అన్న నినాదం ఊపందుకుంటోంది. అమెరికాలో మొత్తం జనాభాలో 1.5 శాతం వరకు ప్రవాస భారతీయుల ఉనికి కనిపిస్తోంది. అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న వివాదం ఎక్కువవుతోంది. ఇదే వీసాదారుల పాలిట శాపంగా తయారవుతోంది. హెచ్1బి వీసాల్లో 70 శాతం భారతీయులే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులన్న ద్వేషం జడలు విప్పుతోంది. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకుని పనిచేయించుకోవడంతో ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించవలసి వస్తోందని ట్రంప్ ప్రభుత్వం లెక్కలు తీస్తోంది. ఏటా దాదాపు 10,000 మంది హెచ్1బి వీసాదారులతోపాటు 60,000 నుంచి 70,000 మంది విద్యార్థులు అమెరికాకు వస్తుంటారు. వీరిలో 80% కంటే ఎక్కువ మంది యువతరం ఐటి, ఫైనాన్స్‌లో పనిచేస్తున్నవారే ఉంటున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆశయానికి ఈ హెచ్1బి ప్రక్రియ దెబ్బతీస్తుందని ట్రంప్ అభిప్రాయం. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది.ద

వీసా తిరస్కరణలు అత్యధికంగా పెరిగాయి. మన దేశంనుంచి అమెరికాకు వెళ్లడానికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హెచ్1బి వర్క్ పర్మిట్, ఎఫ్1 స్టూడెంట్ వీసా, హెచ్4 డిపెండెంట్ వీసా, హెచ్3 వీసా, 01 వీసా, పి వీసా, ఆర్1 రెలీజియన్ వీసా ఈ విధంగా నాన్ ఇమిగ్రెంట్ వీసాల ద్వారా అమెరికాకు వెళ్తుండటం పరిపాటిగా వస్తోంది. అయితే ఇప్పుడు నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఇకపై మరో దేశంలో ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లేదని తాజా నిబంధనలు చెబుతున్నాయి. వీరు తమ స్వదేశంలోనే అమెరికా ఎంబసి, కాన్సులేట్‌లో మాత్రమే ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం షెడ్యూల్ చేసుకోవాలని కొత్త నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ సమయంలో భారత్‌లో వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు మూడేళ్ల కాలం ఎదురు చూడవలసి వచ్చేది. దీంతో చాలా మంది భారతీయులు థాయ్‌లాండ్, సింగపూర్, జర్మనీ, బ్రెజిల్ వంటి దేశాలకు వెళ్లి త్వరగా వీసాలు పొందేవారు. ఇప్పటికే భారత్‌లో బీ1, బీ2 వీసాల ఇంటర్వ్యూలకు సుమారు మూడున్నర నెలల సమయం పడుతోంది. కొత్త నిబంధనల వల్ల ఎన్ని నెలలు పడుతుందో చెప్పలేం. ఇలాంటి కఠినతర ఆంక్షల కారణంగానే హెచ్1బి వీసాదారులు ప్రత్యామ్నాయంగా చైనా, కెనడా వంటి ఇతర దేశాలపై మొగ్గు చూపడం ప్రారంభమైంది.

## అరుదైన క్యాన్సర్‌కు స్పార్క్ థెరపి



అమెరికాలోని వైద్యనిపుణుల బృందం క్యాన్సర్ అరుదైన రూపం అడెనాయిడ్ సిస్టిక్ కార్సెనోమాకు చికిత్స చేయడంలో స్టెప్ అండ్ షూట్ స్పాట్ స్కానింగ్ ప్రోటాన్ ఆర్క్ థెరపీ (స్పార్క్) అనే అత్యంత అధునిక ప్రక్రియను విజయవంతంగా నెరవేర్చగలిగారు. ఈ చికిత్స ప్రోటాన్లను ఉపయోగించి కణితిని లక్షంగా చేసుకుని చుట్టుపక్కల కణజాలానికి హాని జరగకుండా చూస్తుంది. ఈ పద్ధతిలో రేడియేషన్ బీమ్ కణితి (ట్యూమర్) చుట్టూ తిరుగుతూ కణితికి మరింత ఎక్కువ మోతాదులో రేడియేషన్ అందిస్తుంది. ప్రోటాన్ పుంజం ఒక నిర్దిష్ట ప్రదేశంలో ఆగి, ఆపై కణితి ఒక భాగాన్ని స్కాన్ చేస్తుంది. ఆ తర్వాత ప్రోటాన్ పుంజం మరో ప్రదేశానికి కదులుతుంది. అక్కడ కూడా కణితిని స్కాన్ చేస్తుంది. ఇలా ఒకదాని తర్వాత మరొకటిగా కణితి అంతటా స్కాన్ చేస్తుంది. ఈ పద్ధతిలో ముఖ్యమైన ప్రయోజనాలు ఏమిటంటే తక్కువ దుష్ప్రభావాలు ఉంటాయి. చుట్టుపక్కల కణజాలానికి హాని అంతగా ఉండదు. అందువల్ల చికిత్స తర్వాత దుష్ప్రభావాలు కూడా తక్కువగానే ఉంటాయి. కణితిని చాలా కచ్చితంగా లక్షం చేసుకుంటుంది. సాధారణ ప్రోటాన్ చికిత్సలతో పోలిస్తే చికిత్స సమయం తక్కువ. తల, మెడ, ప్రోస్టేట్ కాన్సర్లకు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు, ఇతర క్యాన్సర్లకు ఈ చికిత్సను ఉపయోగిస్తారు. సాధారణంగా రేడియేషన్ థెరపీలో అలసట, వికారం, మింగడంలో ఇబ్బంది వంటి దుష్ప్రభావాలు ఉంటాయి. కానీ ఈ ఆర్క్ థెరపీలో ఇలాంటి దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయి. లేదా అసలు ఉండకపోవచ్చు. అమెరికా వైద్య నిపుణుల బృందం ఈ ఆర్కె థెరపీకి సంబంధించి మూడు సాంకేతిక ప్రక్రియల ఫలితాలను బేరీజు వేశారు. ప్రస్తుత ప్రామాణిక ఆరోగ్యభద్రత విధానం ఎస్ఎఫ్ఓ ఐఎంపిటి, స్టెప్ అండ్ షూట్ స్పార్క్, పూర్తి డైనమిక్ స్పార్క్ (కంప్యూటర్లతో ఉత్తేజపర్చడం). ఎస్ఎఫ్ఓ ఐఎంపిటీ కన్నా ఈ స్పార్క్ ప్రక్రియలు మెదడుకు సంబంధించి కణతుల్లో 10% వరకు రేడియేషన్ డెలివరీని తగ్గిస్తాయి. ఆప్టికల్ చియాసిమ్‌కు 56% వరకు రేడియేషన్ డెలివరీని తగ్గిస్తాయి. ఆప్టికల్ చియాసిమ్ అంటే మెదడులో ఎక్స్ ఆకారంలో ఉండే నేత్ర నాడీ వ్యవస్థ. నోటి కుహరం (ఓరల్ కెవిటి)కు 72% వరకు, స్పైనల్ కెనాల్‌కు 90% వరకు రేడియేషన్ డెలివరీని తగ్గిస్తాయి. ఈ విధానం కచ్చితంగా చెప్పుకోతగినదని పరిశోధకులు చెబుతున్నారు. తల, మెడలో ఉండే కణతులు డోస్ డెలివరీని పరిమితం చేయడం అనేది క్లిష్టతరమైన ప్రక్రియగా వైద్య నిపుణులు పేర్కొన్నారు. భరించగల స్థాయి కన్నా ఎక్కువ రేడియేషన్ డోస్‌ను ఆయా అవయవాలు గ్రహిస్తే సరిచేయలేని నష్టాన్ని కలిగిస్తాయని చెప్పారు. పూర్తి డైనమిక్ స్పార్క్ చికిత్స నిర్వహించడం మంచిదే కానీ ఆర్క్ చికిత్సలు రెండింటిలో భేదం స్వల్పమే. డైనమిక్ స్పార్క్‌లో డోస్ శక్తి, డెలివరీని నిరంతరం సర్దుబాటు చేయవలసి వస్తుంది. అదే స్టెప్ అండ్ షూట్ ప్రక్రియలో ముందుగా నిర్ణయించిన రూపకల్పన ప్రకారం మెషిన్ అనుసరిస్తుంది. అదీ కాక డైనమిక్ స్పార్క్ ప్రక్రియ ఇంకా అభివృద్ధి దశలో ఉందని, ప్రస్తుత సమాచార వ్యవస్థతో రెగ్యులేటరీ క్లియరెన్స్ కోసం నిరీక్షిస్తోందని పరిశోధకులు చెప్పారు. స్టెప్ అండ్ షూట్ స్పార్క్ చికిత్స అందుకున్న 46 ఏళ్ల మహిళకు పేరోటిడ్ గ్లాండ్ క్యాన్సర్ ఉంది. ఈ క్యాన్సర్ ఆమె ముఖం నాడీ వ్యవస్థ ద్వారా ఆమె కపాలం కింద వరకు పాకింది. 2024 ఆగస్టు లో ఈ బృందం ఆమెకు ఈ చికిత్స ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.స్టెప్ అండ్ షూట్ స్పార్క్ చికిత్స 33 సెషన్లు పూర్తి చేయించారు. ఈ చికిత్స పూర్తయిన తరువాత ఆమె స్వల్పంగా చర్మం నొప్పి కలిగిందని, తినేటప్పుడు లేదా పనులు చేసేటప్పుడు ఎలాంటి సమస్యలు రాలేదని పేర్కొంది. కపాలం దిగువ భాగం వంటి క్లిష్టమైన ప్రదేశాలకు డోస్ డెలివరీ కచ్చితంగా ఉండేలా చేయడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి సాధారణంగా లాలాజల గ్రంథులను ప్రభావితం చేస్తుంది. ఇది రొమ్ము, లాక్టియల్ గ్రంథులు, ఇతర స్రావకణజాలాల్లో కూడా తలెత్తుతుంది. నెమ్మదిగా సమీపంలోని కణాలను, నరాలకు పాకుతుంది. దీని రోగ నిర్ధారణ, నివారణ చికిత్స సవాళ్లతో కూడుకున్నది. ఈ అడెనాయిడ్ సిస్టిక్ కార్సిరోమా లక్షణాలను పరిశీలిస్తే కణితి ఉన్న ప్రదేశం వద్ద నొప్పి ఎక్కువగా ఉండి అసౌకర్యం కలిగిస్తుంది. లాలాజల గ్రంథి ప్రాంతాల్లో గడ్డ లేదా వాపు వస్తుంది. ముఖనరాలు బలహీనం కావడం లేదా పక్షవాతం రావడం జరుగుతుంది. మింగడానికి ఇబ్బంది పడతారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. నిరంతరం దగ్గు లేదా గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధి తీవ్రమైన లక్షణాలు పరిశీలిస్తే నరాలు ప్రభావితమైతే తిమ్మిరి లేదా జలదరింపు కలుగుతుంది. వ్రణం పుట్టి రక్తస్రావం జరుగుతుంది. ఈ వ్యాధిని మూడు రకాలుగా విశ్లేషించారు. ఒక్కో రకం విభిన్న ప్రవర్తనలు, రోగ నిరూపణలు ఉంటాయి. క్రిబ్రిఫార్మ్, గొట్టపురకం, ఘనరకం అనే ఈ మూడు రకాలను వైద్యులు ఆయా లక్షణాల బట్టి గుర్తించవలసి ఉంటుంది. క్రిబ్రిఫార్మ్ రకం జల్లెడలాంటి హిస్టోలాజికల్ నమూనాను కలిగి ఉంటుంది. ఇది అత్యంత సాధారణ రూపం. ఇది నెమ్మదిగా పెరుగుతుంది. దీన్ని గుర్తించడం కష్టం. ఆలస్యంగా రోగ నిర్ధారణ జరుగుతుంది. గొట్టపు రకం ఇది నెమ్మదిగా పెరుగుతుంది. ఇతర రకాలతో పోలిస్తే ఇది తేలికపాటి లక్షణాలను, నరాల ప్రమేయం తక్కువగా ఉంటుంది. ఘనరకం అత్యంత దూకుడుగా ఉంటుంది. కణితి ద్రవ్యరాశితో వేగంగా పెరుగుతుంది. మెటాస్టాటిస్ ప్రమాదం ఎక్కువ. తరచుగా ఇంటెన్సివ్ చికిత్స, పర్యవేక్షణ అవసరం. ప్రామాణిక చికిత్సలకు ఒకంతట ఇది లొంగదు. నిరంతరం ముఖం నొప్పిగా ఉన్నా, వాపు లేదా మింగడంలో ఇబ్బంది ఉన్నా వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. సకాలంలో రోగ నిర్ధారణ జరిగి, చికిత్స తీసుకుంటే సమస్యల ప్రమాదం తగ్గుతుంది. వెంటనే చికిత్స చేయకుండా అశ్రద్ధ చేస్తే కణితులు ఊపిరితిత్తులు, ఎముకలు, లేదా కాలేయానికి వ్యాపిస్తాయి. నొప్పి లేదా పక్షవాతానికి దారి తీస్తాయి. మింగడం ఇబ్బందిగా మారి, శ్వాస తీసుకోవడం లేదా మాట్లాడడం కష్టం అవుతుంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620